# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## పదహారవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 16

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

16

قَالَ رَسُوْلُ اللّٰهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# పదహారవ భాగం - ఖాల అలమ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878

ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు


Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

16

قَالَ رَسُوْلُ اللّٰهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్‌ఆన వ అల్లమహూ*

*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్‌ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)*

Reg. No. 2164

# పదహారవ భాగం - ఖాల అలమ్

ఇందులో ఖుర్‌ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్‌ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878



ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు


---


Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

قَالَ اَلَمْ اَقُلْ لَّكَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ
صَبْرًا ۝ قَالَ اِنْ سَاَلْتُكَ عَنْ شَيْءٍۢ بَعْدَهَا فَلَا
تُصٰحِبْنِيْ ۚ قَدْ بَلَغْتَ مِنْ لَّدُنِّيْ عُذْرًا ۝ فَانْطَلَقَا ٚ
حَتّٰٓى اِذَآ اَتَيَآ اَهْلَ قَرْيَةِۨ اسْتَطْعَمَآ اَهْلَهَا فَاَبَوْا
اَنْ يُّضَيِّفُوْهُمَا فَوَجَدَا فِيْهَا جِدَارًا يُّرِيْدُ اَنْ
يَّنْقَضَّ فَاَقَامَهٗ ۭ قَالَ لَوْ شِئْتَ لَتَّخَذْتَ عَلَيْهِ
اَجْرًا ۝ قَالَ هٰذَا فِرَاقُ بَيْنِيْ وَبَيْنِكَ ۚ سَاُنَبِّئُكَ
بِتَاْوِيْلِ مَا لَمْ تَسْتَطِعْ عَّلَيْهِ صَبْرًا ۝ اَمَّا السَّفِيْنَةُ
فَكَانَتْ لِمَسٰكِيْنَ يَعْمَلُوْنَ فِي الْبَحْرِ فَاَرَدْتُّ اَنْ
اَعِيْبَهَا وَكَانَ وَرَاۗءَهُمْ مَّلِكٌ يَّاْخُذُ كُلَّ سَفِيْنَةٍ
غَصْبًا ۝ وَاَمَّا الْغُلٰمُ فَكَانَ اَبَوٰهُ مُؤْمِنَيْنِ
فَخَشِيْنَآ اَنْ يُّرْهِقَهُمَا طُغْيَانًا وَّكُفْرًا ۝ فَاَرَدْنَآ
اَنْ يُّبْدِلَهُمَا رَبُّهُمَا خَيْرًا مِّنْهُ زَكٰوةً وَّاَقْرَبَ رُحْمًا ۝
وَاَمَّا الْجِدَارُ فَكَانَ لِغُلٰمَيْنِ يَتِيْمَيْنِ فِي الْمَدِيْنَةِ وَكَانَ
تَحْتَهٗ كَنْزٌ لَّهُمَا وَكَانَ اَبُوْهُمَا صَالِحًا ۚ فَاَرَادَ رَبُّكَ
اَنْ يَّبْلُغَآ اَشُدَّهُمَا وَيَسْتَخْرِجَا كَنْزَهُمَا ڰ رَحْمَةً مِّنْ
رَّبِّكَ ۚ وَمَا فَعَلْتُهٗ عَنْ اَمْرِيْ ۭ ذٰلِكَ تَاْوِيْلُ مَا لَمْ
تَسْطِعْ عَّلَيْهِ صَبْرًا ۝ ع

అనువాదం 75-82

75. అతను ఇలా అన్నాడు.'' మీరు నాతో సహనం వహించలేరని నేను మీకు చెప్పలేదా! ? 76. ''మూసా ఇలా అన్నాడు. ''దీని తరువాత ఒకవేళ నేను మిమ్మల్ని ఏదైనా అడిగితే, మీరు నన్ను మీ వెంట ఉంచకండి''. 77. తరువాత వారిద్దరూ ముందుకు సాగిపోయారు చివరకు ఒక పట్టణానికి చేరుకున్నారు అక్కడి ప్రజలను అన్నం పెట్టమని అభ్యర్ధించారు. కాని వారు వీరి ద్దరికీ ఆతిధ్యమివ్వటానికి తిరస్కరించారు. అక్కడ వారిద్దరూ కూలిపోనున్న ఒక గోడను చూసారు. ఆవ్యక్తి ఆగోడను మళ్ళీ నిలబెట్టాడు. మూసా ఇలా అన్నాడు. ''నువ్వు కోరితే ఈశ్రమకు బదులుగా ప్రతిఫలం తీసుకొని ఉండాల్సింది.'' 78. ఆయన ఇలా అన్నారు ''ఇక చాలు మన సహవాసం. మీరు సహనం చూప లేక పోయిన ఆ విషయాల తత్వాన్ని నేను మీకు వివరిస్తాను. 79. పడవ నదిలో కష్ట పడి పనిచేసుకునే కొందరు నిరుపేదలది. నేను దానికి లోపం కల్పించాలని ఎందుకు నిశ్చయించుకున్నానంటే పడవలను బలవంతంగా దోచుకునే ఒక రాజు యొక్క ప్రాంతం రాబోతుంది. 80. ఇక ఆ బాలుని విషయం - అతని తల్లిదండ్రులు విశ్వాసులు. అతడు తన తల బిరుసుతనంవల్ల, తన అవిశ్వాసం వాల్ల, వారిని వేధిస్తాడనే భయంవాకు కలిగింది. 81. ఈ కారణం వల్ల మేము కోరుకున్న దేమిటంటే, వారి ప్రభువు అతనికి మారుగా, అతని కంటే గుణవంతుడైన బిడ్డను వారికి ఇవ్వాలని. 82. ఇక గోడ విషయం ఏమిటంటే, అది యీ పట్టణంలోనే నివసిస్తున్న ఇద్దరు అనాధ బాలురది. ఆ గోడ క్రింద వారి కోసం ఒక నిధి ఉన్నది వారి తండ్రి చాలా మంచివాడు అందువల్ల వీరిద్దరూ యుక్తవమస్కులైన పిమ్మట తమ నిధిని తాము తీసుకోవాలని నీ ప్రభువు సంకల్పించాడు. ఇదంతా నీ ప్రభువు కారుణ్యం. నా అంతట నేను చేయలేదు. నీవు సహనం చూపలేని విషయాల వాస్తవం ఇది.

## వాక్యాల వ్యాఖ్యానం 75-82 :-

మూసా (అ) ఇలా అన్నారు, ''దీని తరువాత ఒక వేళ నేను మిమ్మల్ని ఏదైనా అడిగితే, మీరు నన్ను మీవెంట ఉండనీయకండి ఎందుకంటే ఇప్పుడు మీకు నా తరపు నుండి సాకు దొరికిపోయింది. మీరు నాకు ఒకటి కాదు రెండు సార్లు మీ వెంట ఉండే అవకాశం ఇచ్చారు''. ఇద్దరూ ముందుకు సాగారు చివరికి రాత్రి అవగానే ఒక పట్టణానికి చేరుకున్నారు. ఇద్దరూ అక్కడి ప్రజలను ఆహారం కోరారు. అక్కడి ప్రజలు వారికి ఆతిధ్యం ఇవ్వటానికి నిరాకరించారు. ఆ పట్టణంలో ఒక గోడ ఉండేది అది పడిపోయే స్థితిలో ఉండేది. ఖిజర్ (అ) దానిపై తన చేతితో నిమిరాడు, వెంటనే ఆగోడ పటిష్టంగా తయారైంది/ అప్పుడు మూసా (అ) మీరు

తలచుకుంటే దీనికి ప్రతిఫలం తీసుకొని ఉండవలసింది ఎందుకంటే మనకిప్పుడు డబ్బులు చాలా అవసరంగా ఉంది, ఇంకా వారు మనల్ని అతిథిగా స్వీకరించనూలేదు అప్పుడు ఖిజర్ (అ) మీ వాగ్దానం ప్రకారం నన్ను మీరు విడిచిపెట్టండి, అయితే మీరు అసహనానికి గురైన ఆ మూడు వృత్తాంతాల వాస్తవాన్ని నేను మీకు తెలియజేస్తాను ''అని అన్నారు. ప్రవక్త (స) ఇలా అన్నారు, ''అల్లాహ్ మూసాను కరుణించు గాక, అతను సహనం వహించి ఉంటే ఇంకా ఆఇద్దరి అనేక సంప్రయాణీకులకు ఘటనలు మనకు తెలిసేవి.

(బుఖారీ) (తైసీరుర్రహ్మాన్)

అంటే ఇది పిసినారుల, అనాథల పట్టణం అన్న మాట ఎందుకంటే ఇక్కడి ప్రజలు అతిథుల ఆతిథ్యం ఇవ్వటాన్నే తిరస్కరించారు. వాస్తవంగా అన్నం పెట్టడం ఆతిథ్యం ఇవ్వటం గొప్పసద్గుణంగా భావించబడుతోంది ఒక హదీసులో ప్రవక్త (స) ''అల్లాహ్ పై తీర్పుదినం పై విశ్వాసంగల వ్యక్తి తన అతిథినిగౌరవించాలి. ఆదరించాలి'' అని బోధించారు. (ఫత్‌హుల్ ఖదీర్ షర్‌హు జామిఉస్స గోర్ - 5- 209). (అహ్ సముల్ బయాన్)

పడవను రంధ్రం చేయడం చూచి మూసా (అ) తప్పుగా భావించారు. దాని పట్ల అయిష్టాన్ని కూడా వ్యక్తం చేసారు. అయితే దాని తత్వాని అల్లాహ్ (త) ఖిజర్‌కి తెలియచేసారు. అప్పుడతను నేను ఆపడవకు రంధ్రం ఎందుకు చేసానంటే, లోపం ఉండటం వల్ల పడవ క్రూరమైన రాజుల బారి నుండి తప్పించుకుంటుంది ఎందుకంటే ఇది పేదల పడవ, దీని ద్వారానే వీరి జీవనం సాగుతుంది ఇక్కడి రాజు తన ప్రాంతం గుండా పోయే పడవల్ని దోచుకునేవాడు. అయితే ఆ పడవలో ఉన్న వారందరూ అనాథలే. ఆక్రూరమైన రాజుపేరు హర్ద్ బిన్ బద్ర్. అతను హైస్ బిన్ ఇస్‌హాఖ్ సంతతికి చెందినవాడు తౌరాతులో ఈ రాజుల గురించి వివరంగా ఉంది ఇతడు వారిలో ఒక్కడు.

ఆ బాలుణ్ణి ఖిజర్ (అ) చంపివేసారు ఎందుకంటే అవిశ్వాసం అతనిలో నాటుకొని ఉంది. (ఇబ్నె జరీర్) ఆ అందమైన బాలుని ప్రేమ వాడి తల్లి దండ్రులను అవిశ్వాసానికి గురిచేయకూడదని ఇలా చేయడం జరిగింది మరణించిన బాలునికి బదులుగా వారికి అమ్మాయి పుట్టింది అంటే అల్లాహ్ ఆబాలునికి బదులు సద్గుణవంతుడైన తల్లి దండ్రుల ప్రీతికరమైన, విధేయుడైన బాలుడ్ని ప్రసాదించాలని, ఒక ఉల్లేఖులో వారికి అమ్మాయి పుట్టిందని ఉంది అదేవిధంగా ఖిజర్ ఆబాలుడ్ని చంపినపుడు అతని తల్లి గర్భవతి అనికూడా ఉంది. (తఫ్ సీర్ ఇబ్నెక సీర్)

ఖిజర్ (అ) వేరయేవముందు ఆమూడు సంఘటనల తత్వాన్ని మూసాకు విశదపరచాలని నిశ్చయించుకున్నారు. లేకుంటే దాన్ని మూసా (అ) దైవదౌత్యంగా భావించగలరని ఊహించారు. కొన్ని కార్యాలు అల్లాహ్ నిర్ణయపరిధిలోనే ఉంటాయి. వాటిని గురించి అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ తెలియవు ''ఇలాంటి వాటిలో కొన్ని ఖజర్‌కు ఇవ్వబడ్డాయి. ఈ కారణం గానే ఆయన ఎలాంటి కార్యాలు నెరవేర్చారంటే వాటిని ధార్మిక దృష్టితో చూస్తే ఎంతమాత్రం ధర్మ సమ్మతం కావు అందువల్లే మూసా (అ) మౌనం వహించలేక పోయారు. (అహ్‌సనుల్‌బయాన్)

అల్లాహ్ (త) సజ్జనుల సంతానాన్ని పరిరక్షిస్తాడు ఇలా ఆదేశించబడింది. ''వారి తండ్రి సజ్జనుడు ''అంటే అల్లాహ్ పుణ్యాత్ముల సంతానాన్ని పరిరక్షిస్తాడు. ఇంకా ఇలా ఆదేశించబడింది,'' ఇంకా ఇవన్నీ దైవలీల వల్ల జరిగినవే అంటే నేను నెరవేర్చిన కార్యాలన్నీ అల్లాహ్ ఆదేశానుసారమే జరిగాయి. ఇవన్నీ నేను కోరి చేయలేదు, ఇలా చేయమని నన్ను ఆదేశించడం జరిగింది వాటి తత్వాలు నాకు తెలియ రచబడ్డాయి.

83. ఓ ప్రవక్తా ! వీరు నిన్ను జుల్ ఖర్ నైన్ ను గురించి అడుగుతున్నారు. వారితో '' నేను అతన్ని గురించి మీకు త్వరలో వినిపిస్తాను'' అని పలుకు. 84. మేము అతనికి భూమిలో అధికారాన్ని ప్రసాదించావు. అతనికి అన్నిరకాల సాధనాలనూ, వనరులనూ కల్పించాము. 85. అతను సన్నాహాలు చేసాడు చివరకు అతను సూర్యుడు అస్తమించే హద్దుకు చేరినప్పుడు, నల్లని నీటిలో సూర్యుడు మునుగుతూ ఉండగా అతను చూసాడు. అక్కడ అతనికి ఒక జాతి ప్రజలు కనిపించారు. అప్పుడు మేము ఇలా అన్నావము. ''ఓజుల్ ఖర్ నైన్ ! ఆజాతి ప్రజలను శిక్షించటానికి గానీ, వారి పట్ల ఉదారవైఖరిని అవలంభించటానికి గాని నీకు అధికారం ఉన్నది.'' 87. అతను ఇలా అన్నాడు,'' వారిలో దౌర్జన్యం చేసేవాడిని మేము శిక్షిస్తాము ఆపై అతడు తన ప్రభువు వైపునకు మరలింపబడతాడు. అప్పుడు ఆయన అతనికి మరింత తీవ్రమైన శిక్ష విధిస్తాడు. 88. వారిలో విశ్వసించిన వాడికీ, సత్కార్యాలు చేసేవాడికీ మంచి ప్రతి ఫలం లభిస్తుంది అంతే కాదు మేము అతడికి సులువైన ఆదేశాలను ఇస్తాము. 89. తరువాత అతను మళ్ళీ సన్నాహాలు చేసాడు. 90. చివరకు అతను సూర్యుడు ఉదయించే హద్దు వరకు పోయాడు అక్కడ అతను ఒకజాతిపై సూర్యుడు ఉదయించటం చూసాడు. దాని కోసం మేము ఎండ నుండి రక్షణ పొందే ఏర్పాటు ఏదీ చేయలేదు. 91. ఈవిధంగా జుల్ఖర్ నైన్ వద్ద ఉన్నది ఏమిటో మాకు తెలుసు. 92. మళ్ళీ అతను సన్నాహాలు చేసాడు. 93. చివరకు అతను రెండు పర్వతాల మధ్యకు చేరినప్పుడు, అక్కడ అతనికి ఒక జాతి కనిపించింది ఆజాతి ప్రతివిషయాన్నీ అతికష్టంగా అర్థం చేసుకుంటుంది. 94. వారు ఇలా అన్నారు, ''జుల్ ఖర్ నైన్ ! యాజూజ్ మాజూజ్ లు ఈ భూభాగంలో కల్లోలాన్ని వ్యాపింపజేస్తున్నారు కనుక నీవు మాకూ వారికీ మధ్య అడ్డంగా ఒక గోడను నిర్మించు. అందుకు మేము నీకు ఏదైనా సుంకం చెల్లించాలా?'' 95. అప్పుడు అతను ఇలా అన్నాడు, ''నా ప్రభువు నాకు ఇచ్చినదే నాకు చాలు. మీరు మాత్రం శ్రమ ద్వారా నాకు సహాయం చేయండి, నేను మీకూ, వారికీ మధ్య అడ్డంగా గోడ కడతాను. 96. నాకు ఇనుపరేకులను తెచ్చి ఇవ్వండి.'' చివరకు ఆరెండు

وَيَسْـَٔلُوْنَكَ عَنْ ذِي الْقَرْنَيْنِ ط
قُلْ سَاَتْلُوْا عَلَيْكُمْ مِّنْهُ ذِكْرًا ﴿٨٣﴾ اِنَّا مَكَّنَّا لَهٗ فِي
الْاَرْضِ وَاٰتَيْنٰهُ مِنْ كُلِّ شَيْءٍ سَبَبًا ﴿٨٤﴾ فَاَتْبَعَ
سَبَبًا ﴿٨٥﴾ حَتّٰۤى اِذَا بَلَغَ مَغْرِبَ الشَّمْسِ وَجَدَهَا تَغْرُبُ
فِيْ عَيْنٍ حَمِئَةٍ وَّوَجَدَ عِنْدَهَا قَوْمًا ؕ قُلْنَا يٰذَا
الْقَرْنَيْنِ اِمَّاۤ اَنْ تُعَذِّبَ وَاِمَّاۤ اَنْ تَتَّخِذَ فِيْهِمْ
حُسْنًا ﴿٨٦﴾ قَالَ اَمَّا مَنْ ظَلَمَ فَسَوْفَ نُعَذِّبُهٗ ثُمَّ يُرَدُّ
اِلٰى رَبِّهٖ فَيُعَذِّبُهٗ عَذَابًا نُّكْرًا ﴿٨٧﴾ وَاَمَّا مَنْ اٰمَنَ وَ
عَمِلَ صَالِحًا فَلَهٗ جَزَآءَ ۨالْحُسْنٰى ۚ وَسَنَقُوْلُ لَهٗ مِنْ
اَمْرِنَا يُسْرًا ﴿٨٨﴾ ثُمَّ اَتْبَعَ سَبَبًا ﴿٨٩﴾ حَتّٰۤى اِذَا بَلَغَ مَطْلِعَ
الشَّمْسِ وَجَدَهَا تَطْلُعُ عَلٰى قَوْمٍ لَّمْ نَجْعَلْ لَّهُمْ مِّنْ
دُوْنِهَا سِتْرًا ﴿٩٠﴾ كَذٰلِكَ ؕ وَقَدْ اَحَطْنَا بِمَا لَدَيْهِ خُبْرًا ﴿٩١﴾
ثُمَّ اَتْبَعَ سَبَبًا ﴿٩٢﴾ حَتّٰۤى اِذَا بَلَغَ بَيْنَ السَّدَّيْنِ وَجَدَ مِنْ
دُوْنِهِمَا قَوْمًا ۙ لَّا يَكَادُوْنَ يَفْقَهُوْنَ قَوْلًا ﴿٩٣﴾ قَالُوْا يٰذَا
الْقَرْنَيْنِ اِنَّ يَاْجُوْجَ وَمَاْجُوْجَ مُفْسِدُوْنَ فِي الْاَرْضِ
فَهَلْ نَجْعَلُ لَكَ خَرْجًا عَلٰۤى اَنْ تَجْعَلَ بَيْنَنَا وَبَيْنَهُمْ
سَدًّا ﴿٩٤﴾ قَالَ مَا مَكَّنِّيْ فِيْهِ رَبِّيْ خَيْرٌ فَاَعِيْنُوْنِيْ
بِقُوَّةٍ اَجْعَلْ بَيْنَكُمْ وَبَيْنَهُمْ رَدْمًا ﴿٩٥﴾ اٰتُوْنِيْ زُبَرَ الْحَدِيْدِ ط
حَتّٰۤى اِذَا سَاوٰى بَيْنَ الصَّدَفَيْنِ قَالَ انْفُخُوْا ط
حَتّٰۤى اِذَا جَعَلَهٗ نَارًا ۙ قَالَ اٰتُوْنِيْۤ اُفْرِغْ عَلَيْهِ قِطْرًا ﴿٩٦﴾
فَمَا اسْطَاعُوْۤا اَنْ يَّظْهَرُوْهُ وَمَا اسْتَطَاعُوْا لَهٗ نَقْبًا ﴿٩٧﴾
قَالَ هٰذَا رَحْمَةٌ مِّنْ رَّبِّيْ ۚ فَاِذَا جَآءَ وَعْدُ رَبِّيْ جَعَلَهٗ
دَكَّآءَ ۚ وَكَانَ وَعْدُ رَبِّيْ حَقًّا ﴿٩٨﴾ وَتَرَكْنَا بَعْضَهُمْ
يَوْمَئِذٍ يَّمُوْجُ فِيْ بَعْضٍ وَّنُفِخَ فِي الصُّوْرِ فَجَمَعْنٰهُمْ
جَمْعًا ﴿٩٩﴾ وَّعَرَضْنَا جَهَنَّمَ يَوْمَئِذٍ لِّلْكٰفِرِيْنَ عَرْضًا ﴿١٠٠﴾
الَّذِيْنَ كَانَتْ اَعْيُنُهُمْ فِيْ غِطَآءٍ عَنْ ذِكْرِيْ وَكَانُوْا
لَا يَسْتَطِيْعُوْنَ سَمْعًا ﴿١٠١﴾ اَفَحَسِبَ الَّذِيْنَ كَفَرُوْۤا اَنْ

يَّتَّخِذُوْا عِبَادِيْ مِنْ دُوْنِيْٓ اَوْلِيَاۗءَ ۭ اِنَّآ اَعْتَدْنَا جَهَنَّمَ
لِلْكٰفِرِيْنَ نُزُلًا ﴿١٠٢﴾ قُلْ هَلْ نُنَبِّئُكُمْ بِالْاَخْسَرِيْنَ
اَعْمَالًا ﴿١٠٣﴾ اَلَّذِيْنَ ضَلَّ سَعْيُهُمْ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَهُمْ
يَحْسَبُوْنَ اَنَّهُمْ يُحْسِنُوْنَ صُنْعًا ﴿١٠٤﴾ اُولٰۗىِٕكَ الَّذِيْنَ
كَفَرُوْا بِاٰيٰتِ رَبِّهِمْ وَلِقَاۗىِٕهٖ فَحَبِطَتْ اَعْمَالُهُمْ فَلَا
نُقِيْمُ لَهُمْ يَوْمَ الْقِيٰمَةِ وَزْنًا ﴿١٠٥﴾ ذٰلِكَ جَزَاۗؤُهُمْ
جَهَنَّمُ بِمَا كَفَرُوْا وَاتَّخَذُوْٓا اٰيٰتِيْ وَرُسُلِيْ هُزُوًا ﴿١٠٦﴾
اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ كَانَتْ لَهُمْ جَنّٰتُ

الْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾ خٰلِدِيْنَ فِيْهَا لَا يَبْغُوْنَ عَنْهَا
حِوَلًا ﴿١٠٨﴾ قُلْ لَّوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمٰتِ رَبِّيْ لَنَفِدَ
الْبَحْرُ قَبْلَ اَنْ تَنْفَدَ كَلِمٰتُ رَبِّيْ وَلَوْ جِئْنَا بِمِثْلِهٖ
مَدَدًا ﴿١٠٩﴾ قُلْ اِنَّمَآ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوْحٰٓى اِلَيَّ اَنَّمَآ
اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ ۚ فَمَنْ كَانَ يَرْجُوْا لِقَاۗءَ رَبِّهٖ فَلْيَعْمَلْ
عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهٖٓ اَحَدًا ﴿١١٠﴾ ع

పర్వతాల మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని అతను పూడ్చివేసి, ప్రజలతో ''ఇక మంటలు రగిలించండి అని అన్నాడు తరువాత పూర్తిగా నిప్పు మాదిరిగా ఎర్రగా చేసి అతను, ''ఇక కరిగిన రాగిని తీసుకురండి. దీనిపై కుమ్మరిస్తాను'' అని అన్నాడు. 97. యాజూజ్, మాజూజ్‌లు దాని పైకి ఎక్కిరానూలేరు: దానికి కన్నం వేయటం వారికి ఇంకా కష్టతరం. 98. జుల్‌ఖర్‌నైన్ ఇలా అన్నాడు, ''ఇది నాప్రభువు కరుణ, కాని నా ప్రభువు యొక్క వాగ్దాన సమయం ఆసన్నమయినపుడు, ఆయన దానిని నేల మట్టం చేస్తాడు నా ప్రభువు వాగ్దానం సత్యమైనది. 99. ఆ రోజున మేము ప్రజలను వదలి పెడతాము. వారు పరస్పరం కలిసిపోతారు. శంఖం ఊదబడుతుంది. మేము మానవులందరినీ ఒకేసారి సమావేశపరుస్తాము 100. ఆరోజున మేము నరకాన్ని అవిశ్వాసుల ముందుకు తీసుకువస్తాము. 101. వారు మా హితోపదేశం పట్ల గుడ్డిగా ప్రవర్తిస్తున్నారు అసలు దానిని వినటానికి ఏమాత్రం సిద్ధపడలేదు. 102. అయితే ఈ అవిశ్వాసులు, నన్ను వదలి, నా దాసులను తమ కార్యకర్తలుగా చేసుకునే తలంపు కలిగి ఉన్నారా? ఇటువంటి అవిశ్వాసులకు ఆతిధ్యంగా మేము నరకాన్ని సిద్ధం ఉంచాము 103. ఓప్రవక్తా ! వారితో ఇలాఅను: సత్కార్యాల పరంగా అధికంగా నష్టపోయే వారెవరో మేము మీకు తెలుపమంటారా? 104. ప్రాపంచిక జీవితంలో వారి సత్కార్యాలన్నీ రుజుమార్గం నుండి తొలగి ఉంటాయి. అయినా వారు తాము చేసే దంతా సవ్యంగానే ఉందని భావిస్తారు. 105. వారు తమ ప్రభువు వాక్యాలను నమ్మకుండా తిరస్కరించిన వారు ఆయన సాన్నిధ్యంలో హాజరు కావలసి ఉన్నదనే విషయాన్ని విశ్వసించనివారు. అందువల్లే వారి సత్కార్యాలన్నీ వృధా అయిపోయాయి. ప్రళయదినం నాడు మేము వాటికి ఏ మాత్రం విలువనీయము. 106. వారి ప్రతిఫలం నరకం. వారు అవిశ్వాసానికి పాల్పడినందుకు బదులుగా వారు మావాక్యాలనూ, మాప్రవక్తలనూ, ఎగతాళి చేసిన దానికి ఫలితంగా. 107. అయితే విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి ఆతిధ్యంగా స్వర్గ ఉద్యానవనాలు ఉంటాయి. 108. వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు. ఆ స్థలాన్ని వదలి పోవాలని వారి మనస్సు ఎన్నడూ కోరదు. 109. ఓ ప్రవక్తా ! ఇలా ప్రకటించు, ''ఒక వేళ నా ప్రభువు మాటలు వ్రాయటానికి సముద్ర జలమే సిరా అయినా, అది ఖాళీ అయిపోతుంది గాని, నా ప్రభువు మాటలు మాత్రం పూర్తి కావు. అంతే కాదు, మేము మళ్ళీ ఇంతే సిరాను తెచ్చినా, అది కూడా సరి పోదు. 110. ఓ ప్రవక్తా ! ఇలాపలుకు! ''నేను కేవలం ఒక మానవున్ని, మీలాంటి వాన్ని నాకు వహీద్వారా ఇలా తెలుపబడింది. మీ దైవం కేవలం ఒకే దైవం, కనుక తన ప్రభువును కలుసుకోవాలని కోరే వాడు సత్కార్యాలు చేయాలి. ఆరాధనలో తన ప్రభువుకు సాటి కల్పించకూడదు''

**వాక్యాలసంబంధం :-**

వెనుకటి వాక్యాల్లో ఖిజర్ (అ) గురించి ప్రస్తావించబడింది. ఒక ఉల్లే ఖనలో ఇలా ఉంది, ''ఒక రోజు మూసా (అ) బనీ ఇస్రాయీల్‌ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఒక వ్యక్తి లేచి ఈ కాలంలో అందరికన్నా గొప్ప పండితుడు ఎవరు?'' అని ప్రశ్నించాడు. అప్పుడు మూసా (అ) ''నేనే అందరి కన్నా గొప్పపండితుడను ''అని సమాధానం ఇచ్చారు ఇది అల్లాహ్‌కు ఎంత మాత్రం నచ్చలేదు ఇంకా ఇలా ఆదేశించాడు ''నువ్వు ఇలా అనకుండా ఉండవలసింది అప్పుడు అల్లాహ్ (త) మాభక్తుల్లోని ఒకవ్యక్తి కొన్ని విషయాల్లో నీకంటే ఎక్కువ జ్ఞానం కలిగి ఉన్నాడు. అని తెలియ పర్చాడు. ఆతరువాత మూసా (అ) వాటివిద్యను అభ్యసించటానికి ప్రత్యేకంగా సహనం గురించి నేర్చు కోవడానికి ఖిజర్ వద్దకు వెళ్ళారు. అతని వద్ద అనేక విషయాల గురించి విద్యనభ్యసించారు. (బుఖారీ)

ఇప్పుడు ఈ వాక్యాల్లో జుల్‌ఖర్నయిన్ చక్రవర్తి గురించి ప్రస్తావించబడింది. అతడు తూర్పూ పడమరలను జయించాడు. సమస్త శక్తి యుక్తులు, గౌరవం, పేరు ప్రతిష్టలు కలిగి ఉన్నా అల్లాహ్‌ను ప్రార్థిస్తూ, ఆయనకు కృతజ్ఞుడై ఉండే వాడు ఓ మక్కా అవిశ్వాసులారా! వారి ముందు మీరు. ఏమాత్రం కారు. కాని మీరు చాలా అహంకారంగా, గర్వంగా ప్రవర్తిస్తున్నారు, సత్యాన్నే తిరస్కరిస్తున్నారు. అల్లాహ్ ఆదేశాల్నే వ్యతిరేకిస్తున్నారు విధేయతకు సిద్ధంగా లేరు.

**83-110 వాక్యాలవ్యాఖ్యానం :-**

అతని తలపై రెండు వైపుల రాగి ఉండేది అందువల్ల అతనికి జుల్‌ఖర్నయిన్ అని అనేవారు. గ్రంథ ప్రజలలోని కొందరు అతడు రోమ్, ఫారిస్‌లకు చక్రవర్తి అయినందువల్ల, లేదా అతని తలపైరెండు కొమ్ములు ఉండేవనీ, మరి కొందరు అతడు ప్రపంచ రెండు అంచులవరకు ప్రయాణం చేసినందువల్ల జుల్‌ఖర్నయిన్ అనే బిరుదు పొందాడని అభిప్రాయపడుతున్నారు.

**జుల్‌ఖర్నయిన్ విశాలసామ్రాజ్యానికి గొప్ప బలగానికి అధిపతి :-**

అంటే మేము అతనికి విశాల సామ్రాజ్యాన్ని, అనేక రకాల యుద్ధసామగ్రిని ప్రసాదించాము. అతని వద్దచాలా పెద్ద సైన్యం, చాలా పెద్దమొత్తంలో యుద్ధసామగ్రి ఉండేది. అతని అధీనంలో పెద్దపెద్ద కోటలు ఉండేవి. ఈ కారణం వల్లే తూర్పు పడమరల దేశాలు అతని అధీనంలోనికి వచ్చి చేరాయి ప్రపంచం అత ని ఆజ్ఞలపై నడిచేది. ఇంకా అనేక జాతులు అతని సేవను అదృష్టంగా బావించటం జరిగింది ఆతరువాత ఇలా ఆదేశించటం జరిగింది, ''మేము వారికి సకల సదుపాయాలను, వనరులను, అనేక విద్యలను ప్రాపంచిక సూచనలను ప్రసాదించాము. అతను అనేక భాషలను తెలిసి ఉండేవారు. ఏజాతితో యుద్ధం చేస్తే ఆజాతి ప్రజలతో ఆభాషలోనే మాట్లాడే వారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

ఈ వాక్యంలో అల్లాహ్ (త) ఇలా ఉపదేశిస్తున్నాడు, ''ఖురైషులు జుల్ ఖర్నయిన్ గురించి నిన్ను ప్రశ్నిస్తున్నారు. మీరు ఇలా పలకండి, ''దీన్ని గురించి నేను మీకు అల్లాహ్ (త) నాపై అవతరింపజేసిన వాక్యాలను వినిపిస్తాను. ''ఇక్కడి నుండి జుల్ ఖర్నయిన్ ప్రస్తావన ప్రారంభమైంది అల్లాహ్ (త) అతనికి సైనిక బలగాన్నీ, ధనాన్ని, వివేకాన్నీ, తెలివితేటలనూ, పేరు ప్రఖ్యాతులనూ, ఆధిక్యతనూ ప్రసాదించాడు. ప్రతి వస్తువునూ పొందే మార్గాన్ని బోధించాడు. అతని వద్ద శక్తి, ఆయుధాలు, ఇతర వనరులన్ని ఉండేవి వీటన్నిటిని ఉపయోగించి తూర్పూ పడమరలను జయించాడు. పడమరదిక్కున ఆయన సూర్యున్ని మట్టి నల్లగానూ, వేడిగానూ ఉన్న

ఏటిలో అస్తమించటం చూసాడు. వ్యాఖ్యానకర్తలు ఈ ఏటిని అట్లాంటిక్ సముద్రంగా గుర్తించారు. జుల్‌ఖర్నైన్ దీని తీర ప్రాంతం వరకు వెళ్ళి ఆగిపోయాడు. అక్కడ సూర్యాస్తమయంలో సూర్యుడు ఆసముద్రంలో మునిగి పోతున్నట్లు అనిపించేది పడమర చివరి అంచుకు చేరిన తర్వాత జుల్ ఖర్నయిన్ తూర్పువైపుకు తిరుగు ప్రయణ మయ్యాడు. దారిలో ఎదురయిన జాతులన్నిటికీ ఏకత్వ సందేశాన్ని అందజేసాడు. స్వీకరించిన వారిని విడిచిపెట్టాడు స్వీకరించని వారిని శిక్షించి, వారి ధనాన్ని దోచుకున్నాడు. వారిలోని బలవంతులను తన సైన్యంలో చేర్చుకున్నాడు. చివరికి తూర్పు చవరి అంచుకు చేరుకున్నాడు. అక్కడ అతడు ఒక జాతిని ఎటువంటి సభ్యాతా, సంస్కారం సంస్కృతి లేనట్లుగా గుర్తించాడు, వారికి ఇళ్ళులేవు. చెట్లు లేవు వారికి ఆశ్రయం ఇవ్వడానికి ''వీరు ఎరుపుగా ఉండే వారని, పొట్టిగా ఉండే వారనీ, గుహల్లో నివసించేవారనీ, చేపలను ఆహారంగా తినేవారని'' సయీద్ బిన్ జుబేర్ పేర్కొన్నారు.

ఇతడు తూర్పు చివరి అంచుకు చేరిన తరువాత తూర్పు పడమరల మధ్య ఉత్తర దక్షిణ మారాన్ని ఎన్నుకొని ముందుకు సాగాడు. చివరకి పడమర చివరి అంచుకు చేరుకున్నాడు. అక్కడ రెండు వైపులా ఎత్తైన కొండలు ఉండేవి రెంటి మధ్య విశాలమైన ఖాళీ స్థలం ఉండేది. అక్కడ కొందరు సాముహికంగా ఉండేవారు. వారి భాష అర్ధమయ్యేస్థితిలో ఉండే దికాదు. ఎందుకంటే వారి భాషవిచిత్రంగా ఉండేది. ఇంకా వారిలో అర్థంచేసుకున్నే శక్తి కూడా అంత ఉండేది కాదు వారు జుల్ ఖర్నయిన్‌తో ''ఈ రెండు కొండల వెనుక యాజూజ్ మాజూజ్ జాతి వారు నివసిస్తున్నారు. వారికి అవకాశం దొరికినప్పుడల్లా కొండలమధ్య ఉన్న మార్గం ద్వారా మాప్రాంత్రపాలోనికి వచ్చి కల్లోలం, ఉపద్రవం, హత్యలు, లూటీలు, చేసి తిరిగి తమ ప్రాంతానికి వెళ్ళి పోతున్నారు మీరు మానుండి ప్రతిఫలం తీసుకొని మాకూ వారికీ మధ్య ఏదైనా అడ్డ ఏర్పాటు చేయగలరా? అని విన్నవించుకున్నారు.

జుల్‌ఖర్నయిన్ వారికి అవునని సమాధానమిచ్చాడు. అతడు వారితో ప్రతిఫలం అవసరం లేదని, అల్లాహ్ ప్రసాదించిందే నావద్ద చాలా ఉందని, మీరు కేవలం శమ ద్వారా, సాంకేతిక నిపుణుల ద్వారా, పరికరాల ద్వారా నాకు సహాయం చేయండి. నేను మీ సమస్యను తీర్చగలను అని అన్నాడు. వారిని ఇనుప ఇటుకలు ఇవ్వమని కోరాడు. రెండు కొండల మధ్య ప్రదేశంలో ఇనుప పిటుకలతో రెండు సమాంతర గొడలను పేర్చాడు. వారిని ఆరెండు గోడల మధ్య అగ్నినిరగిలింపజేయమని ఆదేశంచాడు ఆతరువాత కరిగించిన రాగిని ఇవ్వమని, దాన్ని ఆగోడలపై వేస్తానని అది ఇనుపగోడలకు అతుక్కుపోతుందని ఆగోడ చాలా ఎత్తుగా దృఢంగా ఉంటుందని అన్నాడు. అదేవిధంగా జరిగింది. ఆతరువాత నుండి యాజూజ్ మాజూజ్‌లు రావటం మానివేసారు. వారు దానికి కన్నం వేయడం కూడా అసాధ్యంగా మిగిలింది. అప్పుడు జుల్‌ఖర్నయిన్ ఇక్కడి ప్రజలకు ఈ గోడ దైవకారణ్యం అని, ఇప్పుడు వారు వచ్చి అల్లకల్లోలం సృష్టంచలేరని, తీర్పుదినానికి ముందు వారు బయట పడే సమయం ఆసన్నమయినపుడు ఈ ఆటంకం తునాతునకలు అవుతుందని , మొదటిలా మార్గం ఏర్పడుతుందని, అన్నాడు. ఏది ఏమైనా అల్లాహ్ వాగ్దానం సత్యమైనది తీర్పుదినం తప్పకుండా వస్తుంది. మనవులకు వారి కర్మల ప్రకారం శిక్షా ప్రతి ఫలాలు ఇవ్వటం జరుగుతుంది.

యాజూజ్ మాజూజ్‌లు ఎవరైనా సరే, ప్రామాణిక హదీసుల్లో ఇలా ఉంది, ''తీర్పుదినం సమీపంచగానే ఆ గోడ తునాతునకలు అయిపోతుందని, యాజూజ్ మజూజ్‌ల సైన్యం బయల్పడుతుంది. ''అనిఉంది.'' ఇమామ్ అహ్మద్, తిర్ మిజి, హాకిమ్ ఇంకా ఇతరులు అబూహురైరహ్ (ర) ద్వారా ఉల్లేఖించారు. ముహద్దిస్ అల్బానీ

గారు దీన్ని ధృవికరించారు. ''వారు బావులలోని నీటిని త్రాగి వేస్తారు. ప్రజలు వారికి భయపడి కోటల్లో దాక్కుంటారు వారు తమ బాణాల్ని అకాశం వైపునకు వదులుతారు. అది రక్తసిక్తమై వారి వైపు మరలుతుంది అప్పుడు వారు, ''మేము భూవాసులను జయించాము, ఆకాశవాసుల కన్నా ఉన్నతమైన వారమని ప్రగల్భాలు పలుకుతారు.

అప్పుడు అల్లాహ్ వారి తల వెనుకభాగాన్ని ఒక వ్యాధికి గురిచేస్తాడు. దాని కారణంగా వారందరూ మరణిస్తారు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, ''ఎవరి చేతిలో నాప్రాణం ఉందో ఆయన సాక్షి! జంతువులు వారి మాంసాన్ని తిని బలుస్తాయి, అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటాయి. అల్లాహ్ ఆదేశం, ''అంటే దజ్జాల్ మరణం తరువాత యాజూజ్ మాజూజ్‌లు బయల్పడినప్పుడు అధికజనసమూహం వల్ల ఒకర్ని ఒకరు గుద్దుకోవటం జరుగుతుంది. అన్ని వైపులా అత్యాచారాలూ, హత్యలూ, హింస చెలరేగుతాయి.

ఫత్‌హుల్ బారీ రచయిత ఇలావ్రాస్తున్నారు, అప్పుడు ఈసా (అ) విశ్వాసులను తీసుకొని తూర్ కొండవైపు వెళ్ళి పోతారు. అప్పుడు అల్లాహ్ (త) వారి ముక్కుల్లో ఒక విధమైన పురుగున్ని సృష్టిస్తాడు, దాని వల్ల వారందరూ మరణిస్తారు. వారు మక్కా, మదీనా, బైతుల్ ముఖద్దస్‌లలో ప్రవేశించలేరు. ఇంకా ప్రజల వరకూ చేరలేరు. అప్పుడు ప్రజలు అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉంటారు హాఫిజ్ ఇబ్నెకసీర్ ఇలావ్రాస్తున్నారు, ''కర్మలను అల్లాహ్ స్వీకరించాలంటే దానికి రెండు షరతులు ఉన్నాయి. ఒకటి అది ముహమ్మద్ (స) సాంప్రదాయం ప్రకారం ఉండాలి, రెండు కేవలం అల్లాహ్ తృప్తికొరకే చేయాలి పేరు ప్రతిష్టలకోసం, చూపుగోలుకోసం ప్రాపంచిక లాభాల కోసం చేయరాదు.

---

## 19. సూరే మర్యమ్ పరిచయం

మర్యమ్ ఈసా (అ) గారి తల్లి. అమె తండ్రి ఇమ్రాన్. ఇతను బైతుల్ ముఖద్దస్ ఇమామ్‌గా ఉండేవారు. ఆకాలంలో బైతుల్ ముఖద్దస్ యాదుల ఖిబ్లాగా ఉండేది. మర్యమ్ తుల్ ముఖద్దస్ సేవకురాలుగా ఉండే వారు. ఆమె ఎల్లప్పుడూ దైవధ్యానంలో, చింతనలో, ఉండేవారు. ఈ విధంగా ఆమె దైవభక్తిలో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. చివరికి అల్లాహ్ (త) ఆమె వద్దకు జిబ్రయీల్‌ని పంపాడు జిబ్రయీల్ వచ్చి మర్యమ్‌కు ఒక బాలుడు కలుగు తాడని శుభవార్త ఇచ్చాడు. దైవదూతలు కూడా ఆమెకు అల్లాహ్ నిన్ను ప్రియభక్తురాలుగా ఎన్ను కున్నాడని, నువ్వు నీ ప్రభువుకు విధేయత చూపమని, రుకూసజ్దాలు చేసే వారితో పాటు రుకూసజ్దాలు చేయమని సెలవిచ్చారు (ఆలిఇమ్రాన్ - 42-43).

సూరే మర్యమ్‌లో ఏకత్వాన్ని గురించి చర్చించడం జరిగింది. సూరే మర్యమ్‌లో మర్యమ్ కంటే ముందు జకరియ్యా గురించి ప్రస్తావించటం జరిగింది. జకరియ్యా వృద్ధాప్యానికి చేరుకున్నారు. అతని భార్య గొడ్రాలు. సంతానం కలిగే మార్గమేదీ లేకుండా పోయింది. అల్లాహ్ మహిమ వలన వారికి సంతానం కలిగింది యహ్యా జన్మించారు. అయితే యహ్యాకు ఎవరూ అల్లాహ్ కుమారుడని పిలవరు. అదేవిధంగా ఈసా (అ) తండ్రి లేకుండా జన్మించారు. క్రైస్తవులు ఈసా (అ) ని దైవ కుమారుడుగా భావించారు. ఇది మహా అపరాధం. సూరే మర్యమ్‌లో ఈసా (అ) మర్యమ్ కుమారులని పేర్కొన బడింది మరియు ఈసా (అ) దైవదాసులు ఆయన ప్రవక్తలు ఈసా (అ) బాల్యంలో ఉయ్యాలలో ఉన్నప్పుడు మాట్లాడారని ఖుర్ ఆన్‌లో పేర్కొనడం జరిగింది ఉయ్యాలలో ఉన్నప్పుడు అతను ఇలా అన్నారు, ''నేను అల్లాహ్ దాసుడ్ని, ఆయన నాకు గ్రంథం ప్రసాదించాడు,

నాకు దైవ దౌత్యం ప్రసాదించాడు. నేను ఎక్కడ ఉన్నా నాకు శుభాలు గలవాడుగా రూపొందించాడు. జీవితాంతం నమాజు, జకాతుల పట్ల నాకు నొక్కి చెప్పాడు. ఆయన నన్ను కాఠిన్యుడుగా, దురదృష్టవంతుడిగా చేయలేదు నేను పుట్టినపుడు, నేను మరణించినపుడు నాపై శాంతి కురియుగాక. ఈయనే మర్యమ్ కుమాడు ఈసా (అ) ఇదే సత్యం. కాని ప్రజలు ఈ విషయం పట్ల వివాదాల్లో పడి ఉన్నారు. (మర్యమ్ 30-34)

ఈసూరాలో ముఖ్య విషయమైన నమాజు గురించి పేర్కొనడం జరిగింది. పుణ్యాత్ములు, సజ్జనులు నమాజును పాటించేవారు. వారి తరువాత వారి సంతతి నమాజు చదవడం మాని వేసారు. అల్లాహ్ (త) నమాజు చదవని వారిని మార్గ భ్రష్టులుగా పేర్కొన్నాడు. మరి ఇప్పుడు ముస్లిం అవ్వాలంటే పశ్చాత్తాపం చెంది కలిమ చదవాలి దీని వల్ల నమాజు ప్రాముఖ్యత విశదమవుతుంది అదేమిటంటే నమాజు పాటించినవాడే ముస్లిమ్. నమాజ్‌ను పాటించని వాడు ముస్లిమ్ కాడు. (మర్యమ్ 59-60)ను చూడండి.

సూరే మర్యమ్‌లో ఖుర్‌ఆన్‌ను గురించి చాలా ముఖ్యమైన విషయం పేర్కొనబడింది ధర్మ ప్రచారానికి, ఏకత్వాన్ని ప్రజలకు అందజేయటానికి, విగ్రహారాధనను, దైవ తిరస్కారాన్ని తొలగించటానికి ఖుర్ ఆన్ మాత్రమే సరయిన ఆయుధం.

ప్రవక్త (స), ప్రవక్త అనుచరులూ ఖుర్‌ఆన్‌ను సంపూర్ణంగా ఉపయోగించారు విగ్రహారాధన, అవిశ్వాసాల మహా అపరాధాన్ని తెలియజేసారు. అవిశ్వాసుల, విగ్రహారాధకుల అనుమానాలను, అపోహలను తొలగించారు. ఏకత్వాన్ని సాక్షాధారాల ద్వారా స్పష్టపరిచారు. దీని వల్ల కొన్ని సంవత్సరాల్లోనే అరబ్ దేశంలో ఇస్లామీయ విప్లవం వచ్చేసింది. ఈజిప్టులో విగ్రహారాధకులు ఉండేవారు. కేవలం 12 వేల మంది ప్రవక్త అనుచరులు వెళ్ళారు. 8 నుండి 10 సంవత్సరాల కాలంలో విగ్రహారాధకులందరూ ఇస్లాం స్వీకరించారు. సిరియాలో క్రైస్తవులు ఉండే వారు కొన్ని సంవత్సరాల పాటు అక్కడ ఖుర్ ఆన్ సందేశాన్ని ప్రచారం చేసారు. క్రైస్తవులందరూ ముస్లిములైపోయారు ఈరాన్‌లో అగ్ని ఆరాధకులు ఉండేవారు. ప్రవక్త అనుచరులు కొన్ని సంవత్సరాల పాటు ఖుర్‌ఆన్ సందేశాన్ని ప్రచారం చేసారు. అగ్ని ఆరాధకులందరూ ముస్లిములయిపోయారు. మంటల కుంపట్లన్నీ ఆరిపోయాయి. ఈనాడు చాలామంది ఖుర్‌ఆన్ ను వదలి తబ్‌లీగీనిసాబ్ గురించి ప్రచారం చేస్తూ ఉన్నారు. ఇది ఎంత మాత్రం సరికాదు. ఖుర్‌ఆన్ గురించి అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు. ''ఓ ప్రవక్తా! నీవు భయభక్తులు కలవారికి శుభవార్తను అందజేయాలని వితండవాదులకు హెచ్చరించాలనీ మేము ఈ గ్రంథాన్ని సులభతరం చేసి నీబాషలో అవతరింపజేసాము. (మర్యమ్ - 97)

---

అనంత కరుణామూర్తి, అపారకృపాకరుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

**అనువాదం 1-40**

1. కాఫ్.హా.యా.ఐన్.సాద్. 2. ఇది నీప్రభువు తన దాసుడైన జకరియ్యా పైచూపిన కారుణ్య ప్రస్తావన. 3. అప్పుడు అతను తన ప్రభువును ఏకాంతంగా మొరపెట్టుకున్నాడు. 4. అతను ఇలా మనవి చేసుకున్నాడు, ''ప్రభూ ! నా ఎముకలన్నీ కృళ్ళి కృశించి పోయాయి. తెల్లని జుట్టువల్ల తల మెరిసిపోతుంది. ప్రభూ! నిన్ను అర్థించి నేను ఎప్పుడూ అసఫలున్ని కాలేదు.

آیاتها ٩٨ (١٩) سُورَةُ مَرْيَمَ مَكِّيَّةٌ (٤٤) رکوعاتها ٦

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

كٓهٰيٰعٓصٓ ۝١ ذِكْرُ رَحْمَتِ رَبِّكَ عَبْدَهٗ زَكَرِيَّا ۝٢
اِذْ نَادٰى رَبَّهٗ نِدَآءً خَفِيًّا ۝٣ قَالَ رَبِّ اِنِّيْ وَهَنَ
الْعَظْمُ مِنِّيْ وَاشْتَعَلَ الرَّاْسُ شَيْبًا وَّلَمْ اَكُنْۢ
بِدُعَآئِكَ رَبِّ شَقِيًّا ۝٤ وَاِنِّيْ خِفْتُ الْمَوَالِيَ مِنْ
وَّرَآءِيْ وَكَانَتِ امْرَاَتِيْ عَاقِرًا فَهَبْ لِيْ مِنْ لَّدُنْكَ

5. నా తరువాత నా బంధుమిత్రులు చేసే చెడు పనులను గురించి నేను భయపడుతున్నాను. నా భార్య గొడ్రాలు కనుక నీవు నీ ప్రత్యేక అనుగ్రహం ద్వారా నాకు ఒక వారసుడ్ని ప్రసాదించు. 6. అతడు నాకు వారసుడూ కావాలి, యాఖూబ్ సంతతి వారసత్వాన్నీ పోందాలి. ప్రభూ ! అతన్ని అందరికీ ఇష్టమైన వ్యక్తిగా చేయి. 7. ''ఓ జకరియ్యా ! మేము నీకు యహ్యా అనే పేరుగల కుమారుని శుభవార్తను తెలియజేస్తున్నాము. ఇలాంటి పేరుగల వ్యక్తిని మేము ఇంతకుముందు ఎన్నడూ పుట్టించలేదు''. 8. ఇలా మనవి చేసుకున్నాడు, ''ప్రభూ! నాకు కుమారుడెలా పుడతాడు, నాభార్య గొడ్రాలు అయితే, నేనా వృద్ధుడినై కృశించిపోయాను.'' 9. సమాధానం లభించింది, 'అదే విధంగాజరుగుతుంది. ''నీ ప్రభువు ఇలా సెలవిస్తున్నాడు, ఇది నాకు చాలా సులవైన విషయం వాస్తవంగా ఇంతకు ముందు నీవేమీ కానవుడు, నేను నిన్ను పుట్టించలేదా?''. 10. జకరియ్యా ఇలా అన్నాడు, ''ప్రభూ! నాకోసం ఏదైనా గుర్తును నిర్ణయించు.'' సెలవిచ్చాడు, ''నీ కోసం గుర్తుగా, నీవు వరుసగా మూడు రోజుల వరకు ప్రజలతో మాట్లాడలేవు.'' 11. అతను తన ప్రత్యేకమైన గది నుండి బయటకు వచ్చిన తరువాత తన జాతి వారి వద్దకు వెళ్ళి, మీరు ఉదయం, సాయంత్రం దేవుని పవిత్రతను కొనియాడండి. అని సైగ ద్వారా వారికి హితోపదేశం చేశాడు. 12. ఓ యహ్యా ! దైవగ్రంధాన్ని గట్టిగా పట్టుకో ''అని అన్నాము. మేము అతనికి పసితనంలోనే వివేకాన్ని ప్రసాదించాము. 13. తరువాత మా తరపు నుండి అతనికి దయా హృదయాన్నీ పరిశుద్ధతనూ, ప్రసాదించాము అతను అధిక భయిభక్తులు గలవాడు. 14. తల్లి దండ్రుల హక్కులను గుర్తించే వాడు, దౌర్జన్య పరుడూ కాడు. అవిధేయుడూ కాడు. 15. అతను పుట్టిన దినంనాడు, అతను మరణించిన దినంనాడు, అతన్ని బ్రతికించిలేపేదినం నాడు అతనిపై శాంతి అవతరించుగాక. 16. ఓ ప్రవక్తా! ఈగ్రంధంలో, మర్యమ్ తన వారి నుండి వేరై పోయి, తూర్పుది క్కున ఏకాంతంగా కూర్చున్న వృత్తాంతాన్ని ప్రస్తావించు. 17. వారికి చాటుగా తెరవెనుక ఉండి పోయినప్పటికీ, మేము అమెవద్దకు మా ''ఆత్మ''ను పంపాము, అతడు ఆమె ముందు పరి పూర్ణమైన మానవాకారంలో ప్రత్యక్ష



وَلِيًّا ﴿٥﴾ يَّرِثُنِيْ وَيَرِثُ مِنْ اٰلِ يَعْقُوْبَ ۖ وَاجْعَلْهُ رَبِّ
رَضِيًّا ﴿٦﴾ يٰزَكَرِيَّآ اِنَّا نُبَشِّرُكَ بِغُلٰمِ ِۨ اسْمُهٗ يَحْيٰى ۙ لَمْ
نَجْعَلْ لَّهٗ مِنْ قَبْلُ سَمِيًّا ﴿٧﴾ قَالَ رَبِّ اَنّٰى يَكُوْنُ
لِيْ غُلٰمٌ وَّكَانَتِ امْرَاَتِيْ عَاقِرًا وَّقَدْ بَلَغْتُ مِنَ
الْكِبَرِ عِتِيًّا ﴿٨﴾ قَالَ كَذٰلِكَ ۚ قَالَ رَبُّكَ هُوَ عَلَيَّ
هَيِّنٌ وَّقَدْ خَلَقْتُكَ مِنْ قَبْلُ وَلَمْ تَكُ شَيْـًٔا ﴿٩﴾ قَالَ
رَبِّ اجْعَلْ لِّيْٓ اٰيَةً ۚ قَالَ اٰيَتُكَ اَلَّا تُكَلِّمَ النَّاسَ
ثَلٰثَ لَيَالٍ سَوِيًّا ﴿١٠﴾ فَخَرَجَ عَلٰى قَوْمِهٖ مِنَ الْمِحْرَابِ
فَاَوْحٰٓى اِلَيْهِمْ اَنْ سَبِّحُوْا بُكْرَةً وَّعَشِيًّا ﴿١١﴾ يٰيَحْيٰى خُذِ
الْكِتٰبَ بِقُوَّةٍ ۗ وَاٰتَيْنٰهُ الْحُكْمَ صَبِيًّا ﴿١٢﴾ وَّحَنَانًا مِّنْ لَّدُنَّا
وَزَكٰوةً ۗ وَكَانَ تَقِيًّا ﴿١٣﴾ وَّبَرًّا ۢبِوَالِدَيْهِ وَلَمْ يَكُنْ جَبَّارًا
عَصِيًّا ﴿١٤﴾ وَسَلٰمٌ عَلَيْهِ يَوْمَ وُلِدَ وَيَوْمَ يَمُوْتُ وَيَوْمَ
يُبْعَثُ حَيًّا ﴿١٥﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ مَرْيَمَ ۘ اِذِ انْتَبَذَتْ
مِنْ اَهْلِهَا مَكَانًا شَرْقِيًّا ۙ﴿١٦﴾ فَاتَّخَذَتْ مِنْ دُوْنِهِمْ
حِجَابًا ۫ فَاَرْسَلْنَآ اِلَيْهَا رُوْحَنَا فَتَمَثَّلَ لَهَا بَشَرًا
سَوِيًّا ﴿١٧﴾ قَالَتْ اِنِّيْٓ اَعُوْذُ بِالرَّحْمٰنِ مِنْكَ اِنْ كُنْتَ
تَقِيًّا ﴿١٨﴾ قَالَ اِنَّمَآ اَنَا رَسُوْلُ رَبِّكِ ۖ لِاَهَبَ لَكِ غُلٰمًا
زَكِيًّا ﴿١٩﴾ قَالَتْ اَنّٰى يَكُوْنُ لِيْ غُلٰمٌ وَّلَمْ يَمْسَسْنِيْ بَشَرٌ وَّلَمْ
اَكُ بَغِيًّا ﴿٢٠﴾ قَالَ كَذٰلِكِ ۚ قَالَ رَبُّكِ هُوَ عَلَيَّ هَيِّنٌ ۚ
وَلِنَجْعَلَهٗٓ اٰيَةً لِّلنَّاسِ وَرَحْمَةً مِّنَّا ۚ وَكَانَ اَمْرًا
مَّقْضِيًّا ﴿٢١﴾ فَحَمَلَتْهُ فَانْتَبَذَتْ بِهٖ مَكَانًا قَصِيًّا ﴿٢٢﴾
فَاَجَآءَهَا الْمَخَاضُ اِلٰى جِذْعِ النَّخْلَةِ ۚ قَالَتْ يٰلَيْتَنِيْ
مِتُّ قَبْلَ هٰذَا وَكُنْتُ نَسْيًا مَّنْسِيًّا ﴿٢٣﴾ فَنَادٰىهَا مِنْ
تَحْتِهَآ اَلَّا تَحْزَنِيْ قَدْ جَعَلَ رَبُّكِ تَحْتَكِ سَرِيًّا ﴿٢٤﴾ وَ
هُزِّيْٓ اِلَيْكِ بِجِذْعِ النَّخْلَةِ تُسٰقِطْ عَلَيْكِ رُطَبًا
جَنِيًّا ﴿٢٥﴾ فَكُلِيْ وَاشْرَبِيْ وَقَرِّيْ عَيْنًا ۚ فَاِمَّا تَرَيِنَّ مِنَ

منزل ۴

الْبَشَرِ اَحَدًا ۙ فَقُوْلِيْٓ اِنِّيْ نَذَرْتُ لِلرَّحْمٰنِ صَوْمًا فَلَنْ
اُكَلِّمَ الْيَوْمَ اِنْسِيًّا ۚ﴿۲۶﴾ فَاَتَتْ بِهٖ قَوْمَهَا تَحْمِلُهٗ ۭ قَالُوْا
يٰمَرْيَمُ لَقَدْ جِئْتِ شَيْـًٔا فَرِيًّا ﴿۲۷﴾ يٰٓاُخْتَ هٰرُوْنَ مَا كَانَ
اَبُوْكِ امْرَاَ سَوْءٍ وَّمَا كَانَتْ اُمُّكِ بَغِيًّا ﴿۲۸﴾ فَاَشَارَتْ
اِلَيْهِ ۭ قَالُوْا كَيْفَ نُكَلِّمُ مَنْ كَانَ فِي الْمَهْدِ صَبِيًّا ﴿۲۹﴾ قَالَ
اِنِّيْ عَبْدُ اللّٰهِ ۣ اٰتٰىنِيَ الْكِتٰبَ وَجَعَلَنِيْ نَبِيًّا ﴿۳۰﴾ وَّجَعَلَنِيْ
مُبٰرَكًا اَيْنَ مَا كُنْتُ ۠ وَاَوْصٰنِيْ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ
مَا دُمْتُ حَيًّا ﴿۳۱﴾ وَّبَرًّۢا بِوَالِدَتِيْ ۡ وَلَمْ يَجْعَلْنِيْ جَبَّارًا
شَقِيًّا ﴿۳۲﴾ وَالسَّلٰمُ عَلَيَّ يَوْمَ وُلِدْتُّ وَيَوْمَ اَمُوْتُ وَ
يَوْمَ اُبْعَثُ حَيًّا ﴿۳۳﴾ ذٰلِكَ عِيْسَى ابْنُ مَرْيَمَ ۚ قَوْلَ الْحَقِّ
الَّذِيْ فِيْهِ يَمْتَرُوْنَ ﴿۳۴﴾ مَا كَانَ لِلّٰهِ اَنْ يَّتَّخِذَ مِنْ
وَّلَدٍ ۙ سُبْحٰنَهٗ ۭ اِذَا قَضٰٓى اَمْرًا فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ
فَيَكُوْنُ ﴿۳۵﴾ وَاِنَّ اللّٰهَ رَبِّيْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ ۭ هٰذَا
صِرَاطٌ مُّسْتَقِيْمٌ ﴿۳۶﴾ فَاخْتَلَفَ الْاَحْزَابُ مِنْ بَيْنِهِمْ ۚ
فَوَيْلٌ لِّلَّذِيْنَ كَفَرُوْا مِنْ مَّشْهَدِ يَوْمٍ عَظِيْمٍ ﴿۳۷﴾ اَسْمِعْ
بِهِمْ وَاَبْصِرْ ۙ يَوْمَ يَاْتُوْنَنَا لٰكِنِ الظّٰلِمُوْنَ الْيَوْمَ فِيْ
ضَلٰلٍ مُّبِيْنٍ ﴿۳۸﴾ وَاَنْذِرْهُمْ يَوْمَ الْحَسْرَةِ اِذْ قُضِيَ
الْاَمْرُ ۘ وَهُمْ فِيْ غَفْلَةٍ وَّهُمْ لَا يُؤْمِنُوْنَ ﴿۳۹﴾ اِنَّا نَحْنُ
نَرِثُ الْاَرْضَ وَمَنْ عَلَيْهَا وَاِلَيْنَا يُرْجَعُوْنَ ﴿۴۰﴾

మయ్యాడు. 18. వెంటనే ఆమె ఇలాపలికింది, నీవు దైవభీతిగల వ్యక్తివే అయితే, ''నేను నీనుండి దయామయుడ్ని శరణుకోరు కుంటున్నాను.'' 19. అతను ''నేను నీ ప్రభువు దూతను మాత్రమే నీకు ఒక పరిశుద్ధ పుత్రుణ్ణి ఇచ్చేందుకు పంపబడ్డాను '' అని చెప్పాడు. 20. ఆమె ఇలా అన్నది ''నాకు పుత్రుడు ఎలా పుడతాడు, నన్ను పురుషుడు ఎవడూ తాకనైనా తాకలేదు, నేను చెడు నడతగల దాన్నీ కాను''. 21. దైవదూత ఇలా అన్నాడు, ''అలాగే జరుగుతుంది. నీ ప్రభువు, '' అది నాకు చాలా సులువైన పని, ఆ బాలున్ని ప్రజల కొరకు ఒక సూచనగా, మాతరుపు నుండి ఒక కారుణ్యంగా చేయాలని మేము ఇలా చేసాము, ఇది జరిగి తీర వలసినదే అని సెలవిచ్చాడు. 22. మర్యమ్ ఆ మగశిశువును గర్భంలో దాల్చి, ఒక దూర ప్రదేశానికి వెళ్ళి పోయింది. 23. తరువాత ప్రసవ వేదన ఆమెను ఒక ఖర్జూరపు చెట్టు క్రిందికి చేర్చింది ఆమె ఇలా వాపోయింది, ''అయ్యో! నేను ఇంతకుముందే మరణించి ఉంటే, నామరూపాలు లేకుండా నశించి ఉంటే ఎంత బాగుండేది!'' 24. అప్పుడు దైవదూత ఆమె కాళ్ళవైపు నుండి ఆమెను పిలిచి ఇలా అన్నాడు, '' విచారించకు, నీ ప్రభువు నీ దిగువ భాగంలో ఒక ఊటనుసృజించాడు. 25. నీవు ఈ చెట్టు మొదలు కొంచెం ఊపు నీపై స్వచ్ఛమైన తాజా ఖర్జూరపుపండ్లు రాలుతాయి. 26. నీవు తిను, త్రాగు, నీకళ్ళను చల్లబరుచుకో, ఎవ్వరైనా మనిషి నీకు కనిపిస్తే, అతనికి, నేను కరుణామయుని కోసం ఉపవాసముంటానని మొక్కుకున్నాను కనుక ఈ రోజు నేను ఎవరి తోనూ, మాట్లాడను అని చెప్పు. 27. తరువాత ఆమె ఆ బాలుణ్ణి తీసుకొని తన జాతి వారివద్దకు వచ్చింది. వారు ఇలా అన్నారు మర్యమ్! నీవు ఘోరపాపమే చేసావు. 28. ఓ హారూన్ సోదరీ! నీ తండ్రి కూడా చెడ్డవాడు కాడే, నీ తల్లి కూడా చెడునడత గల స్త్రీ కాదే! 29. మర్యమ్ బాలుని వైపు సైగ చేసి చూపింది. దానికి ప్రజలు, ''ఉయ్యాలలోని ఈ పసివానితో మేము ఏం మాట్లాడగలం ? అని అన్నారు. 30. పసివాడు ఇలా పలికాడు, ''నేను అల్లాహ్ దాసుణ్ణి ఆయన నాకు గ్రంథాన్ని ప్రసాదించాడు, నన్ను ప్రవక్తగా నియమించాడు. 31. నేను ఎక్కడున్నా సరే, ఆయన నన్ను శుభవంతునిగా చేసాడు. నన్ను జీవితాంతం నమాజును, జకాతును, పాటించమని ఆదేశించాడు. 32. నాతల్లి హక్కును నెరవేర్చేవానిగా నన్ను చేసాడు నన్ను దౌర్జన్యపరునిగా, కఠినహృదగునిగా చేయలేదు. 33. నేను పుట్టిన రోజు, నేను మరణించే రోజు,

తిరిగి లేపబడేరోజున నాపై శాంతి అవతరిస్తుంది.'' 34. ఇతనే మర్యమ్ కుమారుడు ఈసా! ఇదే అతనికి సంబంధించిన ప్రజలు సందేహిస్తున్న వాస్తవం. 35. ఇతరులను తన కుమారులుగా చేసుకోవటం అనేది అల్లాహ్‌కు తగినది కాదు. అయన పరమ పవిత్రుడు ఒక విషయం గురించి అయన నిర్ణయం తీసుకుంటే ''అయిపో'' అని అంటాడు, అంతే అది అయిపోతుంది. 36. ఈసా (అ) ఇలా అన్నాడు ''నాకూ, మీకూ ప్రభువు అల్లాహ్‌యే, కనుక మీరు ఆయనకే దాస్యం చేయండి ఇదే సన్మార్గం'' 37. కాని తరువాత విభిన్నవర్గాలు పరస్పరం విభేదించుకున్నాయి. కనుక అవిశ్వాసులకు తాము ఒక మహాదినాన్ని చూడబోయే సమయం ఎంతో వినాశాత్మకంగా ఉంటుంది. 38. వారు మా ముందుకు వచ్చే రోజున వారి చెవులు, కళ్ళు బాగానే ఉంటాయి. కాని ఈనాడు ఈ దుర్మార్గులు మార్గ భ్రష్టత్వంలో పడి ఉన్నారు. 39. ఓ ప్రవక్తా! వారు ఏమరుపాటులో పడి ఉన్నారు. విశ్వసించటానికి సిద్ధంగా లేరు. దుఃఖం తప్ప మార్గమే కానరాని తీర్పుదినం గురించి వారిని హెచ్చరించు. 40. చివరకు మేమే భూమికీ, దానిపై ఉన్న సమస్తానికీ వారసులము అందరూ మా వైపుకేరావలసి ఉంది.

---

<u>1-40 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

ఈ వాక్యంలో అల్లాహ్ (త) తన దాసుడైన జకరియా పై తన కరుణానుగ్రహాలను గురించి ప్రస్తావించాడు, ఈయన బనీ ఇస్రాయీల్‌ల గొప్ప ప్రవక్త మరియు యహ్‌యాకి తండ్రి కూడా. ఇతడు వృత్తిరీత్యా వడ్రంగి అని, తన చేతి సంపాదనే భుజించే వారని, ప్రపంచ మంతా నిద్ర పోతున్నా రాత్రి సమయంలో తన ప్రభువును రహస్యంగా ఇలా ప్రార్థించారు, ''ఓనా ప్రభూ నా ఎముకలు బలహీనంగా అయిపోయాయి. నా తలవెంట్రుకలు తెల్లబారిపోయాయి. ఇంతకు ముందెన్నడూ నీవు నాదు అను వ్యర్థపరచలేదు''. వ్యాఖ్యాన కర్తలు దీన్ని ఒక విధమైన ప్రత్యేక సంబంధంగా పేర్కొన్నారు అంటే ఓ అల్లాహ్ నేను వృద్ధాప్యానికి చేరుకున్నాను నాపరిస్థితి దయనీయంగా మారింది ఇంతకు ముందు నువ్వు ప్రార్థనలన్నీ స్వీకరిస్తూవచ్చావు. అందువల్ల ఈసారి కూడా నా ప్రార్థనను స్వీకరించు. ఇంకా నన్ను నిరాశకు గురిచేయకు నా తరువాత నాజాతి బాధ్యతలను స్వీకరించనున్న నా బంధువులు దానికి తగిన వారు కారు. వారు నమ్మకస్తులు కారు. వారిలో ఎవరూ సందేశ ప్రచారాన్ని కొనసాగించే శక్తి కలిగిలేరు. వారు నా సందేశాన్ని నష్టంకలిగించే యంలో ఉన్నారు. నా భార్య యవ్వనం నుండే గొడ్రాలు. అందువల్ల నీవు కేవలం నీ దయా దాక్షిణ్యాల ద్వారా నాకొక కుమారుడ్ని ప్రసాదించు అతడు జ్ఞానంలో, దైవదౌత్యంలో సందేశ ప్రచారంలో నాకూ నా వంశానికీ ఖూంబ్ వంశానికి చెందిన ఇతర ప్రవక్తలకు వారసుడు కావాలి ఓప్రభూ! నీవే అతడ్ని అత్యంత ఉన్నత సద్గుణ సంపన్నుడుగా తీర్చి దిద్దాలి'' అని ప్రార్థించారు. (తైసీరుర్రహ్మాన్)

ఆతరువాత అల్లాహ్ (త) అతని దుఆ నుస్వీకరించటమే కాదు, ఆబాలుని పేరు కూడా నిర్ణయించాడు. అంటే నాభార్య యవ్వనం నుండీ గొడ్రాలే. మరి నేను కూడా వృద్ధాప్యం చివరి అంచుకు చేరుకున్నాను. ఇప్పుడు సంతానం ఎలా అవుతుంది అని భయపడ్డారు. అతని భార్య పేరు అస్మాబిన్‌తె ఇమ్రాన్. ఇమ్రాన్ మర్యమ్‌కి తండ్రి గారు. ఈసా (అ) యహ్‌యా (అ) ఇద్దరూ తోబుట్టువుల సంతానం. ప్రామాణిక హదీసుల ద్వారా ఇదే రుజు వవుతుంది. (ఫత్‌హుల్‌ఖదీర్) (అహ్‌సనుల్ బయాన్)

అల్లాహ్ (త) ప్రవక్త (స)ను ఖుర్‌ఆన్‌లో ఉన్న మర్యమ్ వృత్తాంతా పఠించమని, ప్రజలకు వినిపించమని ఆదేశించాడు. మర్యమ్ దావూద్ వంశానికి చెందిన బనీఇస్రాయీల్‌లోని ఒక మంచి కుటుంబానికి చెందిన మహిళ. ఈ మెజన్మ వృత్తాంతం సూరే ఆలిఇమ్రాన్‌లో ప్రస్తావించబడింది. జన్మించిన తరువాత ఆమె తన బాబాయి

జకరియా ఇంట్లో సంరక్షించబడింది పెద్దదైన తరువాత గొప్పభక్తురాలుగా మారింది అల్లాహ్ (త) ఆమెకు ఈసా (అ) ను ప్రసాదించినపుడు, ఆమె మస్‌జిదె అఖ్‌సాకి తూర్పువైపు కొంతదూరం వెళ్ళిపోయింది. కొందరు వ్యాఖ్యాన కర్తలు అక్కడ అమె ప్రజల కళ్ళకు కన బడకుండా ఏకాంతంలోనికి ప్రార్థన కొరకు వెళ్ళి పోయింది. అనీ, మరికొందరు ఆమెకు రుతుస్రావం కలిగింది అందువల్ల పరిశుభ్రత కొరకు పొదల్లోకి వెళ్ళిందని పేర్కొన్నారు. అక్కడ జిబ్రయీల్ (అ) పూర్తిగా మానవా కారంలో ప్రత్యక్షమయ్యారు. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖన ప్రకారం గ్రంథ ప్రజలపై కూడా కాబావైపు తిరిగి నమాజ్ చేయాలనే కట్టు బాటు ఉండేది. కాని మర్యమ్ యొక్క ఈ పనివల్ల వారు తూర్పు దిక్కును ఖిబ్లాగా చేసుకున్నారు. తూర్పువైపు తిరిగి నమాజు చేయనారంభించారు. ఒకస్త్రీ ఒంటరిగా చాటుగా ఉందనే ఆలోచన లేకుండా ఒక వ్యక్తి తన వద్దకు రావటం చూచి శంకించి వెంటనే ఆమె ఇలా అంది, ''ఓ వ్యక్తి ! నీకు ఏమాత్రం అల్లాహ్ భీతి ఉంటే నేను అల్లాహ్ ద్వారా నీ నుండి శరణ కోరుతున్నాను. నువ్వునా దగ్గరకు రాకు. జిబ్రయీల్ వెంటనే ఆమెభయాన్ని తొలగించటానికి, నేను మీ ప్రభువు యొక్క సందేశహరుడను నన్ను మీవద్దకు ఆయనే పంపించారు. నేను మీగుండె పై ఊది మీకు ఒక బిడ్డను ఇవ్వ బడెందుకు. అతడు నిష్కల్మషుడు. ఈ విధంగా అల్లాహ్ (త) జిబ్రయీల్ ద్వారా మర్యమ్ గర్భంలో ఈసా (అ) ఆత్మను ప్రవేశింపజేసాడు. మర్యమ్ ఈ వార్తవిని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ నాకు భర్తలేడు, లేదా నేను చెడిపోయిన దాన్నీ కాను, అని వ్యక్తంచేసారు. ఈ విధంగానే జరుగుతుంది నీ ప్రభువు ఏమైనా చేయగల సమర్థుడు ఇలా చేయటం నాకు సులువని అయన అంటున్నాడు. అయన ఆదమ్‌ని తల్లి దండ్రులు లేకుండా, హవ్వాకు కేవలం ఒక పురుషుని ద్వారా మిగతా వారందరినీ తల్లితండ్రుల ద్వారా సృష్టించాడు. ఇన్ని విధాలుగా చేసి చూపి అల్లాహ్ (త) తనశక్తి యుక్తులను ప్రదర్శించి తన గొప్పతనాన్ని చూపించాడు. అల్లాహ్ (త) ఈసా (అ) ని అతని జాతి కొరకు కారుణ్యంగా చేసాడు. ఎందుకంటే ప్రతి ప్రవక్త తన జాతికి కారుణ్యం అవుతాడు ఈసా (అ) తన జాతికి ఏకత్వ సందేశాన్ని బోధిస్తూ ఉండేవారు. చివరగా ఇలాగే జరుగుతుంది జరిగితీరు తుంది అని శుభవార్త అందించారు. జిబ్రయీల్ ఆమెకు అల్లాహ్ శుభవార్తను తెలియ పర్చగానే ఆమె దాన్ని స్వీకరించింది. ఒక విధమైన మనశ్శాంతిని పొందింది. జిబ్రయీల్ అమె వద్దకు వచ్చి ఆమె ఛాతీపై ఊదాడు. దాని ప్రభావం గర్భం వరకు చేరింది. వెంటనే ఆమె గర్భం ధరించింది. ఆతరువాత ఆమె ప్రజల కళ్ళు పడకుండా తన జాతికి దూరంగా కొండల వెనక్కి వెళ్ళి పోయింది. ఈ ప్రాంతం బైతుల్ ముఖద్దస్‌కి 8 కిలో మీటర్ల దూరంలో ఉండేది. అక్కడ ఆమె నిశ్చింతగా ఉండేది. చివరికి ప్రసవ సమయం ఆసన్నమయింది. నొప్పులు మొదలయ్యాయి. అది గ్రహించి ఆమె ఒక ఖర్జూరం చెట్టు క్రిందకు వెళ్ళింది ప్రసవ సమయంలో దాని నీడపొందటానికి.

ప్రసవదశ ముగియగానే ఆమె దైవానుగ్రహాలనూ, వరప్రసాదాలనూ పొంది మనశ్శాంతి పొందింది. ఆమె తన బాలున్ని (ఈసా) ను ఎత్తుకొని తనజాతి వద్దకు వచ్చింది ప్రజలు ఆమె ఒడిలోని బాలుణ్ని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఎందుకంటే ఆమె మంచి కుటుంబానికి చెందిన స్త్రీప్రజలు ఆమెను దుర్భాషవాడుతూ ఇలా అన్నారు,''ఓ మర్యమ్ నీవు చాలా చెడ్డపని చేసావు. అధర్మసంతానాన్ని ఎత్తు కొని వచ్చేసావు. అంతేకాక ఆమెపై ఆగ్రహంవ్యక్తంచేస్తూ ''ఓ హారూన్ సోదరి మీతండ్రి గారు చాలా ఉత్తములు, నీతల్లి కూడా చెడిన స్త్రీకాదు ఎందుకంటే ప్రజలు హారూన్‌లా మర్యమ్‌ను కూడ ఉత్తములుగా భావించేవారు. అందుకే అతని పైరు చెప్పి అమె మనస్సును రెచ్చగొట్టారు. ఇంకో వ్యాఖ్యానం ప్రకారం ఆమెకు ఒక సోదరుడు ఉండేవాడు అతను చాలా సజ్జనుడు దయాశీలి ప్రామాణిక హదీసుల ద్వారా దీన్నే సమర్థించటం జరిగింది.

మర్యమ్ సమాధానంగా బాలుని వైపు సైగ చేసింది. ఎందుకంటే ఆ సమయంలో ఆమె ఉపవాసవ్రతంలో ఉంది. ఆ బాలున్నే అడిగి తెలుసుకోమని సైగచేసింది. అది విని చూచి అక్కడి ప్రజలు మాతో పరిహాసం ఆడుతుందని అగ్గి మీద గుగ్గిలం అయిపోయారు ఈ పసివాడు ఎలా మాట్లాడగలడు ఆ పసివాడు ఉండలేక పోయాడు ఇలా పలుక సాగాడు, ''నేను అల్లాహ్ దాసుణ్ణి అల్లాహ్ సంతానం కలిగి ఉండటానికి అతీతుడు. ఎందుకంటే సంతానం దాసులు కాలేరు. అయన లోపాలు, నష్టాలు లేనివాడు. నన్ను అల్లాహ్ దాసునిగా భావించండి ఇంతకంటే నేనింకేమీ కాను. ఆయన నాకు గ్రంధాన్ని ప్రసాదించాడు. మరియు ప్రవక్తగా నన్ను పంపాడు ఇంకా తన తల్లి శీలవతి అని, సత్యవతి అనీ, పరిశుద్ధురాలు అని సాక్ష్యం ఇచ్చారు. ఇంకా ఇలా అన్నారు, ''నేను జీవితాంతం నమాజ్ పాటించాలని, జకాత్ ఇవ్వాలని అల్లాహ్ నన్ను ఆదేశించాడు ఇంకా నేను నా తల్లికి విధెయుడనై ఉండాలని ఆజ్ఞాపించబడింది అల్లాహ్ విధేయత తరువాత తల్లి విధేయత పట్ల ఆదేశించ బడింది అల్లాహ్ (త) ఖుర్ ఆన్‌లో చాలా చోట్ల తన విధేయత వెనుక తల్లి దండ్రుల విధేయతను పేర్కొన్నాడు ఇంకా, ''ఆయన నన్ను అహంకారిగా దురదృష్టవంతునిగా చేయలేదు. ఆగ్రహానికి గురై ఇతరుల్ని హత్య చేసినవాడు చాలా దురదృష్టవంతుడు.

అల్లాహ్ నేను ఎక్కడ ఉన్నా శుభాలు గలవాడుగా తీర్చిదిద్దాడు అంటే నేను ఎక్కడ ఉన్నా ప్రజలకు మంచినే బోధిస్తూ ఉంటాను దానివల్ల శుభం, లాభం రెండూ కలుగుతాయి. నేను ప్రజలకు శుభాన్నీ, లాభాన్నీ చేకూర్చేవాడ్ని నేను పుట్టినప్పటి నుండి మరణించేవరకు నాపై శాంతి మాత్రమే కురుస్తుంది దీనివల్ల కూడా ఈసా (అ) అల్లాహ్ దాసులని రుజువవుతుంది. ఈసా (అ) ఇతర మానవుల్లా ఉనికిలోకి వచ్చిన వారే. అతనికీ మరణము సంభవిస్తుంది ఆతరువాత తీర్పుదినంనాడు మళ్ళీ తిరిగి లేపడం జరుగుతుంది ఈమూడు స్థానాలూ చాలా కఠినమైనవి ఈకఠినస్థానాల్లో కూడా నేను మనశ్శాంతితో ముందుకు సాగి పోతాను అని పలికారు. ఈసా (అ) పై అల్లాహ్ కారుణ్యం, సుభాలు కురియు.

---

**అనువాదం 41-65**

41. గ్రంధంలోని ఇబ్రాహీమ్ గాధను ప్రస్తావించు నిస్సందేహంగా అతడు సత్య సంధుడైన దైవ ప్రవక్త. 42. ఆయన తన తండ్రితో ఇలా అన్నాడు ''తండ్రీ! వినలేని, కనలేని, దేనికీ పనికిరాని వాటిని మీరు ఎందుకు ఆరాధిస్తున్నారు.? 43. తండ్రీ! నాకు తెలిసిన జ్ఞానం నీకింకా తెలియదు, కనుక నన్ను అనుసరించు, నేను నీకు రుజామార్గం చూపుతాను. 44. తండ్రీ! మీరు షైతానును ఆరాధించకండి షైతాను కరుణా మయుణ్ణి ఉల్లంఘించాడు. 45. తండ్రీ! మీరు కరుణామయుని శిక్షకు గురి అవుతారని, షైతాను సహచరులవుతారని నాకు భయంగా ఉంది.'' 46. తండ్రి ఇలా అన్నాడు, ఓ ఇబ్రాహీమ్! నీవు నా ఆరాధ్యులకు విముఖత చూపుతున్నావా? దీనిని మాను కోకపోతే నిన్ను రాళ్ళతో కొట్టి నేను చంపేస్తాను అందుల్ల నీవు శాశ్వతంగా నాకు

وَاذْكُرْ
فِي الْكِتٰبِ اِبْرٰهِيْمَ ۬ اِنَّهٗ كَانَ صِدِّيْقًا نَّبِيًّا ۝٤١ اِذْ
قَالَ لِاَبِيْهِ يٰٓاَبَتِ لِمَ تَعْبُدُ مَا لَا يَسْمَعُ وَلَا يُبْصِرُ
وَلَا يُغْنِيْ عَنْكَ شَيْـًٔا ۝٤٢ يٰٓاَبَتِ اِنِّيْ قَدْ جَآءَنِيْ مِنَ
الْعِلْمِ مَا لَمْ يَاْتِكَ فَاتَّبِعْنِيْٓ اَهْدِكَ صِرَاطًا سَوِيًّا ۝٤٣
يٰٓاَبَتِ لَا تَعْبُدِ الشَّيْطٰنَ ؕ اِنَّ الشَّيْطٰنَ كَانَ لِلرَّحْمٰنِ
عَصِيًّا ۝٤٤ يٰٓاَبَتِ اِنِّيْٓ اَخَافُ اَنْ يَّمَسَّكَ عَذَابٌ مِّنَ
الرَّحْمٰنِ فَتَكُوْنَ لِلشَّيْطٰنِ وَلِيًّا ۝٤٥ قَالَ اَرَاغِبٌ اَنْتَ
عَنْ اٰلِهَتِيْ يٰٓاِبْرٰهِيْمُ ۚ لَئِنْ لَّمْ تَنْتَهِ لَاَرْجُمَنَّكَ
وَاهْجُرْنِيْ مَلِيًّا ۝٤٦ قَالَ سَلٰمٌ عَلَيْكَ ۚ سَاَسْتَغْفِرُ لَكَ رَبِّيْ ؕ
اِنَّهٗ كَانَ بِيْ حَفِيًّا ۝٤٧ وَاَعْتَزِلُكُمْ وَمَا تَدْعُوْنَ مِنْ دُوْنِ

దూరంగా వెళ్ళు'' 47. ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు, ''నువ్వు క్షేమంగా ఉండుగాక, నిన్ను మన్నించమని నేను నా ప్రభువును కోరుతాను నాప్రభువు నా పట్ల ఎంతోదయగలవాడు. 48. నేను మిమ్మల్ని, అల్లాహ్‌ను వదలి మీరు పూజిసున్న వాటినీ వదలిపోతున్నాను నేను నాప్రభువును ప్రార్థిస్తాను. నాప్రభువును ప్రార్థించి నేను విఫలుణ్ణి కాబోనని నా నమ్మకం. 49. వారినీ, అల్లాహ్‌ను వదలి వారు ఆరాధిస్తున్న వాటినీ వదలి వెళ్ళిన వెంటనే, మేము అతనికి ఇస్‌హాఖ్, యాఖూబ్‌లను ప్రసాదించాము ప్రతీ ఒక్క రినీ ప్రవక్తగా నియమించాము. 50. వారికి మా కారుణ్యాన్ని ప్రసాదించాము వారికి వాస్తవమైన, ఉన్నతమైన పేరు ప్రఖ్యాతులను ప్రసాదించాము. 51. ఈ గ్రంధంలో మూసాను గురించి ప్రస్తావించు అతను ప్రత్యేకించుకోబడిన వ్యక్తి సందేశహరుడయిన, ప్రవక్త 52. మేము అతనీ తూర్ పర్వతానికి కుడివైపునుండి పిలిచాము. రహస్య సంభాషణ ద్వారా అతనికి సాన్నిధ్యాన్ని అనుగ్రహించాము. 53. అతని పట్ల దయ తలచి అతని సోదరుడు హారూన్‌ను ప్రవక్తగా నియమించి అతనికి సహాయకునిగా చేసాము. 54. గ్రంథంలో ఉన్న ఇస్మాయీల్‌ను గురించి ప్రస్తావించు అతను వాగ్దానాలను నెరవేర్చే వాడు. సందేశహరుడైన ఒక ప్రవక్త. 55. అతను తన కుటుంబాన్ని నమాజు, జకాతులను పాటించండి అని ఆదేశించేవాడు. తన ప్రభువునకు ప్రియమైన వాడు. 56. ఈ గ్రంథంలో ఇద్రీస్‌ను గురించి ప్రస్తావించు. అతను నిజాయితీపరుడైన ఒక ప్రవక్త . 57. మేము అతన్ని గొప్పస్థాయికి లేపాము. 58. వీరే అల్లాహ్ అనుగ్రహించిన ఆదమ్ సంతతిలోని దైవప్రవక్తలు. నూహ్ తోపాటు పడవపైకి ఎక్కించిన వారిసంతతి, ఇబ్రాహీమ్ సంతతికి చెందినవారు, ఇస్రాయీల్ వంశానికి చెందిన వారు, మేము రుజుమార్గం చూపిన వారు, మేము ఎన్నుకున్న ప్రజలలోని వారు. కరుణామయుని ఆదేశాలు వారికి వినిపించ బడినప్పుడు వారు విలపిస్తూ సాష్టాంగ ప్రణామం చేసేవారు. 59. వారి తరువాత కొందరు వారి స్థానంలోకి వచ్చారు. వారు నమాజును వ్యర్థ పరిచారు, మనోకాంక్షలను అనుసరించారు ఈ కారణంగా వారు త్వరలోనే దానికి ఫలితం అనుభవిస్తారు. 60. అయితే పశ్చాత్తాపం చెంది, మరలినవారూ, విశ్వసించి సత్కార్యాలు

اللّٰهِ وَاَدْعُوْا رَبِّيْ ۖ عَسٰۤى اَلَّاۤ اَكُوْنَ بِدُعَآءِ رَبِّيْ
شَقِيًّا ﴿٤٨﴾ فَلَمَّا اعْتَزَلَهُمْ وَمَا يَعْبُدُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ ۙ وَهَبْنَا لَهٗۤ اِسْحٰقَ وَيَعْقُوْبَ ۖ وَكُلًّا جَعَلْنَا نَبِيًّا ﴿٤٩﴾
وَوَهَبْنَا لَهُمْ مِّنْ رَّحْمَتِنَا وَجَعَلْنَا لَهُمْ لِسَانَ
صِدْقٍ عَلِيًّا ﴿٥٠﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ مُوْسٰۤى ۫ اِنَّهٗ كَانَ
مُخْلَصًا وَّكَانَ رَسُوْلًا نَّبِيًّا ﴿٥١﴾ وَنَادَيْنٰهُ مِنْ جَانِبِ
الطُّوْرِ الْاَيْمَنِ وَقَرَّبْنٰهُ نَجِيًّا ﴿٥٢﴾ وَوَهَبْنَا لَهٗ مِنْ
رَّحْمَتِنَاۤ اَخَاهُ هٰرُوْنَ نَبِيًّا ﴿٥٣﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ اِسْمٰعِيْلَ ۫
اِنَّهٗ كَانَ صَادِقَ الْوَعْدِ وَكَانَ رَسُوْلًا نَّبِيًّا ﴿٥٤﴾ وَكَانَ
يَاْمُرُ اَهْلَهٗ بِالصَّلٰوةِ وَالزَّكٰوةِ ۪ وَكَانَ عِنْدَ رَبِّهٖ

مَرْضِيًّا ﴿٥٥﴾ وَاذْكُرْ فِي الْكِتٰبِ اِدْرِيْسَ ۫ اِنَّهٗ كَانَ
صِدِّيْقًا نَّبِيًّا ﴿٥٦﴾ ۙ وَّرَفَعْنٰهُ مَكَانًا عَلِيًّا ﴿٥٧﴾ اُولٰٓئِكَ الَّذِيْنَ
اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ مِنْ ذُرِّيَّةِ اٰدَمَ ۫ وَ
مِمَّنْ حَمَلْنَا مَعَ نُوْحٍ ۫ وَّمِنْ ذُرِّيَّةِ اِبْرٰهِيْمَ وَ
اِسْرَآءِيْلَ ۫ وَمِمَّنْ هَدَيْنَا وَاجْتَبَيْنَا ؕ اِذَا تُتْلٰى
عَلَيْهِمْ اٰيٰتُ الرَّحْمٰنِ خَرُّوْا سُجَّدًا وَّبُكِيًّا ﴿٥٨﴾ فَخَلَفَ
مِنْۢ بَعْدِهِمْ خَلْفٌ اَضَاعُوا الصَّلٰوةَ وَاتَّبَعُوا
الشَّهَوٰتِ فَسَوْفَ يَلْقَوْنَ غَيًّا ﴿٥٩﴾ اِلَّا مَنْ تَابَ وَاٰمَنَ
وَعَمِلَ صَالِحًا فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ وَلَا يُظْلَمُوْنَ
شَيْـًٔا ﴿٦٠﴾ ۙ جَنّٰتِ عَدْنِ ۣالَّتِيْ وَعَدَ الرَّحْمٰنُ عِبَادَهٗ بِالْغَيْبِ ؕ
اِنَّهٗ كَانَ وَعْدُهٗ مَاْتِيًّا ﴿٦١﴾ لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا اِلَّا
سَلٰمًا ؕ وَلَهُمْ رِزْقُهُمْ فِيْهَا بُكْرَةً وَّعَشِيًّا ﴿٦٢﴾ تِلْكَ
الْجَنَّةُ الَّتِيْ نُوْرِثُ مِنْ عِبَادِنَا مَنْ كَانَ تَقِيًّا ﴿٦٣﴾

وَمَا نَتَنَزَّلُ اِلَّا بِاَمْرِ رَبِّكَ ۚ لَهٗ مَا بَيْنَ اَيْدِيْنَا وَمَا
خَلْفَنَا وَمَا بَيْنَ ذٰلِكَ ۚ وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا ﴿٦٤﴾ رَبُّ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا فَاعْبُدْهُ وَ اصْطَبِرْ
لِعِبَادَتِهٖ ؕ هَلْ تَعْلَمُ لَهٗ سَمِيًّا ﴿٦٥﴾

చేసేవారూస్వర్గంలో ప్రవేశిస్తారు వారికి రవ్వంతైనా అన్యాయం జరుగదు. 61. వారి కొరకు శాశ్వత స్వర్గవనాలు ఉన్నాయి. అవి అగోచర ప్రపంచంలో అభిస్తాయని కారుణ్యమూర్తి తన దాసులకు వాగ్దానం చేసి ఉన్నాడు నిశ్సందేహంగా అతని వాగ్దానం నెరవేరి తీరుతుంది. 62. అక్కడ వారు సద్వచనాల్ని తప్ప ఏవ్యర్థ వచనాన్నీ వినరు అందులో వారి కొరకు వారి ఆహారం ఉదయం. సాయంత్రం లభిస్తూ ఉంటుంది. 63. మేము మా దాసులలో భయబక్తులుగల వారిని వారసులుగా చేసే స్వర్గం ఇదే. 64. ఓప్రవక్తా! మేము నీ ప్రభువు ఆదేశించకుండా అవతరించము. మాముందు ఉన్నదీ, మావెనుక ఉన్నదీ, ఈ రెంటి మధ్య ఉన్నదీ, అన్నిటికీ ప్రభువు ఆయనే నీ ప్రభువు ఏమాత్రం మరపుకు గురికాడు. 65. ఆకాశాలకూ, భూమికి, ఆ రెంటి మధ్య ఉన్న వాటికీ ఆయనే ప్రభువు. కనుక మీరు ఆయనకే దాస్యం చేయండి ఆయన ఆరాధనలోనే స్థిరంగా ఉండండి. ఆయన లాంటి వాడు ఉన్నాడని నీకు తెలుసా?

---

## 41-65 వాక్యాల వ్యాఖ్యానం :-

అల్లాహ్ (త) తనప్రవక్తను ఈ ఖుర్ ఆన్ ద్వారా ఇబ్రాహీమ్ వృత్తాంతాన్ని మీజాతిలోని విగ్రహారాధకులకు వినిపించ మని ఉపదేశిస్తున్నాడు. తమను ఇబ్రాహీమ్ వారసులుగా భావిస్తున్న వీరికి ఇబ్రాహీమ్ జీవితగాధను తెలుపమని ఆదేశించాడు ఇబ్రాహీమ్ చాలా సత్యవంతులు వారు ఎంతో చాకచక్యంగా తన తండ్రిని విగ్రహారాధన నుండి వారించారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్/352).

ఇబ్రాహీమ్ తన తండ్రి గారితో ఒక వేళ మీరు ఈ అవిశ్వాసస్థితిని కొని సాగిస్తే, ఈ స్థితిలోనే మరణం సం భవిస్తే అల్లాహ్ కఠిన శిక్ష నుండి మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. లేదా ఇహలోకంలోనే మీమ్మల్ని దైవశిక్ష చుట్టుముట్టి ఎల్లప్పుడూ షైతాన్ తోపాటు నరకానికి గురిక అని అన్నారు.అవవచ్చు. ఇబ్రాహీమ్ (అ) తన తండ్రి గారితో పూర్తి వినమ విధేయతలతో ప్రవర్తిస్తూ తన తండ్రికి ఏకత్వాన్ని గురించి బోధించాడు. అయితే ఏకత్వాన్ని ఎంత చక్కని పంధాలో బాధించినా అవిశ్వాసునికి అది భరించరానిదిగా ఉంటుంది. ఫలితంగా అవిశ్వాస తండ్రి ఆప్రేమ సందేశాన్ని కఠినంగా వ్యతిరేకిస్తూ తన కుమారునితో ఒక వేళ నువ్వు నావిగ్రహాల గురించి చెడుగా మాట్లాడటం మానక పోతే నేను నిన్ను రాళ్ళతో కొట్టి చంపేస్తాను. అని హెచ్చరించాడు. (అహ్సనుల్ బయాన్)

ఆతరువాత ఇబ్రాహీమ్ తన తండ్రి గారితో తండ్రీ! వినలేని, కనలేని లాభనష్టాలు చేకూర్చలేని వాటిని ఆరాధించటం వ్యర్థం. నేను మీ కుమారుడ్ని మీకంటే చిన్నవాడ్ని కాని అల్లాహ్ (త) మీకు తెలియని విషయాలను నాకు బోధించాడు మీరు నామాటలను నమ్మండి. నేను మీకు సరియైన మార్గం చూపుతాను. ఆ రుజు మార్గం మిమ్మల్ని సాఫల్యం పొందే టట్టు చేస్తుంది మీరు విగ్రహాలను ఆరాధించకండి, షైతాన్‌ను అనుసరించ కండి ఎందుకంటే షైతాన్ మాత్రమే విగ్రహారాధన పట్ల సంతోషిస్తాడు వాడే విగ్రహారాధనను ప్రోత్సహిస్తాడు. అని విన్నవించుకున్నారు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు, ''ఓ ఆదమ్‌కుమారులారా! నేను మీతో షాచతాన్‌ను ఆరాధించకండి వాడు మీ బద్ధశత్రువు అనే వాగ్దానం తీసుకోలేదా?'' (యాసీన్ - 60) ఇంకో చోట ''విగ్రహారాధకులు అల్లాహ్‌ను వదలి స్త్రీలను పూజిస్తారు. మొండి షైతానులనే మొరపెట్టుకుంటారు. (నిసా - 117). ఆతరువాత ఇలా అన్నారు, ''షైతాన్ అల్లాహ్‌కు అవిధేయత చూపాడు. తన ప్రభువు ఆరాధననే ధిక్కరించాడు. అందువల్లే అల్లాహ్ వాడ్ని గెంటివేసి, తనకారుణ్యానికి దూరం చేసాడు. ఒక వేళ మీరు వాడి మాట వింటే

వాడిలా నష్టపోతారు. మీరు అవిశ్వాసంవల్ల, అవిధేయతవల్ల మీపై దైవశిక్ష విరుచుకు పడుతుందేమో అని నేను భయపడుతున్నాను. ఆతరువాత షైతానేకాదు ఎవరూమిమ్మల్ని రక్షించలేరు. షైతాన్‌ను అనుసరించటం అల్లాహ్ శిక్షను ఆహ్వానించటమే అవుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

ఆజర్ ఈ ఉపదేశాల్ని ఏమాత్రం పట్టించుకోలేదు. ధిక్కరిస్తూ ఏకత్వసందేశాన్ని తిరస్కరించాడు. ఇంకా హెచ్చరిస్తూ ఓ ఇబ్రాహీమ్! నీకు నా విగ్రహాలంటే అసహ్యంగా ఉందా? మరెందుకు వాటిని గురించి చెడుగా మాట్లాడుతున్నావు. గుర్తుంచుకో, వాటిని వేధించటం, నీ హితోపదేశాలు కట్టి పెట్టకపోతే నేను నిన్ను రాళ్ళతో కొట్టి చంపుతాను అని హెచ్చరించాడు. ఇబ్రాహీమ్ (అ) తన తండ్రి తరుపునుండి ఇంత కఠినమైన నిరసన వినికూడా విధేయతా హద్దులను అతిక్రమించలేదు. పైగా అతని క్షేమం గురించి ప్రార్థించారు.

ఇబ్రాహీమ్ (అ) ఇలా అన్నారు, ''నేను మీ ఇంటినీ, మీ ఊరినీ విడిచి దూరంగా పోతున్నాను. అల్లాహ్‌ను వదలి మీరు పూజిస్తున్న విగ్రహాలకు నాకు ఎటువంటి సంబంధం లేదని ప్రకటిస్తున్నాను. నేను కేవలం నా ప్రభువునే ఆరాధిస్తున్నాను. నా ప్రభువునా దుఆను వ్యర్థం చేయడని దృఢమైన విశ్వాసంతో ఉన్నాను. ఇబ్రాహీమ్ (అ) అల్లాహ్ కోసం తన ఇంటినీ, తన ఊరినీ, తన వంశాన్నీ విడిచిపెట్టి బైతుల్ ముఖద్దస్ వెళ్ళి పోయారు. అల్లాహ్ వారికి ఇస్‌హాఖ్, ఇస్మాయీల్ లాంటి కుమారులను ప్రసాదించాడు వీరిద్దరూ ప్రవక్త పదవులలంకరించారు. వారిని పొంది ఇబ్రాహీమ్ (అ) ఒంటరితనం దూరమయింది కంటి చలువ పొందారు. ఒక ఉల్లేఖనలో ఇలా ఉంది ''ప్రవక్త (స) ని ఇలా ప్రశ్నించటం జరిగింది, ''అందరి కంటే మంచి వారెవరు? దీనికి ప్రవక్త (స) ఇలా సమాధాన మిచ్చారు, ''యూసుఫ్ అల్లాహ్ ప్రవక్త బిన్ యాఖూబ్ అల్లాహ్ ప్రవక్త బిన్ ఇస్‌హాఖ్ అల్లాహ్ ప్రవక్త బిన్ ఇబ్రాహీమ్ ఖలీలుల్లాహ్ (తైసీరుర్రహ్మాన్)

ఇబ్రాహీమ్ తర్వాత మూసా గురించి ప్రస్తావించ బడుతుంది అతడు కూడా అల్లాహ్ దృష్టిలో ఉత్తముడే అల్లాహ్ (అ) తన ప్రవక్తను ఖుర్‌ఆన్‌లోని మూసా గాథను తెలిపే వాక్యాలను ప్రజలకు వినిపించమని, ఎందు కంటే అతన్ని కూడా దైవదౌత్యం కోసం ఎన్నుకోవడం జరిగిందని ఆదేశంచాడు సూరే ఆరాఫ్ - 144వ వాక్యంలో అల్లాహ్ ఇలా ఆదేశించాడు, ''నేను ప్రజల్లో నిన్ను ఎన్నుకున్నాను.'' (తైసీరుర్రహ్మాన్)

మూసా నిప్పు రవ్వలను వెదుకుతూ కొండవద్దకు వెళ్ళినపుడు దానికి కుడివైపున ఉన్న వృక్షం నుండి శబ్దం వచ్చిది. అతడు చెట్టు పై మెరుస్తున్న నిప్పును చూచి నిప్పురవ్వలను తీసుకోవటానికిముందుకు పొయారు అప్పుడు అల్లాహ్ అతన్ని పిలిచి చర్చించాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అల్లాహ్ ఇలా అన్నాడు, ''ఓ మూసా! నేను అల్లాహ్‌ను మూసాను దగ్గరకు తీసుకున్నాడు. అతనితో చర్చించాడు అంతే కాక అతనితో ప్రత్యక్షంగా మాట్లాడాడు. ఎంత అదృష్టవంతుడు మూసా (అ)? ఎంత ఉన్నతవ్యక్తి మూసా (అ)? (తైసీరుర్రహ్మాన్)

ఆతరువాత మళ్ళీ మేము హారూన్‌ను ప్రవక్తగా చేసి అతనికి ఉపకారంచేసాము ఒకచోట అలాహ్ ఇలా ఆదేశించాడు, ''నా సోదరుడు హారూన్ నాకంటే బాగా మాట్లాడగలడు ఇతనికీ దైవదౌత్యం ప్రసాదించి నాతో పంపు ఇతడు నేను దైవ ప్రవక్తనని ధృవీకరించడానికి ఎందుకంటే ప్రజలు నన్ను తిరస్కరిస్తారని భయంగా ఉంది. (ఖసస్ - 34) ఇంకోచోట ఇలా ఉంది, ''మూసా నీ ప్రార్థన అంగీకరించబడింది (తాహా - 20) (తఫ్సీర్ ఇబ్నె కసీర్) ప్రవక్త (స) ను ఉద్దేశించి ''మీరు ఏవిధంగా మర్యమ్, ఈసా, ఇబ్రాహీమ్, మూసాల గురించి ఖుర్ ఆన్ వాక్యాల ద్వారా తెలియజేసారో అదే విధంగా ఇస్మాయీల్ బిన్ ఇబ్రాహీమ్‌ను గురించి కూడా తెలియ

పర్చండి ఎందుకంటే అతడు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే వాడు. అంటే ఎప్పుడైనా వాగ్దానం చేస్తే దాన్ని తప్పకుండా నెరవేర్చేవాడు. తన ప్రాణం గురించి తన తండ్రితో చేసిన వాగ్దానం అన్నిటి కంటే గొప్పది. అప్పుడు ఇలా అన్నారు, ''మీరు నన్ను సహనశీలిగా గుర్తిస్తారు. (అస్సాప్టాత్ - 102) (తైసీరుర్రహ్మాన్). ఇస్మాయీల్‌ని వాగ్దానపరుడుగా పేర్కొనడం జరిగింది. అయన తన తండ్రి గారితో వాగ్దానం చేసి దాన్ని నేరవేర్చుకున్నాడు వాగ్దానం చేయడం, దాన్ని నెరవేర్చడం ఇవన్నీ చాలా ఉత్తమగుణాలు. అంతే కాక వాగ్దానభంగం చేయటం చాలా నీచమైన అలవాటు అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు, ''ఓ విశ్వాసులారా! మీరు చేయని దాన్ని ఎందుకు ఉపదేశిస్తారు. దాని వల్ల అల్లాహ్ తీవ్రంగా ఆగ్రహిస్తాడు మీరు అనేది ఒకటి చేసేది ఇంకొకటి. (అస్సఫ్ - 3)

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు, ''కపటాకారిని గుర్తించటానికి మూడు చిహ్నాలు ఉన్నాయి. మాట్లాడితే అసత్యం పలుకుతాడు, వాగ్దానం చేసిదాన్ని నెరవేర్చడు, అతనివద్ద ఏదైనా ఉంచితే అందులో ద్రోహం తలపెడతాడు.'' (మిష్కాత్)

ఎందుకంటే ఇవి కపటాకారుల గుణాలు, విశ్వాసుల్లో ఇలాంటి గుణాలు ఉండవు. అందువల్లే అల్లాహ్ (త) తన ప్రియభక్తుడైన ఇస్మాయీల్‌ని పొగిడాడు. అంతేకాక అతడు ప్రవక్త మరియు సందేశహరుడు అని పేర్కొన బడింది అంటే ఇతడు ఇస్‌హాఖ్‌కన్నా ఉన్నతుడని తీర్మానించబడింది. ఇస్‌హాఖ్‌కి కేవలం సందేశ హరుని బాధ్యతలు ఇవ్వబడ్డాయి. కాని ఇస్మాయీల్‌కి దైవ ప్రవక్త, సందేశ హరుని బాధ్యతలు ఇవ్వబడ్డాయి. మరియు అల్లాహ్ (త) ''ఇబ్రాహీమ్ సంతతిలో ఇస్మాయీల్‌ని ఎన్నుకున్నాడు'' అని పేర్కొనడంవల్ల కూడా అతని ప్రత్యేకత బహిర్గతమవుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

దెవా నుగ్రహాలను, వరాలను పొందిన ఉత్తముల గురించి ప్రస్తావించిన తరువాత వారికి వ్యతిరేకంగా దైవాదేశాలను, ఆజ్ఞలను తిరస్కరించేవారిని గురించి పేర్కొన బడింది. నమాజును వ్యర్థపరచటం అంటే పూర్తిగా నమాజును వదలివేయడం. లేదా వాటి సమయాలను వృథాచేయటం అంటే నిర్ణీతసమయంలో నమాజు ఆచరించకపోవుట. తనకు తోచినప్పుడు ఆచరించుట. ఒక్కోసారి 5, మరోసారి 4, ఇంకోసారి 3, సార్లు పాటించుట ఇవన్నీ నమాజును వృథాచేయటం అవుతుంది. వీటి కి పాల్పడిన వాడు మహాపాపి వాక్యాల్లో పేర్కొన్న శిక్షకు గురికాకతప్పదు. అయితే పశ్చాత్తాపం చెంది నమాజు విషయంలో ఎటువంటి అలసత్యం ప్రదర్శించకుండా, మనోకాంక్షలకు దూరంగా ఉంటే పైన పేర్కొన శిక్ష నుండి తప్పించుకొని స్వర్గ ప్రవేశం పొందగలరు. దైవదూతలు వారికి ఎదురు పడి స్వాగతం పలుకుదురు స్వర్గవాసులు కూడా పరస్పరం సలామ్ చేస్తూ ఉంటారు.

ఇమామ్ అహ్మద్ తన వ్యాఖ్యానంలో ఇలా పేర్కొన్నారు, ''స్వర్గంలో రాత్రీ పగలు ఉండవు అంతా వెలుగుతో కాంతివంతంగా ఉంటుంది.''

ఒక హదీసులో ''స్వర్గంలో ప్రవేశించే మొదటి జట్టు ముఖాలు పౌర్ణమిచంద్రునిలా వెలుగుతూ ఉంటాయి. అక్కడ వారికి మలమూత్ర విసర్జనకాని, ఉమ్మికాని చెమటకాన్ని రావు వారికి బంగారు దువ్వెనలు ఇవ్వబడతాయి వారి చెమట కస్తూరిలా ఉంటుంది స్వర్గంలోని ప్రతి ఒక్కరికీ ఇద్దరు భార్యలుంటారు. వారి చీలమండలోపల ఉన్న గుజ్జు పైనుండి కనిపిస్తూ ఉంటుంది. వారి అందచందాలు ఎలా ఉంటాయంటే వారు పరస్పరం అసూయకు గురి కారు వారి మనసులు అన్నీ కలసి ఉంటాయి. వారు ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉంటారు. (సహీముస్లిమ్) (సహీముస్లిమ్) (అహ్‌సనుల్ బయాన్)

66. ''ఏమిటి, నేను మరణించిన తరువాత, మళ్ళీ నన్ను
తిరిగి లేపటం నిజంగా జరుగుతుందా?'' 67. అసలు
అతడి ఉనికే లేనప్పుడు మేము అతన్ని సృష్టించామన్న
సంగతి అతనికి గుర్తుకు రావటంలేదా! 68. నీ ప్రభువు
సాక్షిగా! మేము వారందరినీ, షైతానులనూ తప్పకుండా
తిరిగి లేపుతాము తరువాత వారందరిని నరకం చుట్టూ
రప్పించి, వారిని మోకాళ్ళ పై కూలదోస్తాము. 69.
ఆతరువాత కారుణ్య మూర్తి పట్ల వ్యతిరేక ధోరణి
అవలంభించిన ప్రతి వ్యక్తినీ ప్రతివర్గం నుండి వేరు
పరుస్తాము. 70. అయితే వారిలో ఖచ్చితంగా నరకానికి
అర్హులెవరో కూడా మాకు తెలుసు 71. నరకం
దరిదాపులకు వెళ్ళని వాడెవడూ మీలో లేడు. ఇది
నీప్రభువు పై ఉన్న తప్పనిసరి బాధ్యత. 72. తరువాత
మేము ఇహలోకంలో భయభక్తులు గలవారిని రక్షిస్తాము.
ఇంకా దుర్మార్గులను అందులో ఉన్న స్థితిలోనే విడిచి
పెడతాము. 73. స్పష్టమైన మా వాక్యాలను వారి కొరకు
పఠించినప్పుడు, అవిశ్వాసులు విశ్వాసులతో ఇలా
అంటారు.'' ఇరు వర్గాలలో ఉన్నత స్థిలో ఉన్న వర్గం ఏదో,
ఎవరి సభలు అద్భుతంగా ఉన్నాయో చెప్పండి. 74.
వాస్తవంగామేము వారికి పూర్వం నీరికంటే ఉన్న తమైన,
వస్తుసామగ్రి గల జా[illegible]న్నింటినో నాశనం చేసాము.
75. ఇలా అనండి'' వర్మార్గ భ్రష్టుడైన వ్యక్తి[illegible]
కారుణ్యమూర్తి వ్యవధినిస్తూ పోతాడు చివరకు ఇలాంటి
వారికి తమకు వాగ్దానం చేయబడిన దానిని చూచినప్పుడు
అది దైవశిక్ష అయినా కావచ్చు లేక, ప్రళయం అయినా
కావచ్చు, అప్పుడు హీనస్థితిలో ఎవరున్నారో, బలహీన
పక్షం ఎవరిదోవారు తెలుసుకుంటారు. 76. సన్మార్గం
అవలంబించిన వారికి అల్లాహ్ సన్మార్గ వృద్ధిని
ప్రసాదిస్తాడు. శాశ్వతంగా ఉండేసత్కార్యాలు మాత్రమే
నీ ప్రభువు వద్ద సాఫల్యం రీత్యా, పర్యవసానం దృష్ట్యా
ఉన్నతమైనవి. 77. మా వాక్యాలను తిరస్కరించి, ''నేను
సంపద, సంతానము అనుగ్రహించపబడుతూనే
ఉంటాను'' అని ప్రగల్భాలు పలికే వ్యక్తిని నీవు చూసావా?
78. అగోచర విషయమేమైనా అతనికి తెలిసిందా లేక
కారుణ్యమూర్తి, అతడికేమైనా వాగ్దానం చేసి ఉన్నాడా?
79. ఎంత మాత్రం కాదు, అతడు వాగుత[illegible]టిని

وَيَقُوْلُ الْاِنْسَانُ
ءَاِذَا مَا مِتُّ لَسَوْفَ اُخْرَجُ حَيًّا ۝ اَوَلَا يَذْكُرُ الْاِنْسَانُ
اَنَّا خَلَقْنٰهُ مِنْ قَبْلُ وَلَمْ يَكُ شَيْـًٔا ۝ فَوَرَبِّكَ
لَنَحْشُرَنَّهُمْ وَالشَّيٰطِيْنَ ثُمَّ لَنُحْضِرَنَّهُمْ حَوْلَ جَهَنَّمَ
جِثِيًّا ۝ ثُمَّ لَنَنْزِعَنَّ مِنْ كُلِّ شِيْعَةٍ اَيُّهُمْ اَشَدُّ عَلَى
الرَّحْمٰنِ عِتِيًّا ۝ ثُمَّ لَنَحْنُ اَعْلَمُ بِالَّذِيْنَ هُمْ اَوْلٰى بِهَا
صِلِيًّا ۝ وَاِنْ مِّنْكُمْ اِلَّا وَارِدُهَا ۚ كَانَ عَلٰى رَبِّكَ حَتْمًا
مَّقْضِيًّا ۝ ثُمَّ نُنَجِّي الَّذِيْنَ اتَّقَوْا وَّنَذَرُ الظّٰلِمِيْنَ
فِيْهَا جِثِيًّا ۝ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ قَالَ
الَّذِيْنَ كَفَرُوْا لِلَّذِيْنَ اٰمَنُوْٓا ۙ اَيُّ الْفَرِيْقَيْنِ خَيْرٌ
مَّقَامًا وَّاَحْسَنُ نَدِيًّا ۝ وَكَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ
هُمْ اَحْسَنُ اَثَاثًا وَّرِءْيًا ۝ قُلْ مَنْ كَانَ فِي الضَّلٰلَةِ
فَلْيَمْدُدْ لَهُ الرَّحْمٰنُ مَدًّا ۚ حَتّٰٓى اِذَا رَاَوْا مَا يُوْعَدُوْنَ
اِمَّا الْعَذَابَ وَاِمَّا السَّاعَةَ ۭ فَسَيَعْلَمُوْنَ مَنْ هُوَ
شَرٌّ مَّكَانًا وَّاَضْعَفُ جُنْدًا ۝ وَيَزِيْدُ اللّٰهُ الَّذِيْنَ
اهْتَدَوْا هُدًى ۭ وَالْبٰقِيٰتُ الصّٰلِحٰتُ خَيْرٌ عِنْدَ
رَبِّكَ ثَوَابًا وَّخَيْرٌ مَّرَدًّا ۝ اَفَرَءَيْتَ الَّذِيْ كَفَرَ
بِاٰيٰتِنَا وَقَالَ لَاُوْتَيَنَّ مَالًا وَّوَلَدًا ۝ اَطَّلَعَ الْغَيْبَ
اَمِ اتَّخَذَ عِنْدَ الرَّحْمٰنِ عَهْدًا ۝ كَلَّا ۭ سَنَكْتُبُ مَا
يَقُوْلُ وَنَمُدُّ لَهٗ مِنَ الْعَذَابِ مَدًّا ۝ وَّنَرِثُهٗ مَا
يَقُوْلُ وَيَاْتِيْنَا فَرْدًا ۝ وَاتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اٰلِهَةً
لِّيَكُوْنُوْا لَهُمْ عِزًّا ۝ كَلَّا ۭ سَيَكْفُرُوْنَ بِعِبَادَتِهِمْ
وَيَكُوْنُوْنَ عَلَيْهِمْ ضِدًّا ۝ اَلَمْ تَرَ اَنَّآ اَرْسَلْنَا
الشَّيٰطِيْنَ عَلَى الْكٰفِرِيْنَ تَؤُزُّهُمْ اَزًّا ۝ فَلَا تَعْجَلْ
[illegible] اِنَّمَا نَعُدُّ لَهُمْ عَدًّا ۝ يَوْمَ نَحْشُرُ الْمُتَّقِيْنَ اِلَى

الرَّحْمٰنِ وَفْدًا ۝ وَّنَسُوْقُ الْمُجْرِمِيْنَ اِلٰى جَهَنَّمَ وِرْدًا ۝
لَا يَمْلِكُوْنَ الشَّفَاعَةَ اِلَّا مَنِ اتَّخَذَ عِنْدَ الرَّحْمٰنِ
عَهْدًا ۝ وَقَالُوا اتَّخَذَ الرَّحْمٰنُ وَلَدًا ۝ لَقَدْ جِئْتُمْ
شَيْـًٔا اِدًّا ۝ تَكَادُ السَّمٰوٰتُ يَتَفَطَّرْنَ مِنْهُ وَ تَنْشَقُّ
الْاَرْضُ وَتَخِرُّ الْجِبَالُ هَدًّا ۝ اَنْ دَعَوْا لِلرَّحْمٰنِ وَلَدًا ۝
وَمَا يَنْۢبَغِيْ لِلرَّحْمٰنِ اَنْ يَّتَّخِذَ وَلَدًا ۝ اِنْ كُلُّ مَنْ فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ اِلَّآ اٰتِي الرَّحْمٰنِ عَبْدًا ۝ لَقَدْ اَحْصٰىهُمْ
وَعَدَّهُمْ عَدًّا ۝ وَكُلُّهُمْ اٰتِيْهِ يَوْمَ الْقِيٰمَةِ فَرْدًا ۝ اِنَّ
الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَيَجْعَلُ لَهُمُ الرَّحْمٰنُ
وُدًّا ۝ فَاِنَّمَا يَسَّرْنٰهُ بِلِسَانِكَ لِتُبَشِّرَ بِهِ الْمُتَّقِيْنَ وَ
تُنْذِرَ بِهٖ قَوْمًا لُّدًّا ۝ وَكَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنْ قَرْنٍ
هَلْ تُحِسُّ مِنْهُمْ مِّنْ اَحَدٍ اَوْ تَسْمَعُ لَهُمْ رِكْزًا ۝

మేము వ్రాసుకుంటాము. అతడి శిక్షనూ మరింత రెట్టింపు చేస్తాము. 80. అతడు పేర్కొంటున్న వాటన్నింటికీ మేమే వారసులమౌతాము. అతడు ఒంటరిగా మా ముందుకు వస్తాడు. 81. వారు అల్లాహ్‌ను కాదని, ఇతరులను తమకు అండగా ఉంటారని ఆరాధ్యులుగా చేసుకున్నారు. 82. కాని అలా ఎన్నటికీ జరుగదు. ఈ ఆరాధ్యులు వారి ఆరాధనను తిరస్కరిస్తారు పైగా వారికి వ్యతిరేకులుగా మారుతారు. 83. మేము సత్యతిరస్కారుల వైపుకు షైతానులను పంపిన విషయాన్ని నీవు చూడలేదా? అవి వారిని తీవ్రంగా ప్రేరేపిస్తున్నాయి. 84. సరే నీవు మాత్రం వారి గురించి తొందర పడకు మేము వారి దినాలను లెక్కిస్తున్నాము. 85. భయభీతులు కలవారిని మేము అతిధులుగా కరుణామయుని సన్నిధిలో రప్పించే రోజు. 86. నేరస్తులను దాహంగల జంతువుల వలే నరకం వైపుకు తోలుకు పోయేరోజు. 87. కరుణామయుని అనుమతి పొందిన వాడు తప్ప ఎవరూ ఎలాంటి సిఫారసూ పొందలేరు. 88. కారుణ్యమూర్తి ఇతరులను తన కుమారునిగా చేసుకున్నాడు. ''అని వారంటున్నారు. 89. మీరు కల్పించి తెచ్చింది ఎంత ఘోరమైన విషయం. 90. త్వరలో నే ఆకాశాలు పగిలి పోతాయేమో భూమి బ్రద్దలయి పోతుందేమో, పర్వతాలు పడిపోతాయేయో! 91. కరుణామయునికి పంతానం ఉన్నదన్న వాదన కారణంగా. 92. ఎవరినైనా తన కుమారునిగా చేసుకోవటం అనేది కరుణామయునికి తగదు. 93. భూమ్యాకాశాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన వద్దకు దాసులు గానే హాజరౌతారు. 94. ఆయన అందరినీ చుట్టుముట్టి ఉన్నాడు. వారిని సరిగ్గా లెక్కించి ఉంచాడు. 95. తీర్పుదినం నాడు వారిలో ప్రతి ఒక్కరూ ఆయన ముందు ఒంటరిగా హాజరవుతారు. 96. నిస్సందేహంగా, విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారి పట్ల త్వరలోనే కరుణా మయుడు సంతోషం వ్యక్తం చేస్తాడు. 97. ఓ ప్రవక్తా! భయపెట్టాలనీ మేము ఈ గ్రంధాన్ని సులభతరం చేసి నీ భాషలో అవతరింపజేసాము. 98. వీరికి పూర్వం మేము ఎన్నో జాతులను నాశనం చేసాము. ఈనాడు నీవు వారి గుర్తులను ఎక్కడైనా చూస్తున్నావా ? లేదా వారిని గురించిన ప్రస్తావం ఏదైనా నీకు వినిపిస్తుందా?

## 66-98 వాక్యాల వ్యాఖ్యానం :-

పై వాక్యాల్లో మరణానంతర జీవితం, విచారణలను నిరూపించటం జరిగింది వీటిని నమ్మని తిరస్కారులు నేను చనిపోయిన తరువాత మళ్ళీ లేవటం జరుగుతుందా! అని అంటాడు ఇటువంటివారి నమ్మకాన్ని ఖండిస్తూ అల్లాహ్ (త) మొదటవాడిని సృష్టించిన విషయం మరచిపోయాడా? మరి నేను వాడిని రెండవ సారి సృష్టించ లేనని ఎలా అనుకున్నాడు? అని ఆగ్రహం వ్యక్తంచేసాడు. అల్లాహ్ (త) తన పై ప్రమాణం చేస్తూ ''ఓ ప్రవక్తా! మేము ఈ తిరస్కారులను షైతానులను తీర్పుమైదానంలో చేరవేస్తాము వారు అవమానకరంగా తమ తలలు దించుకొని భయంతో మోకాళ్ల పై నిలబడి నరకాన్ని చూస్తూ ఉంటారు. అల్లాహ్ ఆదేశం! ''ప్రతి జాతి మోకాళ్ళ పై నిలబడి ఉండటం మీరు చూస్తారు (అల్ జాసియహ్ - 28)

''అల్లాహ్ (త) వారిని తన నీచాతినీచ సృష్టితాలయిన షైతానులతో పాటు చేర్చడం, కేవలం వారిని అవమాన పరచటానికే అని, వాళ్ళు షైతానులను అనుసరించినందుకు నాయకత్వం వహించిన వారినీ, అనుసరించిన వారినీ ఇద్దరిన్ని నరకంలో పడవేయటం జరుగుతుందని వ్యాఖ్యానకర్తలు పేర్కొన్నారు. (తైసీరుర్రహ్మాన్)

ఒక హదీసె ఖుదుసీలో ఇలా ఉంది, ''అల్లాహ్ (త) ఇలా ఆరోపిస్తాడు : ఆదమ్ కుమారుడు నన్ను తిరస్కరిస్తున్నాడు అయితే ఇది అతనికి తగదు ఆదమ్ కుమారుడు నన్ను హాని తలపెడుతున్నాడు. కాని ఇది అతనికి తగదు నాకు తిరస్కరించటం అంటే అల్లాహ్ నన్ను ఎంతమాత్రం మరల లేపడం జరుగుదు. మొదట నన్ను సృష్టంచినట్లు అయితే నాకు మొదట సృష్టించటం, రెండవ సారి సృష్టంచటం కంటే సులువు కాదు. (అంటే మొదటి సారి కష్టం కాని రెండవసారి ఏమాత్రం కష్టంకాదు.) మరియు నాకు హాని తలపెట్టటం అంటే నాకు సంతానం ఉందని భావిస్తున్నాడు. నేను ఒక్కడ్నే అక్కర లేని వాడను, అతనికి సంతానం లేదు, అతను ఇంకొకరికి సంతానం కాదు. (సహీబుఖారీ)

ఆతరువాత నరకం పై వంతెన ఏర్పాటు అవుతుందని తెలుపబడుతుంది. దాని పై నుండి ప్రతి ఒక్కరూ వెళ్ళటం జరుగుతుంది. విశ్వాసులు తమ కర్మల కనుగుణంగా వేగంగానో, ఆలస్యంగానో దాటు కుంటారు. కొందరు రెప్పపాటులో మరి కొందరు మెరుపువేగంగా, మరికొందరు గాలిలా, మరికొందరు పక్షుల్లా, గుర్రాల్లా, ఇతరవాహనాల్లా దాటుకుంటారు. మరి కొందరు నరకంలో పడిపోతారు. తరువాత వారిని సిఫారుసు ద్వారా నరకం నుండి తీయటం జరుగుతుంది. కాని అ విశ్వాసులు ఆవంతెనను దాట లేరు. అందరూ నరకంలో పడిపోతారు దీన్ని ఈ క్రింది హదీసు కూడా సమర్థిస్తుంది ''ఇందులో ఇలా ఉపదేశించ బడింది : ఎవరి ముగ్గురు పిల్లలు యుక్తవయస్సుకు చేరక ముందే చనిపోతే వారిని నరకాకం ముట్టదు అయితే దైవ వాగ్దానం నేరవేరడానికి మాత్రం వారు నరక వంతెనను దాటడం తప్పనిసరి అవుతుంది (అహ్సనుల్ బయాన్)

అవిశ్వాసాన్నీ విగ్రహారాధననూ అహంకారాన్నీ, అత్యాచారాల్నీ తమ కాలక్షేపంగా చేసుకున్న వారిని అల్లాహ్ వ్యవధినిస్తూ పొతాడని, వారిని వారి స్థితిలోనే వదలి వేస్తాడని వ్యవధి పూర్తవగానే వారిని పట్టుకుంటాడని, ప్రాపంచిక అనుగ్రహాలలోని మగ్నమయి ఉన్న అవిశ్వాసులకు తెలియ జేయమని అల్లాహ్ (త) తన ప్రవక్తను ఆదేశించాడు. విశ్వాసులద్వారా వారిని చంపుతాడు. లేదా విశ్వాసుల ద్వారా వారిని శిక్షిస్తాడు లేదా అదే స్థితిలో వారికి మరణం సంభవిస్తుంది ఇటువంటి వారి నివాసం తీర్పుదినం నాడు నరకం అవుతుంది. అప్పుడు వారికి తెలిసిపోతుంది ఎవరు నరకవాసులో ఎవరు స్వర్గవాసులో అని. రుజుమార్గాన్ని అవలంచించినవారి ముందు ఖుర్ ఆన్ వాక్యాలను పఠస్తే వారి విశ్వాసం వృద్ధిచెందుతుంది. సత్కార్యాల్లో మరీ కుతూహలంతో పాల్గొంటారు. ఆతరువాత ప్రవక్త (స) ను, విశ్వాసులను ఇలా ఓ దార్చటం జరిగింది. ''అవిశ్వాసుల ధన సంపదలు, సుఖాలు, తాత్కాలిక మైనవని, అసలైన ధన సంపదలు సత్కార్యాలని వాటికి బదులుగా అల్లాహ్ (త) స్వర్గం ప్రసాదిస్తాడని హితబోధ చేయబడింది. ఖబ్బాబ్ బిన్ అర్త్ ఇలా అంటున్నారు, నేను కమ్మరి పని చేసేవాడ్ని అల్ ఆస్ బిన్ వాయిల్ పై నాధనం అప్పుగా ఉంది. నేనుతన్ని అడిగాను దానికతను, దైవం సాక్షి నువ్వు ముహమ్మద్ (స) ని తిరస్కరించినంత వరకు నేను నీడబ్బులు ఇవ్వను. అని అన్నాడు అప్పుడు నేను దైవం సాక్షి, నీవు తిరిగి లేపబడే వరకు నేను ముహమ్మద్ (స) ను తిరస్కరించను. అని అన్నాను. దానికి అతను, ''నేను మళ్ళీ లేప బడిన తర్వాత నావద్దసంతానం ధనం ఉంటుంది అప్పుడు రా! నేను నీ డబ్బులు చెల్లిస్తాను'' అని అన్నాడు.

తీర్పు దినం నాడు అతని వద్ద ధనం, సంతానం ఉంటుందని అతనికే మన్నా అగోచరజ్ఞానం కలదా? లేక అతనికి ఎవరైనా వాగ్దానం ఇచ్చి ఉన్నా రా? ఎంత మాత్రం ఇలా జరుగలేదు మేమతని ప్రగల్భాలను, అసత్యాలను వ్రాస్తూ ఉన్నాము. తీర్పు దినం నాడు వీటి ద్వారా వాడి శిక్షను మరింత అధికం చేసి వేస్తాము. చావు ద్వారా వాడి ధనాన్నీ, సంతానాన్నీ, అంతా లాక్కుంటాము. తీర్పుదినం నాడు వాడు ఒంటరిగా మావద్దకు వస్తాడు.'' అని ఉపదేశించబడింది.

నరకవాసులు నరకంలో చావరు బ్రతకరు. అయితే అందులోకి కొందరిని వారి పాప కార్యాల వల్ల జరుగుతుంది. అగ్నివారిని కాల్చి బొగ్గలా మార్చి వేస్తుంది 'ఆతరువాత వారికి సిఫారసు లభిస్తుంది వారిని స్వర్గనదుల ఒడ్డున పడవేయటం జరుగుతుంది స్వర్గవాసులను, వారిపై నీళ్ళ పోయండి అని ఆదేశించబడుతుంది ఆవెంటనే వరదప్రాంతంలో మొక్కలు మొలిచినట్లుగా మారిపోతారు. ఇదివిన్న ఒకవ్యక్తి మీరు అడవిలో ఉండినట్లు అనిపిస్తుంది అని అన్నాడు.

విశ్వాసుల కొరకు స్వర్గం ఉంది తీర్పుదినంనాడు విశ్వాసస్థితిలో తన ప్రభువును కలుసుకున్నవారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు అందులో ఉన్నతమైన తరగతులు ఉన్నాయి. భద్రత గల బాల్కనీలు ఉన్నాయి. పరిశుభ్రమైన భవనాలు ఉన్నాయి. ప్రవక్త (స) ఇలా అన్నారు, ''స్వర్గంలో వంద తరగతులు ఉన్నాయి. ప్రతి రెండు తరగతుల మధ్య అయిదువందల సంవత్సరాల ప్రయాణ దూరం ఉంది. అన్నిటి కంటే ఉన్నతమైన తరగతి ఫిర్ దౌస్. ఎల్లప్పుడు కలకలలాడే స్వర్గంలో వారు ఉంటారు. ఇది వారి ప్రతిఫలం వీరు అపరిశుభ్రమైన కాలష్యం నుండి, విగ్రహారాధన నుండి, అవిశ్వాసం నుండి తమ మనసులను భద్రపరచుకున్నారు. అల్లాహ్‌నే ఆరాధించారు. ఆదేశాల్లో, ని షిద్ధాల్లో దైవప్రవక్తలను అనుసరించారు.

అల్లాహ్ (త) ఇస్రాయీలు సంతతికి చేసిన ఉపకారాలను తెలియజేస్తున్నాడు. మమ్మల్ని శత్రువుల నుండి రక్షించి మీకు కంటి చలువను ప్రసాదించాము. తెల్లవారుతూనే మీరు సముద్రం ఆవలి ఒడ్డున నిలబడి వారుమునిగి పోతున్న దృశ్యాన్ని చూసారు. వారిలో ఒక్కడు కూడా సజీవంగా మిగలలేదు. అల్లాహ్ ఆదేశం ''మేము ఫిర్ ఔన్ ప్రజలను మీరు చూస్తూ ఉండగా ముంచివేసాము. (అల్ బఖరహ్ - 50). మన్ వ సల్వాలను గురించి ఇంతకు ముందే సూరే బఖరహ్‌లో పేర్కొనడం జరిగింది.

మన్ అంటే ఒక రకమైన హల్వా ఇది ఆకాశం నుండి అవతరించేది అవి ఒక రకమైన పక్షుల్లా ఉండేది. ప్రతి ఒక్కరూ తనకు అవసరం మేరకు వినియోగించే వారు. ఇది వారికి అల్లాహ్ అనుగ్రహం వల్ల లభించేది అల్లాహ్ (త) వారిని, ''మేము ఇచ్చే ఆహారాన్ని తిని హద్దులు మీరి ప్రవర్తించకండి, నా ఆగ్రహానికి గురికాకండి ''అని హెచ్చరించాడు. ఆ తరువాత పశ్చాత్తాపం గురించి ప్రస్తావిస్తూ నిర్మలమైన మనస్సుతో పశ్చాత్తాపం చెందితే వాడు ఎంత పెద్ద పాపాత్ముడైనా వాడిని క్షమించి వేస్తాను, ఇస్రాయీలు ప్రజలు గోవు ఆరాధనకు పాల్పడి తరువాత పశ్చాత్తాపం చెందితే నేను వారిని క్షమించాను'' అని పేర్కొన్నాడు.

పశ్చాత్తాపం అంటే ఆపాపాన్ని వదలి వేయాలి అది ఎంతపెద్ద పాపకార్యం అయినా, నిర్మలమైన మనస్సుతో విశ్వసించాలి అవయవాలతో ఆదేశాల్ని పాలించాలి, పాపాల క్షమాపణపై ఎటువంటి అనుమానము ఉండరాదు రుజుమార్గం పై నడవాలి జీవితాంతం ఇస్లామ్‌ని అనుసరించాలి తప్పకుండా పుణ్యం లభిస్తుందని దృఢ నిశ్చయంతో ఉండాలి అల్లాహ్ ఆదేశం : ఆతరువాత విశ్వసించి నిలకడగా ఉండాలి సహనం, కరుణపట్ల పరస్పరం హితబోధ చేస్తూ ఉండాలి. (అల్ బలద్ - 17)

ఈసూరాలో ఈసా (అ) అల్లాహ్ దాసులని, తండ్రి లేకుండా జన్మించారన్ని నిరూపించబడింది అల్లాహ్ కు సంతానం ఉందనే విషయాన్ని ఖండించటం జరిగింది మరియు మూఢవిశ్వాసాలకు గురైన క్రైస్తవులు ఈసా (అ) ను అల్లాహ్ కు మారులని భావిస్తారు. ఇలా భావించడం మహానేరం అల్లాహ్ సంతాన గుణాలన్నిటికీ అతీతుడు ఇంకా సంతానం ఆయనకు తగదు ఈ అవిశ్వాసుల ద్వారా అల్లాహ్ గొప్పతనం, ఔన్నత్యం వల్ల భూమ్యాకాశాలు పగిలి పోవచ్చు. కొండలు పిండి అయిపోవచ్చు. ఎందుకంటే అందరూ అల్లాహ్ సృష్టితాలే ఆయన ఏకత్వం ఆధారంగా అన్నీ ఉనికిలోకి వచ్చాయి. అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారని అందరికీ తెలుసు ఆయనకు ఎవరూ సమానులు కారు. ఆయనకు తండ్రి గానీ, తల్లి గానీ, భార్యగానీ, సంతానంగానీ ఎవరూ లేరు. ఆయన ఒక్కడే ఆయన అక్కరలేనివాడు అల్లాహ్ భూమిని సృష్టించి అందులో అనేకరకాలవృ క్షాలు ఏర్పాటుచేసాడు అవి పువ్వులతో పళ్ళతొ నిండుగా ఊలేంవి. కాని పాపాత్ములు అల్లాహ్‌కు సాటి కల్పించసాగారు. భూమి కంపించింది చెట్లకు ముళ్ళు కాయటం మొదలయ్యాయి. (ఇబ్నె అబీ హాతిమ్)

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు, ''ప్రజలు కష్టాలు, ఆపదలు సహించి అల్లాహ్ కంటే అధికంగా సహనం వహించ లేరు. ఆయనకు సాటి కల్పిస్తారు. అయితే అల్లాహ్ మాత్రం ప్రజలను క్షేమంగా ఉంచుతాడు వారి కష్టాలను దూరం చేస్తాడు. వారికి ఆహారం ప్రసాదిస్తాడు సృష్టితాలన్నీ అల్లాహ్‌కు దాసులే జ్ఞానమంతా అల్లాహ్ అధీనంలో ఉన్నది. మానవుల్లోని స్త్రీ పురుషులందరూ అల్లాహ్ దృష్టిలో ఉన్నారు. తీర్పు దినంనాడు ప్రతి ఒక్కరూ ఒంటరిగా వస్తారు ఆనాడు ఎవరూ ఎవరికీ సహాయం చేయలేరు, ఇంకా ఎవరికీ రవ్వంత అన్యాయం కూడా జరుగదు.

ప్రవక్త (స) ను ఉద్దేశించి ఇలా ఆదేశించబడింది! ''మేము నీకు ఇచ్చిన అరబీ ఖుర్ ఆన్ గ్రంథం ద్వారా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించే వారికి శుభవార్త తెలియజెయ్యండి మరియు తిరస్కారులను హెచ్చరించండి'' సత్యాన్ని వదలి అసత్యాన్ని అనుసరిస్తున్న వారు మంచి వారు కారు, వివాద ప్రియులు వారి హృదయాలు మూసుకొని ఉన్నాయి, చెవిటివారు, దారి తప్పిన వారు, అత్యాచారులు అంటే ఖురైషులు అని అర్థం. వీరికంటే ముందు అల్లాహ్ వాక్యాలను, ఆయన ప్రవక్తలను తిరస్కరించిన వారిని మేము నాశనం చేసివేసాము.

## సూరె తాహా పరిచయం

ఉమర్ (ర) పఠించి ఇస్లామ్ స్వీకరించిన సూరా ఇది సంఘటన ఇలా ఉంది. ఒకరోజు ఉమర్ ఫారూఖ్ (ర) ప్రవక్త (స) ను హత్య చేయటానికి బయలు దేరారు. దారిలో ఒక వ్యక్తి ఆయనకు కలిసి, ''ముందు నీ ఇంటిని చక్కదిద్దుకో, మీసోదరి, మీ బావగారూ ఇస్లాం స్వీకరించారు.'' అని అన్నాడు. ఇది విని ఉమర్ (ర) తిన్నగా తన చెల్లెలి ఇంటికి చేరుకున్నారు. అక్కడ ఆయన చెల్లెలు ఫాతిమా, బావ సయీద్ కూర్చొని ఖబ్బాబ్ బిన్ అర్త్ వద్ద ఖుర్‌ఆన్ నేర్చుకుంటున్నారు. ఉమర్ రాగానే ఆమె చెల్లెలు ఖుర్ ఆన్ పలకలను దాచి వేసారు అయితే ఉమర్ ఆమె చదవడంవిని ఉన్నారు. ఉమర్ ముందు మాట్లాడి తరువాత తన బావపై దాడి చేసి కొట్టసాగారు. చెల్లెలు తప్పించాలని చూస్తే ఆమెనూ కొట్టారు చివరికి అతని తల నుండి రక్తం కారసాగింది ఇక భరించ లేక చెల్లెలు, బావ ఇద్దరూ కలసి, ''అవును మేమిద్దరం ఇస్లాం స్వీకరించాము నీవు ఏమి చేసుకుంటావో చేసుకో'' అని అన్నారు. చెల్లెలిరక్తాన్ని చూచి ఉమర్ (ర) సిగ్గుపడ్డారు. ఇంకా, ''మంచిది, మీరు పఠిస్తూ ఉన్నదాన్ని నాకు చూపించండి ''అని అన్నారు. ఆ తరువాత ఉమర్ స్నానం చేసారు సూరే తాహా పఠించసాగారు. సంతోషం

పట్టలేక ఎంత గొప్ప గ్రంథం ఎంతమంచి గ్రంథం అని కేకలు వేయగా ఇది విన్న వెంటనే ఉమర్ శబ్దం విని దాక్కున్న ఖబ్బాబ్ బిన్ అర్త్ ముందుకు వచ్చారు. ఇంకా, ''దైవంసాక్షి అల్లాహ్ (త) మీకు ఇస్లాం సేవ చేసే భాగ్యం ప్రసాదిస్తాడని'' నాకు నమ్మకం ఉందనీ నిన్ననే నేను ప్రవక్త (స) ను ''ఓ అల్లాహ్! అబూజహల్ లేదా ఉమర్‌లో ఏ ఒక్కరి నైనా ఇస్లామ్‌కు సహాయకులుగా చేయి'' అని ప్రార్థించటం నేను విన్నాను. ఓ ఉమర్! ప్రవక్త (స) ప్రార్థన నీ గురించి స్వీకరించబడింది. ఓ ఉమర్! అల్లాహ్ వైపు నడు'' అని అన్నారు. వెంటనే ఉమర్ (ర) ఖబ్బాబ్ బిన్ అర్త్ వెంట ప్రవక్త (స) సన్నిధిలో హాజరై ఇస్లాం స్వీకరించారు.?

ఈసూరా ఖుర్‌ఆన్ మార్గదర్శక గ్రంథం అనే అంశం పై ఉంది ఇది అన్నీ విధాలా ఉత్తమ గ్రంథం అని, దీనివంటి గొప్ప గ్రంథం ప్రపంచంలో మరేదీ లేదని పేర్కొన బడింది అవిశ్వాసి అయినా, విగ్ర హారాధకుడు అయినా, మార్గం తప్పిన వారెవరికైనా సరే, సన్మార్గంపై నడిచే కోరిక ఉంటే, వారు ఖుర్ అన్‌ను పఠించాలి వెంటనే వారికి సన్మార్గం లభిస్తుంది. ఉమర్ (ర) ఖుర్‌ఆన్‌ను చదివిన వెంటనే ప్రభావితులయ్యారు. ఇస్లాం పరిధిలోనికి ప్రవేశించారు. అల్లాహ్ ఆదేశం: ''ఓ ముహమ్మద్ (స) మేము ఈ ఖుర్ ఆన్ ను నీ పై అవతరింప జేసింది నిన్ను కష్టానికి గురి చెయ్యటానికి మాత్రం కాదు. ఇది భయపడే ప్రతివ్యక్తికీ ఒక జ్ఞాపిక బాటసారులు తమ దారిని వెతుకుతుంటారు వారికి సన్మార్గం చూపెట్ట బడింది.

---

**అనువాదం 1 - 40**

అపార కారుణ్యమూర్తి, అనంత కృపాశీలి అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

1. తాహా...... 2. నిన్ను కష్టానికి గురి చేయటానికి మాత్రం ఈ ఖుర్‌ఆన్ ను నీపై అవతరింపజేయలేదు. 3. ఇది భయపడే ప్రతివ్యక్తికీ ఒక జ్ఞాపిక మాత్రమే. 4. భూమినీ, ఎత్తైన ఆకాశాలనూ సృష్టించిన వాని తరపు నుండి ఇది అవతరింపజేయబడింది. 5. ఆ కరుణామయుడు సింహాసనం పై ఆసీనుడై ఉన్నాడు. 6. ఆకాశాలలో, భూమిలో మరియు భూమ్యాకాశాలమధ్య, నేల క్రింద ఉన్నవాటి నన్నింటికీ ఆయన యజమాని. 7. నీవు బిగ్గరగా మాట్లాడినప్పటికీ, ఆయన రహస్యాన్నే కాదు దానికంటే అతిరహస్యమైన మాటను సైతం ఎరుగును. 8. అల్లాహ్, ఆయన తప్ప మరో ఆరాధ్యుడైవడూ లేడు. ఆయనకు ఉత్తమమైన నామములు గలవు. 9. నీకేమైనా మూసా వృత్తాంతం అందిందా? 10. అతను ఒక మంటను చూచి తన ఇంటి వారితో ఇలా అన్నాడు, ''కాస్త ఆగండి, నేను ఒక మంటను చూచాను. బహుశా మీకోసం కొంత నిప్పును తీసుకువస్తాను లేదా ఆ మంటవద్ద నాకేదైనా మార్గం లభిస్తుంది''. 11. అక్కడకు రాగానే ఇలా పిలువబడింది. '' ఓ మూసా!'' 12. నిస్సందేహంగా నేనే నీ ప్రభువును. చెప్పులు విడిచి పెట్టు. నీవు పవిత్రమైన తువా లోయలో ఉన్నావు. 13. నేను నిన్ను ఎన్ను కున్నాను.


سُورَةُ طٰهٰ مَكِّيَّةٌ (٢٠) (٤٥)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

طٰهٰ ۝ مَآ اَنْزَلْنَا عَلَيْكَ الْقُرْاٰنَ لِتَشْقٰٓى ۝ اِلَّا تَذْكِرَةً
لِّمَنْ يَّخْشٰى ۝ تَنْزِيْلًا مِّمَّنْ خَلَقَ الْاَرْضَ وَالسَّمٰوٰتِ
الْعُلٰى ۝ اَلرَّحْمٰنُ عَلَى الْعَرْشِ اسْتَوٰى ۝ لَهٗ مَا فِى السَّمٰوٰتِ
وَمَا فِى الْاَرْضِ وَمَا بَيْنَهُمَا وَمَا تَحْتَ الثَّرٰى ۝ وَاِنْ
تَجْهَرْ بِالْقَوْلِ فَاِنَّهٗ يَعْلَمُ السِّرَّ وَاَخْفٰى ۝ اَللّٰهُ لَآ اِلٰهَ
اِلَّا هُوَ ۭ لَهُ الْاَسْمَآءُ الْحُسْنٰى ۝ وَهَلْ اَتٰىكَ حَدِيْثُ مُوْسٰى ۝
اِذْ رَاٰ نَارًا فَقَالَ لِاَهْلِهِ امْكُثُوْٓا اِنِّىْٓ اٰنَسْتُ نَارًا
لَّعَلِّىْٓ اٰتِيْكُمْ مِّنْهَا بِقَبَسٍ اَوْ اَجِدُ عَلَى النَّارِ هُدًى ۝
فَلَمَّآ اَتٰىهَا نُوْدِيَ يٰمُوْسٰى ۝ اِنِّىْٓ اَنَا رَبُّكَ فَاخْلَعْ
نَعْلَيْكَ ۚ اِنَّكَ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ۝ وَاَنَا اخْتَرْتُكَ

فَاسْتَمِعْ لِمَا يُوحَىٰ ﴿١٣﴾ إِنَّنِي أَنَا اللَّهُ لَا إِلَٰهَ إِلَّا أَنَا
فَاعْبُدْنِي وَأَقِمِ الصَّلَاةَ لِذِكْرِي ﴿١٤﴾ إِنَّ السَّاعَةَ آتِيَةٌ
أَكَادُ أُخْفِيهَا لِتُجْزَىٰ كُلُّ نَفْسٍ بِمَا تَسْعَىٰ ﴿١٥﴾ فَلَا
يَصُدَّنَّكَ عَنْهَا مَنْ لَا يُؤْمِنُ بِهَا وَاتَّبَعَ هَوَاهُ فَتَرْدَىٰ ﴿١٦﴾
وَمَا تِلْكَ بِيَمِينِكَ يَا مُوسَىٰ ﴿١٧﴾ قَالَ هِيَ عَصَايَ أَتَوَكَّأُ
عَلَيْهَا وَأَهُشُّ بِهَا عَلَىٰ غَنَمِي وَلِيَ فِيهَا مَآرِبُ
أُخْرَىٰ ﴿١٨﴾ قَالَ أَلْقِهَا يَا مُوسَىٰ ﴿١٩﴾ فَأَلْقَاهَا فَإِذَا هِيَ حَيَّةٌ
تَسْعَىٰ ﴿٢٠﴾ قَالَ خُذْهَا وَلَا تَخَفْ سَنُعِيدُهَا سِيرَتَهَا
الْأُولَىٰ ﴿٢١﴾ وَاضْمُمْ يَدَكَ إِلَىٰ جَنَاحِكَ تَخْرُجْ بَيْضَاءَ مِنْ
غَيْرِ سُوءٍ آيَةً أُخْرَىٰ ﴿٢٢﴾ لِنُرِيَكَ مِنْ آيَاتِنَا الْكُبْرَى ﴿٢٣﴾
اذْهَبْ إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ﴿٢٤﴾ قَالَ رَبِّ اشْرَحْ لِي
صَدْرِي ﴿٢٥﴾ وَيَسِّرْ لِي أَمْرِي ﴿٢٦﴾ وَاحْلُلْ عُقْدَةً مِنْ لِسَانِي ﴿٢٧﴾
يَفْقَهُوا قَوْلِي ﴿٢٨﴾ وَاجْعَلْ لِي وَزِيرًا مِنْ أَهْلِي ﴿٢٩﴾
هَارُونَ أَخِي ﴿٣٠﴾ اشْدُدْ بِهِ أَزْرِي ﴿٣١﴾ وَأَشْرِكْهُ فِي
أَمْرِي ﴿٣٢﴾ كَيْ نُسَبِّحَكَ كَثِيرًا ﴿٣٣﴾ وَنَذْكُرَكَ كَثِيرًا ﴿٣٤﴾ إِنَّكَ
كُنْتَ بِنَا بَصِيرًا ﴿٣٥﴾ قَالَ قَدْ أُوتِيتَ سُؤْلَكَ يَا مُوسَىٰ ﴿٣٦﴾
وَلَقَدْ مَنَنَّا عَلَيْكَ مَرَّةً أُخْرَىٰ ﴿٣٧﴾ إِذْ أَوْحَيْنَا إِلَىٰ أُمِّكَ
مَا يُوحَىٰ ﴿٣٨﴾ أَنِ اقْذِفِيهِ فِي التَّابُوتِ فَاقْذِفِيهِ فِي
الْيَمِّ فَلْيُلْقِهِ الْيَمُّ بِالسَّاحِلِ يَأْخُذْهُ عَدُوٌّ لِي وَ
عَدُوٌّ لَهُ وَأَلْقَيْتُ عَلَيْكَ مَحَبَّةً مِنِّي ۚ وَلِتُصْنَعَ عَلَىٰ
عَيْنِي ﴿٣٩﴾ إِذْ تَمْشِي أُخْتُكَ فَتَقُولُ هَلْ أَدُلُّكُمْ عَلَىٰ مَنْ
يَكْفُلُهُ فَرَجَعْنَاكَ إِلَىٰ أُمِّكَ كَيْ تَقَرَّ عَيْنُهَا وَلَا
تَحْزَنَ ۚ وَقَتَلْتَ نَفْسًا فَنَجَّيْنَاكَ مِنَ الْغَمِّ وَفَتَنَّاكَ
فُتُونًا ۚ فَلَبِثْتَ سِنِينَ فِي أَهْلِ مَدْيَنَ ۚ ثُمَّ جِئْتَ
عَلَىٰ قَدَرٍ يَا مُوسَىٰ ﴿٤٠﴾

దైవవాణిని శ్రద్ధగావిను. 14. నిస్సందేహంగా నేనే అల్లాహ్‌ను నా తప్ప మరోక ఆరాధ్యుడు లేడు. కనుక నన్నే ఆరాధించు. నా జ్ఞాపకార్థం నమాజును స్థాపించు. 15. ప్రళయం తప్పని సరిగా రానున్నది. నేను దాన్ని రహ్యంగా ఉంచాను. ప్రతివ్యక్తికీ తన కృషికి తగిన ప్రతిఫలం ఇవ్వ బడేందుకు. 16. దానిని విశ్వసించని, తన మనోకాంక్షలకు, దాసుదైన వ్యక్తి నిన్ను ఆ సమయచితన నుండి మరల్చ కూడదు. అలా జరిగితే నీవువినాశానికి గురవుతావు. 17. ఓ మూసా! నీ కుడి చేతిలో ఉన్నది ఏమిటి ?'' 18. మూసా ఇలా అన్నాడు ''ఇది నా కర్ర దీని సహాయంతో నడుస్తాను. ఇంకా దానితో నా మేకల కోసం ఆకులు రాలుస్తాను ఇంకా నాకోసం అందులో మరెన్నో లాభాలు ఉన్నాయి. 19. ఇలా ఆదేశించాడు ''మూసా! దాన్ని విసరివెయ్యి'' 20. మూసా విసరివేసాడు అది అకస్మాత్తుగా ప్రాకుతున్న ఒక పాముగా మారిపోయింది. 21. ''దాన్ని పట్టుకో, భయపడకు మేము దాన్ని మళ్ళీ దాని మొదటి స్థితికి చేర్చి వేస్తాము'' అని ఆదేశించబడింది. 22. నీచేతిని నీ చంకలో పెట్టి నొక్కు ఎటువంటి బాధ లేకుండా, రెండో సూచనగా అది మెరుస్తూ బయటకు వస్తుంది. 23. ఇదంతా మేము నీకు మా పెద్ద సూచనలను చూపడానికి. 24. నీవు ఫిర్‌ఔనువద్దకు వెళ్ళు వాడు మొండి ఉల్లంఘనకు పాల్పడ్డాడు. 25. మూసా ఇలా విన్నవించుకున్నాడు, ''నాప్రభూ! నాహృదయాన్ని వికసింప జేయి. 26. నా కార్యాన్ని నా కొరకు సులభం చేయి. 27. ఇంకా నా నాలుక ముడిని విప్పు. 28. ప్రజలు నామాటలు గ్రహించటానికి. 29. ఇంకా నా కుటుంబం నుండే నా కొరకు ఒక సహాయకుడిని నియమించు. 30. నా సోదరుడు హారూన్‌ను. 31. అతని ద్వారా నా చేతులకు దృఢత్వాన్ని ప్రసాదించు. 32. నా కార్యంలో అతన్ని నాకు సహాయ కారిగా చెయ్యి. 33. తద్వారా అధికంగా నీ పరిశుద్ధతనుస్మరించటానికి. 34. నిన్ను అధికంగా ప్రార్థించటానికి 35. నీవు ఎల్లప్పుడూ మా స్థితిని కనిపెట్టే ఉన్నావు.'' 36. ఇలా ఆదేశించాడు., ఓమూసా! నీవు కోరిందే ఇవ్వబడింది. 37. మేము నీకు మరొకసారి ఉపకారం చేసాము. 38. మేము నీ తల్లికి సూచించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకో, అది వహీద్వారా ఇవ్వబడే సూచన. 39. ఈ పసివాడ్ని పెట్టెలో

పెట్టి, ఆ పెట్టెను నదిలో వదలి వెయ్యి. నది దానిని బడ్డుకు చేరుస్తుంది నాకూ ఈ బాలునికీ శత్రువు అయిన వాడు దాన్ని పట్టుకు వెళతాడు'' నేను నా తరుపునుండి నీ పై ప్రేమను కురిపించాను. నా పర్యవేక్షణలో నీవు సంరక్షించబడే ఏర్పాటు చేసాను. 40. నీ సోదరి అనుసరిస్తూ అక్కడకు వెళ్ళి ''ఈ పసివాడ్ని చక్కగా సంరక్షించే స్త్రీని గురించి మీకు తెలుపనా''? అని అంటుంది మేము మళ్ళీ నిన్ను నీ తల్లి వద్దకే చేర్చాము. ఆమె కళ్ళు శాంతించేందుకు, ఆమె దుఖించకుండా ఉండేందుకు. నీవు ఒక వ్యక్తిని హత్య చేసావు. మేము ఆచిచ్చు నుండి నిన్ను రక్షించాము. ఆతరువాత నిన్ను అనేక విధాలుగా పరీక్షించాము. నీవు మద్‌యన్‌లో అనేక సంవత్సరాలు ఉన్నావు మూసా! ఇప్పుడు నీవు సరైన సమయానికి వచ్చి ఉన్నావు.

---

**1-40 వాక్యాల వ్యాఖ్యానం :-**

1- ప్రవక్త (స) పై ఖుర్‌ఆన్ అవతరించిన తరువాత, ప్రవక్త (స) మరియు అనుచరులు దాని ఆదేశాలను అనుసరించ సాగారు. అది చూచి ఖురైష్ అవిశ్వాసులు ''ఖుర్ ఆన్ వీరి కొరకు ఒక గండంగా మారింది, అనవసరంగా వీరు కష్టాల్లో చిక్కుకున్నారు. ''అని హేళన చేయ సాగారు. ఆసమయంలో ఈ వాక్యం అవతరించింది మేము నీపై ఖుర్‌ఆన్‌ను అవతరింపజేసింది నిన్ను కష్టపెట్టటానికి కాదు అది అదృష్టం పొందే సాధనం, పుణ్యాలు తెచ్చిపెట్టే సత్కార్యాలనిధి. ఇందులో దైవ జ్ఞానం ఉంది అల్లాహ్ ఈజ్ఞానాన్ని ప్రసాదించినవాడు సమస్తము పొందుతాడు. అల్లాహ్ ఎవరికైనా మంచి చేయాలను కుంటే వారికి ధర్మజ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. భూమ్యాకాశాలలో ఉన్నది, వాటి మధ్య ఉన్నది, అన్నీ అల్లాహ్‌కు చెందినవే అందరూ అల్లాహ్ అధీనంలోనే ఉన్నారు. అల్లాహ్ అనుమతి లేకుండా ఏ వస్తువూ ఆగదు, చలించదు.

16 - మీరు బిగ్గరగా అల్లాహ్ ను ప్రార్థిస్తున్నారనీ, జపిస్తున్నారనీ, స్తుతిస్తున్నారనీ, అయితే అల్లాహ్ ఇవేవీ అక్కరలేని వాడు అయన రహస్యాలు, పరమ రహస్యాలు కూడా తెలిసినవాడు వీటిని మానవుడు తెలుసుకోలేడు. వాటిని కేవలం అల్లాహ్ మాత్రమే ఎరిగినవాడు'' అని హితబోధ చేయబడింది. ఈ వాక్యం ద్వారా బిగ్గరగా స్తుతించరాదని వారించబడిందని షౌకానీ పేర్కొన్నారు మరోచోట అల్లాహ్ ఆదేశం,'' మీరు మీప్రభువును మనసులో వినయ విధేయతలతో, భయపడుతూ స్తుతించండి. (అల్ ఆరాఫ్ - 25) (తైసీరు రహ్మాన్)

ఆతరువాత మూసా వృత్తాంతం పేర్కొనబడింది. మూసా మద్‌యన్ నుండి సతీసమేతంగా తన తల్లిగారి వద్దకు బయలు దేరారు దట్టమైన చీకట్లు, దారి తెలియదు కొందరు వ్యాఖ్యానకర్తల ప్రకారం భార్య ప్రసవసమయం దగ్గర పడింది ఆమెకు వేడి కావలసివచ్చింది దూరం నుండి అతనికి అగ్నిజ్వాలలు పైకెగసి పడుతున్నట్లు కనిపించాయి తన ఇంటి వారితో, మీరు ఇక్కడే ఉండండి నేను నిప్పు తీసుకువస్తాను లేదా కనీసం, మార్గం ఏదో తెలిసిపోతుంది అని అన్నాడు మూసా ఆ మండుతున్న చెట్టువద్దకు వెళ్ళగానే శబ్దం వినిపించింది.

(అహ్‌సనుల్ బయాన్)

మూసా అక్కడకు వెళ్ళగానే అక్కడి పరిస్థితే వేరుగా ఉంది ఆ చెట్టు కాంతితో వెలిగి పోతుంది. అక్కడి నుండి ఇలా విని పించింది, ''ఓ మూసానేను నీ ప్రభువును, నీతో మాట్లాడు తున్నాను నీవు ఇప్పుడు పవిత్రమైన తువా లోయలో ఉన్నావు. నీ ప్రభువు పట్ల వినయ విధేయతలను దృష్టిలో ఉంచుకొని చెప్పులు తొలగించుండి ''అంటే అక్కడి శుభాలు నీ శరీరంలో ప్రవేశించడానికి చెప్పులు తీసివేయి ప్రజల్లో నుండి నిన్ను నేను ఎన్నుకున్నాను నీకు నా దైవదౌత్యం ప్రసాదించాను ఇప్పుడు నీపై దైవవాణి అవతరించబోతుంది దాన్ని శ్రద్ధగా విను దాని బాధ్యతలు నిర్వర్తించటానికి సిద్ధంఅవు. నేను అల్లాహ్‌ను. నాతప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులుకారు. అందువల్ల కేవలం నన్నే ఆరాధించండి నన్ను గుర్తుంచడానికి నమాజ్‌ను ఆచరించండి.

అందువల్లే నమాజ్ చదవని వారు, అల్లాహ్‌కు గుర్తు చేయని వారుగా ఇంకా దానికి వ్యతిరేకిగా పరిగణించబడతారు. అని వ్యాఖ్యానకర్తలు పేర్కొన్నారు. తీర్పుదినం సంభవించటం తథ్యం. అందులో ఎలాంటి సందేహమూ లేదు. అయితే అల్లాహ్ దాని నిర్ణీత సమయాన్ని మానవుల మరియు జిన్నాతుల నుండి గోప్యంగా ఉంచాడు. దాన్ని గురించి ప్రస్తావించకుండా ఉండేవాడు అది అకస్మాత్తుగా సంభవించేది. కాని విశ్వాసులను కరుణిస్తూ సత్కార్యాల పట్ల ప్రోత్సహించటానికి, అవిశ్వాసులు ఎటువంటి సాకులు వెదకకుండా ఉండటానికి సంక్షిప్తంగా పేర్కొన్నాడు ఆనాడు అల్లాహ్ (త) మానవులందరికీ వారి సత్కార్యాలకు, పాప కార్యాలకు తగిన ప్రతి ఫలం చెల్లిస్తాడు. ఆనాటి పట్టు నుండి తప్పించు కోవటానికి అల్లాహ్‌ను ఆరాధించటం, నమాజును స్థాపించటం తప్పనిసరి అయింది.

అల్లాహ్ (త) మూసాను ప్రళయ తిరస్కారులు, తమ మనో కాంక్షలను అనుసరించే వారు నిన్ను ప్రళయ విశ్వాసం నుండి నిరోధించగలరని హెచ్చరించాడు అంటే ఇలాంటి వారిని అనుసరించకండని హెచ్చరించబడింది. వీరు ప్రాపంచిక సుఖాలు పొందడంలో నిమగ్నమై, దైవ ప్రీతిని బొత్తిగా మరిచిపోయారు.

ఇక్కడ మూసాకు ఇవ్వబడిన మహిమలను గురించి పేర్కొనడం జరిగింది అతని చేతిలో ఉన్నది ఎండి పోయిన కర్రే కాని దాన్ని అల్లాహ్ చలనం గల పాములా మార్చివేసాడు. దీన్ని ఫిర్ ఔన్ మరియు వాడి అనుచరుల ముందు ప్రదర్శించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

నీచేతిలో ఉన్న కర్రను నేల పై విసిరివేయమని అల్లాహ్ మూసా (అ) ను ఆదేశించాడు. విసరియగానే అది పాముగా మారి పరిగెత్తసాగింది. అల్లాహ్ ఆదేశం, ''ఏదీ, నీవు కొంచెం నీచేతి కర్రను విసరివెయ్యి.'' ఆచేతికర్ర పాముగా మారి కదలాడుతూ ఉండటం చూడగానే, మూసా వెన్ను చూపి పారిపోయాడు, తిరిగి వెనుకకు ఏమాత్రం చూడలేదు. ''మూసా! భయపడకు, నా సన్నిధిలో ప్రవక్తలు భయపడరు. (అన్నమ్ల్-10).

23-మరో మహిమగా తన చేతిని చంకలో పెట్టి తీస్తే మెరిసేది. ఈ రెండు మూసా (అ) కు ఇవ్వబడిన మహిమలు ఆతరువాత మూసాకు ''నీవు ఎక్కడి నుండి పారి పొయివచ్చావో అక్కడి రాజు ఫిర్ ఔన్ వద్దకు వెళ్ళమని వాడికి ఏకత్వాన్ని బోధించమని, ఇస్రాయీలు ప్రజలపట్ల గౌరవంగా ప్రవర్తించ మని, వారినీ హింసించవద్దని ఆదేశించడం జరిగింది. ఫిర్ ఔన్ ప్రాపంచిక వ్యామో హంలో పడి తన ప్రభువును మరచి పోయాడు నా సందేశం తీసుకొని శాంతి భద్రతలతో వాడి వద్దకు వెళ్ళండి. మీరు ఎక్కడున్నా నాదృష్టిలో ఉంటారు మీవెంట నేను న్నాను నేను మీకు వాడిని జయించే ఆయుధాలు ఇచ్చాను 'ఫిర్ ఔన్ నన్ను ధిక్కరిస్తున్నాడు నా గౌరవం సాక్షి ఒక నిర్ణీతదినం నిర్ణీయించి ఉండక పోతే నేనెప్పుడో వాడిని అంతం చేసే వాడిని'' అని ఆదేశించడం జరిగింది.

మూసా (అ) ప్రభువును ''ఈ బాధ్యత కొరకు నాకు మనోధైర్యాన్ని సాదించు ''ఎందుకంటే ఇది చాలా గొప్ప బాధ్యత అంతే కాక అందరికంటే క్రూరుడైన చక్రవర్తి వద్దకు పంపబడుతున్నాను. అని ప్రార్థించాడు.

మూసా బాల్యం ఫిర్ ఔన్ భవనంలోనే గడిచింది. ఆ తరువాత మూసా ఒక వ్యక్తిని అనుకోక్కుండా చంపివేసాడు. భయపడి పారిపోయాడు పది, 32 సంవత్సరాలు గడిచి పొయాయి. ఇటు అల్లాహ్ ఆదేశం ఏమనగా అతనివద్దకు వెళ్ళు, అతనికి ఏకత్వాన్ని బోధించు, ఇది మహాకఠినమైన పనే.

ఓ ప్రభూ! నా హృదయాన్ని వికసింపజేయి. నీవు సహాయం చేయనంతవరకు నేను ఏ పనీ చేయలేను. వారు నా సందేశాన్ని సరిగా అర్థంచేసుకోవటానికి నా నోటి మూడిని విప్పివేయి. బాల్యంలో మూసా (అ) నుపరీక్షించడానికి ఫిర్ఔన్ అతని ముందు ఖర్జూరాలనూ, నిప్పునూ ఉంచాడు. మూసా (అ) ఒక నిప్పు గడ్డను తీసుకొని నోట్లో వేసుకున్నార్ను నోరు కాలిపోయింది, దాని వల్ల కొంత నత్తిగా మాట్లాడేవారు.

ఈ వాక్యాల్లో మీ ప్రార్థన అంగీకరించబడిందని మూసాకు శుభవార్త ఇవ్వబడింది. అల్లాహ్ వెనుకటి అనుగ్రహాలన్నింటినీ మూసాకు గుర్తు చేసాడు. అనేక కష్టాల నుంచి నిన్ను గట్టెక్కించి నీకు ప్రవక్త పదవి ప్రసాదించామని పేర్కొన్నాడు. అల్లాహ్ (త) ఆదేశం ప్రకారం అతని తల్లి మూసా (అ) ను ఒక పెట్టెలో పెట్టి నదిలో విడిచింది అయితే అల్లాహ్ (త) నీబిడ్డను తిరిగి నీవద్దకు చేరుస్తామని అతడిని సందేశ హరుడుగా చేస్తామని. అభయమిచ్చాడు. మూసా (అ) ఫిర్ఔన్ ఇంట్లోనే సంరక్షించబడ్డాడు. పెరిగి పెద్దవాడయ్యాడు. ఒక రోజు ఇద్దరు వ్యక్తుల్ని వాదులాడుతుండగా చూసి హింసిస్తున్నవాడిని లాగి కొట్టాడు. వాడు వెంటనే చని పోయాడు షైతాన్ తన ద్వారా పాపకార్యం చేయించాడనీ, వాడే మార్గ భ్రష్టతకు గురి చేసే బద్ధశత్రువని గ్రహించి వెంటనే అల్లాహ్‌ను ప్రార్థించారు. (అల్‌ఖసస్ - 16)

ఈ సంఘటన జరిగిన మూసా (అ) నాడు పశ్చాత్తాపపడుతూ అటు ఇటు తిరుగుతూ ఉన్నారు. ఫిర్ఔన్‌కు ఈ వార్త అందింది. కాని హంతకుడు ఎవరో తెలియలేదు. అయితే మూసా చంపినట్లు ఖిబ్తీయునికి తెలిసి వాడు వెళ్ళి ఫిర్ ఔన్‌కు తెలియజేసాడు. మూసాను బంధించి చంపమని ఫిర్ఔన్ ఆదేశించాడు. సిపాయిలు మూసాను అని చోట్లా వెదికారు. కాని జాడ కనబడలేదు. అంతకు ముందే మూసా (అ) మద్ యన్ వైపు పారిపోయారు.

---

وَاصْطَنَعْتُكَ لِنَفْسِي ۚ اذْهَبْ
أَنتَ وَأَخُوكَ بِآيَاتِي وَلَا تَنِيَا فِي ذِكْرِي ۚ اذْهَبَا
إِلَىٰ فِرْعَوْنَ إِنَّهُ طَغَىٰ ۚ فَقُولَا لَهُ قَوْلًا لَّيِّنًا لَّعَلَّهُ
يَتَذَكَّرُ أَوْ يَخْشَىٰ ۚ قَالَا رَبَّنَا إِنَّنَا نَخَافُ أَن يَفْرُطَ
عَلَيْنَا أَوْ أَن يَطْغَىٰ ۚ قَالَ لَا تَخَافَا ۖ إِنَّنِي مَعَكُمَا
أَسْمَعُ وَأَرَىٰ ۚ فَأْتِيَاهُ فَقُولَا إِنَّا رَسُولَا رَبِّكَ فَأَرْسِلْ
مَعَنَا بَنِي إِسْرَائِيلَ وَلَا تُعَذِّبْهُمْ ۖ قَدْ جِئْنَاكَ بِآيَةٍ
مِّن رَّبِّكَ ۖ وَالسَّلَامُ عَلَىٰ مَنِ اتَّبَعَ الْهُدَىٰ ۚ إِنَّا قَدْ
أُوحِيَ إِلَيْنَا أَنَّ الْعَذَابَ عَلَىٰ مَن كَذَّبَ وَتَوَلَّىٰ ۚ قَالَ
فَمَن رَّبُّكُمَا يَا مُوسَىٰ ۚ قَالَ رَبُّنَا الَّذِي أَعْطَىٰ كُلَّ شَيْءٍ
خَلْقَهُ ثُمَّ هَدَىٰ ۚ قَالَ فَمَا بَالُ الْقُرُونِ الْأُولَىٰ
قَالَ عِلْمُهَا عِندَ رَبِّي فِي كِتَابٍ ۖ لَّا يَضِلُّ رَبِّي وَلَا يَنسَى

**అనువాదం 41 – 76**

41. నేను నిన్ను నా కొరకు తీర్చిదిద్దాను. 42. నీవూ, నీ సోదరుడూ, నా ఆదేశాలతో వెళ్ళండి. చూడండి, మీరు నన్ను జపించే విషయంలో అశ్రద్ధ చెయ్యకండి. 43. మీరిద్దరూ కలసి ఫిర్ ఔన్ వద్దకు వెళ్ళండి. అతడు అహంకారంగా ప్రవర్తించాడు. 44. వాడితో మంచిగా మాట్లాడండి, బహుసా అతడు హితబోధ స్వీకరించనూ వచ్చు, లేదా భయపడనూవచ్చు. 45. వారిద్దరూ ఇలా మనవి చేసుకున్నారు, ''మాప్రభూ! అతడు మాపై దౌర్జన్యంగా ప్రవర్తిస్తాడేమో లేదా మాపట్ల అహంకారంగా మిరుచుకు పడతాడేమో అని మేము భయపడు తున్నాము'' 46. ఇలా ఆదేశించాడు, ''భయపడకండి, నేను మీ వెంట ఉంటాను. అంతా వింటూ, చూస్తూ ఉంటాను. 47. అతని వద్దకు వెళ్ళి ఇలా అనండి, మేము నీప్రభువు ప్రవక్తలము. ఇస్రాయీల్ జాతివారిని మాతో రావటానికి అనుమతి ఇవ్వు, వారిని హింసించకు, మేము నీవద్దకు నీప్రభువు సూచనలు తీసుకువచ్చాము.

రుజుమార్గం అనుసరించే వానికి శాంతి కలుగుగాక. 48. తిరస్కరించే, విముఖత చూపే వానికి శిక్ష ఉందని దైవవాణి ద్వారా మాకు తెలుపబడింది. 49. ఫిర్ ఔను ''అయితే ఓ మూసా! మీఇద్దరి ప్రభువు ఎవరు?'' ''అని అడిగాడు. 50. దానికి మూసా ''ప్రతివస్తువుకూ దాని స్వరూపాన్ని ప్రసాదించి, దానికి మార్గం చూపిన వాడే మాప్రభువు'' అని సమాధానం ఇచ్చాడు. 51. మరి వెనుకటి తరాలవారి సంగతేమిటి? అని ఫిర్ ఔన్ అన్నాడు. 52. మూసా ఇలా సమాధానం ఇచ్చాడు, ''దీనికి సంబంధించిన జ్ఞానం నాప్రభువు దగ్గర ఒక గ్రంథంలో ఉంది.'' 53. ఆయనే మీ కొరకు భూమిని పాన్పుగా పరిచాడు. మీకోసం దానిపై మార్గాలను నిర్మించాడు. ఆకాశం నుండి నీటిని కురిపించాడు. తద్వారా రకరకాల పంటలను జంటలుగా పండించాము. 54. వాటిని తినండి, మీ పశువులనూ మేపండి. నిస్సందేహంగా వివేకవంతులకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి. 55. దీన్నుండే మిమ్మల్ని మేము సృష్టించాము. దానిలోనికే తిరిగి మిమ్మల్ని మేము పంపిస్తాము. దాన్నుండే రెండవసారి మళ్ళీ వెలికి తీస్తాము. 56. మేము మా సూచనలన్నింటినీ ఫిర్ ఔనుకు చూపాము. కాని వాడు ధిక్కరించాడు, నిరాకరించాడు. 57. ఇలా అన్నాడు, ''ఓ మూసా! నీవు నీ మంత్ర శక్తితో మమ్మల్ని మాదేశం నుండి వెళ్ళగొట్టటానికి మాదగ్గరకు వచ్చావా ?'' 58. సరే మేము కూడా అలాంటి మంత్ర శక్తినే తీసుకువస్తాము. మన పోటీకి సమయం నీవే నిర్ణయించుకో. మేము ఈ పోటీ నుండి వెన్ను చూపము, నీవూ మాట తప్పరాదు. 59. ''మీ సమయం ఉత్సవదినంగా నిర్ణయమయింది సూర్యోదయం తరువాత ప్రజలు తరలిరావాలి ''అని చెప్పాడు. 60. ఫిర్ ఔన్ వెళ్ళి, తన కుతంత్ర మార్గాలను సమీకరించుకొని వచ్చాడు. 61. మూసా ఇలాఅన్నాడు, ''దురదృష్టవంతులారా! అల్లాహ్ పై అపనిందలు మోపకండి, అలా చేస్తే ఆయన మిమ్మల్ని కఠిన శిక్షకు గురిచేసి సర్వనాశనం చేస్తాడు అసత్యాన్ని అంట గట్టిన వాడు సాఫల్యం పొందడు. 62. ఇది విన్న తరువాత వారి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి. వారు పరస్పరం రహస్యంగా సంప్రదించుకున్నారు. 63. కొందరు ఇలా అన్నారు, ''ఈ ఇద్దరు మాంత్రికులు తమ మంత్రబలం ద్వారా మిమ్మల్ని మీదేశం నుండి తరిమి

الَّذِي جَعَلَ لَكُمُ الْأَرْضَ مَهْدًا وَسَلَكَ لَكُمْ فِيهَا
سُبُلًا وَأَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجْنَا بِهِ أَزْوَاجًا
مِّن نَّبَاتٍ شَتَّىٰ ﴿٥٣﴾ كُلُوا وَارْعَوْا أَنْعَامَكُمْ ۗ إِنَّ فِي
ذَٰلِكَ لَآيَاتٍ لِّأُولِي النُّهَىٰ ﴿٥٤﴾ مِنْهَا خَلَقْنَاكُمْ وَ
فِيهَا نُعِيدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً أُخْرَىٰ ﴿٥٥﴾
وَلَقَدْ أَرَيْنَاهُ آيَاتِنَا كُلَّهَا فَكَذَّبَ وَأَبَىٰ ﴿٥٦﴾ قَالَ
أَجِئْتَنَا لِتُخْرِجَنَا مِنْ أَرْضِنَا بِسِحْرِكَ يَا مُوسَىٰ ﴿٥٧﴾
فَلَنَأْتِيَنَّكَ بِسِحْرٍ مِّثْلِهِ فَاجْعَلْ بَيْنَنَا وَبَيْنَكَ
مَوْعِدًا لَّا نُخْلِفُهُ نَحْنُ وَلَا أَنتَ مَكَانًا سُوًى ﴿٥٨﴾
قَالَ مَوْعِدُكُمْ يَوْمُ الزِّينَةِ وَأَن يُحْشَرَ النَّاسُ
ضُحًى ﴿٥٩﴾ فَتَوَلَّىٰ فِرْعَوْنُ فَجَمَعَ كَيْدَهُ ثُمَّ أَتَىٰ ﴿٦٠﴾
قَالَ لَهُم مُّوسَىٰ وَيْلَكُمْ لَا تَفْتَرُوا عَلَى اللَّهِ كَذِبًا
فَيُسْحِتَكُم بِعَذَابٍ ۖ وَقَدْ خَابَ مَنِ افْتَرَىٰ ﴿٦١﴾
فَتَنَازَعُوا أَمْرَهُم بَيْنَهُمْ وَأَسَرُّوا النَّجْوَىٰ ﴿٦٢﴾
قَالُوا إِنْ هَٰذَانِ لَسَاحِرَانِ يُرِيدَانِ أَن يُخْرِجَاكُم
مِّنْ أَرْضِكُم بِسِحْرِهِمَا وَيَذْهَبَا بِطَرِيقَتِكُمُ
الْمُثْلَىٰ ﴿٦٣﴾ فَأَجْمِعُوا كَيْدَكُمْ ثُمَّ ائْتُوا صَفًّا ۚ وَقَدْ
أَفْلَحَ الْيَوْمَ مَنِ اسْتَعْلَىٰ ﴿٦٤﴾ قَالُوا يَا مُوسَىٰ إِمَّا أَن
تُلْقِيَ وَإِمَّا أَن نَّكُونَ أَوَّلَ مَنْ أَلْقَىٰ ﴿٦٥﴾ قَالَ
بَلْ أَلْقُوا ۖ فَإِذَا حِبَالُهُمْ وَعِصِيُّهُمْ يُخَيَّلُ إِلَيْهِ
مِن سِحْرِهِمْ أَنَّهَا تَسْعَىٰ ﴿٦٦﴾ فَأَوْجَسَ فِي نَفْسِهِ
خِيفَةً مُّوسَىٰ ﴿٦٧﴾ قُلْنَا لَا تَخَفْ إِنَّكَ أَنتَ
الْأَعْلَىٰ ﴿٦٨﴾ وَأَلْقِ مَا فِي يَمِينِكَ تَلْقَفْ مَا صَنَعُوا ۖ
إِنَّمَا صَنَعُوا كَيْدُ سَاحِرٍ ۖ وَلَا يُفْلِحُ السَّاحِرُ حَيْثُ أَتَىٰ ﴿٦٩﴾

فَأُلْقِيَ السَّحَرَةُ سُجَّدًا قَالُوا آمَنَّا بِرَبِّ هَارُونَ
وَمُوسَىٰ ۝ قَالَ آمَنتُمْ لَهُ قَبْلَ أَنْ آذَنَ لَكُمْ ۖ إِنَّهُ
لَكَبِيرُكُمُ الَّذِي عَلَّمَكُمُ السِّحْرَ ۖ فَلَأُقَطِّعَنَّ أَيْدِيَكُمْ
وَأَرْجُلَكُم مِّنْ خِلَافٍ وَلَأُصَلِّبَنَّكُمْ فِي جُذُوعِ
النَّخْلِ وَلَتَعْلَمُنَّ أَيُّنَا أَشَدُّ عَذَابًا وَأَبْقَىٰ ۝ قَالُوا
لَن نُّؤْثِرَكَ عَلَىٰ مَا جَاءَنَا مِنَ الْبَيِّنَاتِ وَالَّذِي
فَطَرَنَا ۖ فَاقْضِ مَا أَنتَ قَاضٍ ۖ إِنَّمَا تَقْضِي هَٰذِهِ
الْحَيَاةَ الدُّنْيَا ۝ إِنَّا آمَنَّا بِرَبِّنَا لِيَغْفِرَ لَنَا خَطَايَانَا
وَمَا أَكْرَهْتَنَا عَلَيْهِ مِنَ السِّحْرِ ۗ وَاللَّهُ خَيْرٌ وَ
أَبْقَىٰ ۝ إِنَّهُ مَن يَأْتِ رَبَّهُ مُجْرِمًا فَإِنَّ لَهُ
جَهَنَّمَ لَا يَمُوتُ فِيهَا وَلَا يَحْيَىٰ ۝ وَمَن يَأْتِهِ
مُؤْمِنًا قَدْ عَمِلَ الصَّالِحَاتِ فَأُولَٰئِكَ لَهُمُ الدَّرَجَاتُ
الْعُلَىٰ ۝ جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ
خَالِدِينَ فِيهَا ۚ وَذَٰلِكَ جَزَاءُ مَن تَزَكَّىٰ ۝

వేయాలని, అంతే కాదు మీ ఆదర్శ జీవితాన్ని అంతం చేయాలని కోరుతున్నారు. 64. కనుక మీరు మీశక్తియుక్తులు సమీకరించుకోండి సమైక్యంగా రంగంలోకి దిగండి. ఈనాడు ప్రాబల్యం గలవాడే గెలుస్తాడు. 65. ''ఓ మూసా! మొదట నీవు విసురుతావా లేక మమ్మల్ని విసర మంటావా?'' అని మాంత్రికులు అన్నారు. 66. ''లేదు, మీరే విసరండి ''అని మూసా అన్నాడు అకస్మాత్తుగా వారి త్రాళ్ళు, వారి కర్రలూ వారి మంత్ర శక్తి వల్ల పరిగెత్తుతూ ఉన్నట్లు మూసాకు కనిపించాయి. 67. మూసా తన మనస్సులో భయానికి గురయ్యాడు. 68. మేమిలా సెలవిచ్చాము, ''భయపడకు, నీవే ఆధిక్యం వహిస్తావు. 69. మీ చేతిలో ఉన్న దానిని విసరివెయ్యి. అది వారు కల్పించిన వాటినన్నింటినీ మ్రింగి వేస్తుంది వారు తీసుకువచ్చింది కేవలం జాలవిద్య మాత్రమే. మాంత్రికుడు ఎన్నడూ ఏవిధంగానూ సాఫల్యం పొందలేడు. 70. మాంత్రికులందరూ సజ్దాలో పడిపోయారు. వారు బిగ్గరగా మేము హారూన్, మూసాల ప్రభువును విశ్వసించాము ''అని ప్రకటించారు. 71. ఫిర్ ఔన్ ఇలా అన్నాడు, ''నేను మీకు అనుమతించనిదే మీరు ఇతన్ని విశ్వసించారా? మంత్రి విద్యలో ఇతడే మీగురువని తెలిసిపోయింది. ఇప్పుడు నేను మీ చేతులను, కాళ్ళనూ, వ్యతిరేకదిశగా నరికివేస్తాను. ఖర్జూరపు దూలాల పై శిలువ వేయిస్తాను. అప్పుడు మా ఇదరిలో ఎవరు కఠినమైన వారో, ఎవరిశిక్ష అధికంగా ఉంటుందో మీకు తెలుస్తుంది. 72. మాంత్రికులు ఇలా అన్నారు.'' స్పష్టమైన సూచనలు మావద్దకు వచ్చిన తరువాత కూడా నీకు ప్రాధాన్యత ఇవ్వటం తగనిపని. మమ్మల్ని సృష్టించిన శక్తి సాక్షిగా! నువ్వు ఏంచేసుకుంటావో చేసుకో. నువ్వు ఏంచేసినా ఈ ప్రాపంచిక జీవితంలోనే చెయ్యగలవు. 73. మేము మాప్రభువు పట్ల విశ్వాసం కలిగి ఉన్నాము మా తప్పులను ఆయన క్షమిస్తాడనీ, మాచేత బలవంతంగా చేయించిన తంత్రాలకు మమ్మల్ని మన్నిస్తాడని. అల్లాహ్‌యే శుభం గలవాడు శాశ్వతంగా ఉండేవాడు. 74. వాస్తవం ఏమిటంటే దోషిగా తన ప్రభువుముందుకు వచ్చే వాడికి నరకం తప్పదు. అందులో వాడు చావనూలేడు బ్రతకనూలేడు. 75. ఆయన సాన్నిధ్యంలో విశ్వాసిగా, సత్కార్యాలు చేసి వచ్చేవారు, ఇలాంటి వారి కొరకే ఉన్నతస్థానాలు ఉన్నాయి. 76. పచ్చని ఉద్యా నవనాలు, వాటి క్రింద నుండి కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు పరిశుద్ధతను పాటించే వారికి లభించే ప్రతిఫలం ఇదే.

---

వాక్యాల సంబంధం :- ప్రారంభంలో అల్లాహ్ గొప్ప తనం గురించి, ఖుర్ ఆన్ గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో అల్లాహ్ (త) మూసా (అ) ను ప్రవక్తగా పంపడం గురించి, ఫిర్ ఔన్ వద్దకు వెళ్ళమని వాడు హద్దులు మీరి ప్రవర్తిస్తున్నాడని, వాడికి హిత బోధ చేయమని ఆదేశించాడు. అల్లాహ్ (త) మూసా (అ) కు రెండు మహిమలు ఒకటి చేతికర్రను, రెండు చేతిని చంకలో పెట్టితీస్తే అద్భుతంగా వెలుగుతుంది. మూసా అల్లాహ్ తో ఇలా ప్రసాదించాడు. అన్నాడు. ''ఓ అల్లాహ్ నాకు నత్తి ఉంది నేను సరిగా మాట్లాడ లేను. అందువల్ల నా సోదరుడు హారూన్‌ను కూడా నాతో పంపితే మేమిద్దరం సందేశ ప్రచార బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తిస్తాము. వెంటనే అల్లాహ్ దానికి సమ్మతించాడు.

## 41-76 వాక్యాల వ్యాఖ్యానం :-

ప్రజలలో నుండి నిన్ను నేను ఎన్నుకున్నాను. అంటే అది నా అధికారం ఒకరి బలవంతం వల్ల నేనలాచేయలేదు. ప్రవక్త (స) ఇలా అన్నారు. మూసా (అ) మరియు ఆదమ్ (అ) లమధ్య వివాదం ఏర్పడింది. మూసా ఇలా అన్నారు. ''మీరు ప్రజల్ని కష్టాలకు గురి చేసారు స్వర్గం నుండి గెంటి వేయించారు.'' దానికి ఆదమ్ (అ) ''నిన్ను అల్లాహ్ ప్రవక్తగా ఎన్నుకున్నాడు, నీకు తౌరాతును కూడా ప్రసాదించాడు.'' అని అన్నారు. దానికి మూసా (అ) అవునని అన్నారు. మళ్ళీ ఆదమ్ (అ) ''మరి నువ్వు అందులో ఇది నా జననానికి ముందే జాతకంలో వ్రాయబడి ఉందని నువవ్వు చూడలేదు అని అన్నారు. దానికి మూసా ''అవును'' అని సమాధానమిచ్చారు. చివరికి ఆదమ్ (అ) గెలిచారు. మూసా ఓడి పోయారు.'' అల్లాహ్ (త) నేను ప్రసాదించిన మహిమలు తీసుకొని ఫర్ ఔన్ వద్దకు వెళ్ళుమని, ఎల్లప్పుడూ నన్ను ప్రార్థిస్తూ ఉండమని, బలహీనత ప్రదర్శించవద్దని ఎటు వంటి పరిస్థితుల్లోనూ అల్లాహ్ ధ్యానాన్ని విడువరాదని యుద్ధ సమయంలో కూడా అధికంగా స్తుతించమని, దానివల్లమీ బలం పుంజుకుంటుందని, దానివల్ల ఫర్ ఔను బలహీనపడతాడని'' మూసా మరియు హారూన్‌లకు బోధించడం జరిగింది.

ఒక హదీసెఖుదుసీలో ఇలా ఉంది ''అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు'' శత్రువులతో యుద్ధం చేస్తున్నా నన్ను ప్రార్థిస్తూ ఉండేవారే నా పరిపూర్ణ దాసులు.'' ఫిర్ ఔన్ ధిక్కారణకు దిగాడు అతని దగ్గరకు వెళ్ళి ప్రేమతో, మంచి తనంతో వినయంతో హితబోధ చేయండి. అతడు ఉపదేశం స్వీకరించి, అల్లాహ్‌కు భయపడవచ్చు. ఇది ఆలోచించ వలసిన విషయం, ఫిర్ఔన్ ధిక్కారి, అహంకారి, మరి మూసా ఎన్నుకోబడిన ప్రవక్త! అయినా అతన్ని ప్రేమతో, మృదుత్వంతో, హిత బోధచేయమని ఆదేశించటం జరిగింది. అల్లాహ్ ప్రవకలిద్దరూ శరనుకోరుతూ ఫిర్ ఔన్ ఏ మాత్రం వినకుండా మమ్మల్ని హింసిస్తాడేమో, మాపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తాడేమో, మేము చేయని నేరానికి పట్టుబడతామేమో అని విన్నవించుకున్నారు. అప్పుడు అల్లాహ్, ఫిర్ ఔన్‌కి ఏమాత్రం భయపడవలదని, నేను మీవెంట ఉన్నానని,మీ శత్రువు మాటలు వింటూ ఉంటానని, మీ పరిస్థితిని విక్షిస్తుంటానని, మీరు ఏం మాట్లాడినా నాకు తెలుస్తుందని, వారిద్దరికీ అభయమిచ్చాడు.

(తఫసీర్ ఇబ్నె కసీర్)

మూసా మరియు హారూన్ ఇద్దరూ ఫిర్ఔన్ వద్దకు వెళ్ళి మేముద్దరూ నీప్రభువు సందేశ హరులము. అల్లాహ్ (త) బనీ ఇస్రాయీలును విడుదలచేయమని, వారిని శిక్షించటం ఆపివేయమని మాతోపాటు వారిని ఫలస్తీన్ వెళ్ళనివ్వమని నిన్ను ఆదేశించమని మమ్మల్ని పంపాడు. ఇంకా మేము సందేశ హరులము అనడానికి మావద్ద నిదర్శనాలు కూడా ఉన్నాయి. మరియు నిదర్శనాలను ధిక్కరించినవాడు ఆయన ధర్మాన్నే తిరస్కరించిన వాడిగా పరిగణించబడతాడు ఇంకా శిక్షకు అర్హుడౌనతాడు. (అహ్సనుల్‌బయాన్)

ఫిర్ ఔన్ వారిద్దరి ప్రసంగం విన్న తరువాత మీ ఇద్దరి ప్రభువు ఎవరు? అని అన్నాడు అంటే నేను తప్ప మీఇద్దరి ప్రభువు ఎవరు కాగలరు? అని అర్థం అప్పుడు మూసా ''మమ్మల్ని సృష్టించిన వాడే మాప్రభువు కాగలడు'' అని సమాధాఆనం ఇచ్చాడు. మూసా (అ) 20 సంవత్సరాల వరకు ఫిర్ ఔన్‌కు ఏకత్వ సందేశం బోధిస్తూ ఉన్నారు. ఈ కాలంలో అల్లాహ్ (త) పైన పేర్కొన్న నిదర్శనాలను ప్రదర్శింపజేసి వాడికి రుజు మార్గం చూపాడు. కానివాడు అహంకారానికి, అహంభావానికి గురయ్యాడు విశ్వసించేందుకు ఏమాత్రం సిద్ధం కాలేదు. అంతే కాక మూసాతో ''నువ్వు ఈజిప్ట్ ప్రజలను నీ మంత్ర తంత్రాల ద్వారా భయభ్రాంతులకు గురి

చేయాలని చూస్తున్నావు. కాని గుర్తుంచుకో నీకంటే బలమైన, మంత్ర తంత్రాల ద్వారా నిన్ను ఓడిస్తాము. అప్పుడు తెలుస్తుంది నీవు అల్లాహ్ ప్రవక్తవు కాదని. సమయం నీవే నిర్ణయించుకో స్థలం నీవే నిర్ణయించుకో మాలో ఎవరూ వాటిని నిరాకరించరు. అప్పుడు అందరూ నిలబడి చూస్తారు.

ఫిర్‌ఔన్ అలా ఎందుకు ఛాలెంజ్ చేసాడంటే, మూసా, హారూన్‌లు మంత్ర తంత్రాలు ప్రదర్శిస్తున్నారని అడనుకున్నాడు. మూసా (అ) సమయం పండుగ రోజు ఉదయంగా నిర్ణయించాడు. ప్రజలందరూ ఈ పోటీ చూడటానికి తండోప తండాలుగా చేరుకుంటారు. ఇంకా పట్టపగలు వెలుగులో అందరికీ తెలిసిపోతుంది.

నిర్ణీత సమయానికి మాంత్రికులు మైదానంలో మూసా ముందుకు వచ్చారు. అప్పుడు మూసా వారితో ''మీరు అల్లాహ్ పై అసత్యాలు అంట గట్ట కం, మంత్ర విద్య చూపి ప్రజలను మోసం చేయకండి, ఒక వేళ ఇలా చేస్తే అల్లాహ్ మిమ్మల్ని కఠినంగా శిక్షిస్తాడు ఎందుకంటే మోసం ఎల్లప్పుడూ వినాశనాన్ని ఆహ్వానిస్తుంది. మూసా మాటలు విని వారిలో భేదాభి ప్రాయాలు ఏర్పడ్డాయి. వీరు మాంత్రికులా లేక దైవ ప్రవక్తలా అని పరస్పరం సంప్రదించుకున్నారు. చివరికి వీరిద్దరూ మాంత్రికులే అని, వీరు మమ్మల్ని ఇక్కడి నుండి గెంటి వేసి ఈ ప్రాంతాన్ని వీరు స్వాధీనపరచుకోవాలనుకుంటున్నారని మనమందరం ఏకం కావాలని, మన ఆధిక్యతను ప్రజల ముందు ప్రదర్శించాలని, ఈ రోజు గెలిచినవాడు ఫిర్‌ఔన్ వద్ద గొప్పగా సత్కరించ బడతాడని, పరస్పరం చెప్పుకున్నారు.

మాంత్రికులందరూ ఏకమై మూసాను ''ముందు నీవు మంత్ర విద్యను ప్రదర్శిస్తావా లేక మమ్మల్ని ప్రదర్శించమంటావా ''అని అడిగారు ''ముందు మీరే విసరండి అని మూసా సమాధానం ఇచ్చాడు. అప్పుడు మాంత్రికులు తమ చేతి కర్రలను, తాళ్ళను నేలపై విసిరారు. వెంటనే అవి పాములుగా మారి పరిగెత్త సాగాయి. మూసా కొంత భయపడ్డాడు. వెంటనే అల్లాహ్ (త) మూసాను భయపకు, నీవే గెలుస్తావు. మా మహిమ ముందు వారు నిలువలేరు. నీ కుడిచేతిలో ఉన్న కర్రను నేలపై విసురు. ''అని ఆదేశించాడు. వెంటనే మూసా తన చేతి కర్రను విసిరాడు, అది అకస్మాత్తుగా మహా సర్పంలా మారి మాంత్రికులు విసిరిన వాటినన్నింటినీ మ్రింగసాగింది.

ఇదంతా ప్రజలు, మాంత్రికులు తమ కళ్ళతో చూస్తూ ఉండి పోయారు. చివరికి మైదానంలో ఒక్క పాము కూడా మిగలలేదు. మాంత్రికులు ఓడి పోయారు దైవ మహిమ గెలిచింది. అందువల్లే అల్లాహ్ (త) రానున్న వాక్యాల్లో, మాంత్రికులు చేసిన దంతా మంత్ర విద్య అన్నీ, మాంత్రికులు ఎన్ని ఎత్తులు పారినా గెలవలేరనీ ఆదేశించాడు. మాంత్రికులు జరిగిన దంతా చూసి వారు ఆరితేరిన మాంత్రికులు కావటంచేత మూసా (అ) ప్రదర్శించింది మంత్రం కాదని, అదిసత్యమని అందులో ఎలాంటి సందేహం లేదని ఇదంతా అల్లాహ్ మహిమ అని గ్రహించి మాంత్రికులందరూ వెంటనే సజ్దాలో పడి పోయారు. అంతేకాక ''మేము మూసా మరియు హారూన్‌ల ప్రభువును విశ్వసిస్తున్నాము అని ఎలుగెత్తి చాటసాగారు.

ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం ప్రకారం మాంత్రికులు 70 మంది. ఉదయం మాంత్రికుల్లా ఉన్న వాళ్ళు సాయంత్రానికి అల్లాహ్ సాక్షులుగా మారి పోయారు. మాంత్రికులు విశ్వాసం ప్రకటించటం చూసిన ఫిర్‌ఔన్ ఇతరులు కూడా వారిని అనుసరిస్తారనే భయంతో తన బల గర్వంతో వారిని ''నా అనుమతి లేకుండా మీరు మూసాను విశ్వసిస్తారా? ఈ మూసాయే మహామాంత్రికుడని తెలిసిపోయింది. వాడే మీ అందరికీ మంత్ర విద్య నేర్పి ఉన్నాడు. మీరంతా కలసి ఇక్కడి ప్రజలను వెళ్ళగొట్టాలని కుట్ర పన్నారు. దీన్నేఖుర్‌ఆన్ ఇలా పేర్కొంది. ''నిశ్చయంగా ఈ రాజధాని నుండి దానిపాలకులను అధికారం నుండి తొలగించటానికి మీరంతా కలసి పన్నిన కుట్రే ఇది. సరే, దాని ఫలితం మీకు ఇప్పుడే తెలుస్తుంది. (అల్ ఆరాఫ్ - 123)

వ్యాఖ్యాన కర్త నస్ఫీ 74,75,76 వాక్యాలు ముస్లిం మాంత్రికులవి కాదని అవి అల్లాహ్ హక్కు అని పేర్కొన్నారు. వీటిలో అవిశ్వాసుల, విశ్వాసుల పర్య వసానాన్నీ తెలియపర్చటం జరిగింది. అవిశ్వాసస్థితిలో మరణించిన వారి నివాసం నరకం అవుతుంది. అక్కడ వారు చావలేరు బ్రతకలేరు. నరకవాసులు అక్కడి శిక్షను భరించలేక చావును పిలుస్తూ ఉంటారు. అయితే విశ్వసించి సత్కార్యాలు చేసిన వారు తీర్పు దినంనాడు అత్యున్నత స్థానాలను పొందుతారు. వారి నివాసం స్వర్గం అవుతుంది. వాటి క్రింద నుండి ఏరులు పారుతూ ఉంటాయి. అక్కడ వారు కలకాలం ఉంటారు. ఈ ఫలితం కేవలం అవిశ్వాసానికి, పాపాలకు, అధర్మ సుఖభోగాలకు దూరంగా ఉంటూ జీవితం గడిపిన వారికే లభిస్తుంది.

అబూసయీద్ ఖుద్రీ ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) ప్రసంగిస్తూ ఈ వాక్యం పఠించి నరకవాసులు నరకంలోచావలేరు బ్రతకలేరు. అని పేర్కొన్నారు. (ముస్లిమ్, అహ్మద్)

అబూసయీద్ ఖుద్రీ ఉల్లేఖన ప్రకారం : ప్రవక్త (స) ఇలా అన్నారు ''ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని వారికంటే క్రింద ఉన్నవారు ఆకాశంలోని నక్షత్రాల్లా చూస్తారు. అబూబకర్, ఉమర్ వారికి చెందిన వారే. వారిద్దరివి చాలా గొప్పస్థానాలు.

అనువాదం 77 – 98

77. మేము వహీద్వారా మూసాకు ఇలా తెలిపాము, ''తెల్లవారక ముందేనా దాసులను తీసుకొని బయలుదేరు, వారి కొరకు సముద్రంలో మార్గాన్ని ఏర్పాటు చెయ్యి. ఎవరైనా వెంటాడుతారనే భయం నీకు ఎంత మాత్రం కలుగరాదు. భయానికీ గురికాకూడదు. 78. ఫిర్ ఔను తన సేనలతో సహా వారిని వెంబడించాడు తరువాత సముద్రం వారిని చుట్టుముట్టింది. ఆవరించినట్టు. 79. ఫిర్ ఔను తన జాతిని మార్గభ్రష్టత్వానికి గురిచేసాడు, కాని సన్మార్గాన్ని చూపలేదు. 80. ఓ ఇస్రాయీల్ ప్రజలారా! మేము మీకు మీ శత్రువు నుండి విముక్తి కలిగించాము. తూర్ పర్వతం కుడి ప్రక్కన మీకు రమ్మని గడువు నిర్ణయించాము. అంతే కాక మీకు మన్న్, మరియు సల్వాలను అందించాము. 81. మేము మీకు ఇచ్చిన పరిశుద్ధమైన ఆహారాన్ని తినండి. అందులో ఎంత మాత్రం హద్దులు మీరకండి అలా చేస్తే నా ఆగ్రహం మిమ్మల్ని దహించివేస్తుంది. నా ఆగ్రహం దహించివేసినవాడు పతనం అయినట్టే. 82. అయితే, ఎవరు పశ్చాత్తాపం చెందుతారో, విశ్వసించి మంచి పనులు చేస్తారో, ఆపై సక్రమంగా జీవితం గడుపుతారో, ఇలాంటి వారిని నేను తప్పకుండా క్షమిస్తాను. 83. ఓ మూసా! ఏవిషయం నిన్ను నీజాతి ప్రజల కంటే ముందుగా తొందరపాటుకు గురిచేసింది.

وَلَقَدْ اَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى ۙ اَنْ اَسْرِ بِعِبَادِىْ
فَاضْرِبْ لَهُمْ طَرِيْقًا فِى الْبَحْرِ يَبَسًا ۙ لَّا تَخٰفُ
دَرَكًا وَّلَا تَخْشٰى ﴿٧٧﴾ فَاَتْبَعَهُمْ فِرْعَوْنُ بِجُنُوْدِهٖ
فَغَشِيَهُمْ مِّنَ الْيَمِّ مَا غَشِيَهُمْ ﴿٧٨﴾ وَاَضَلَّ فِرْعَوْنُ

قَوْمَهٗ وَمَا هَدٰى ﴿٧٩﴾ يٰبَنِىْٓ اِسْرَآءِيْلَ قَدْ اَنْجَيْنٰكُمْ
مِّنْ عَدُوِّكُمْ وَوٰعَدْنٰكُمْ جَانِبَ الطُّوْرِ الْاَيْمَنَ
وَنَزَّلْنَا عَلَيْكُمُ الْمَنَّ وَالسَّلْوٰى ﴿٨٠﴾ كُلُوْا مِنْ
طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ وَلَا تَطْغَوْا فِيْهِ فَيَحِلَّ
عَلَيْكُمْ غَضَبِىْ ۚ وَمَنْ يَّحْلِلْ عَلَيْهِ غَضَبِىْ فَقَدْ
هَوٰى ﴿٨١﴾ وَاِنِّىْ لَغَفَّارٌ لِّمَنْ تَابَ وَاٰمَنَ وَعَمِلَ
صَالِحًا ثُمَّ اهْتَدٰى ﴿٨٢﴾ وَمَآ اَعْجَلَكَ عَنْ قَوْمِكَ
يٰمُوْسٰى ﴿٨٣﴾ قَالَ هُمْ اُولَآءِ عَلٰٓى اَثَرِىْ وَعَجِلْتُ
اِلَيْكَ رَبِّ لِتَرْضٰى ﴿٨٤﴾ قَالَ فَاِنَّا قَدْ فَتَنَّا قَوْمَكَ
مِنْ بَعْدِكَ وَاَضَلَّهُمُ السَّامِرِىُّ ﴿٨٥﴾ فَرَجَعَ

84. ఇలా అన్నాడు, ''వారు నా వెనుకనే వస్తున్నారు. నాప్రభూ నీవు సంతోషించాలని నేనే త్వరగా నీసన్నిధికి చేరాను. 85. అలా అయితే విను, మేము నీకు పరోక్షంగా జాతి ప్రజలను పరీక్షకు గురిచేసాము. సామిరీ వారిని మార్గ భ్రష్టత్వానికి గురిచేసాడు. 86. మూసా ఆగ్రహిస్తూ, దుఃఖిస్తూ తన జాతి వైపు మరలాడు. ఇంకా ఇలా అన్నాడు, ''ప్రజలారా! మీప్రభువు మీతో గొప్పవాగ్దానాలు చేయలేదా? ''అప్పుడే మీరు చాలాకాలం గడిచినట్లు భావించారా? ''లేక మీరు మీ ప్రభువు ఆగ్రహాన్ని మీ పైకి కొని తెచ్చుకునే కోరికవల్ల మీరు నాకు చేసిన వాగ్దానం భంగం చేసారా?'' 87. వారు ఇలా అన్నారు ''మేము నీకు చేసిన వాగ్దానాన్ని మేము కోరి భంగపరచలేదు. అసలు ప్రజల ఆభరణాల బరువు వల్ల మేము వాటిని క్రింద పడవేశాము. సామి కూడా అలాగే చేసాడు. 88. వారి కొరకు ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారు చేసాడు. దానిలో నుండి ఎద్దు అరుపువంటి శబ్దం వచ్చేది ప్రజలు కేకలు వేస్తూ ''ఇదే మీకూ, మూసాకూ దైవం, కాని మూసా మరచి పోయాడు ''అని అన్నారు. 89. అది వారికి సమాధానం ఇవ్వజాలదనే విషయాన్ని, వారికి లాభంగానీ నష్టంగానీ చేకూర్చలేదనే విషయాన్ని వారు గ్రహించలేదా?'' 90. అంతకు ముందే హారూన్ వారితో ఇలా అన్నాడు, ''ప్రజలారా! దీని కారణంగా మీరు పెద్ద చిక్కులో పడిపోయారు. నిస్సందేహంగా రహ్మాన్ మాత్రమే మీప్రభువు కనుక మీరు నన్నే అనుసరించండి. నా ఆజ్ఞాపాలన చేయండి. 91. కాని వారు, ''మూసా మావద్దకు తిరిగి వచ్చేవరకు మేము దీనినే ఆరాధిస్తూ ఉంటాము. అని అన్నారు. 92. మూసా ఇలా అన్నాడు, ''ఓ హారూన్! వారు మార్గం తప్పడం నీవు చూసినప్పుడు. 93. నా మార్గం అనుసరించకుండా నిన్ను ఏవిషయం వారించింది? నా ఆదేశాన్నే నీవు ఉల్లంఘించావా?'' 94. హారూన్ ఇలా అన్నాడు ''నా తల్లి కుమారుడా! నా గడ్డాన్ని పట్టుకోకు నాతలజుట్టు పట్టుకొని లాగకు. నువ్వు నన్ను, ఇస్రాయిలు జాతిలో నీవు చీలికలు తెచ్చి పెట్టావు. నా మాటను లక్ష్య పెట్టలేదు. ''అని నిందిస్తావని నేను భయపడ్డాను. 95. అప్పుడు మూసా, సామిరీ! మరి నీ సంగతేమిటి ''అని అడిగాడు.

مُوسَىٰ إِلَىٰ قَوْمِهِ غَضْبَانَ أَسِفًا ۚ قَالَ يَا قَوْمِ
أَلَمْ يَعِدْكُمْ رَبُّكُمْ وَعْدًا حَسَنًا ۚ أَفَطَالَ
عَلَيْكُمُ الْعَهْدُ أَمْ أَرَدتُّمْ أَن يَحِلَّ عَلَيْكُمْ
غَضَبٌ مِّن رَّبِّكُمْ فَأَخْلَفْتُم مَّوْعِدِي ﴿٨٦﴾ قَالُوا مَا
أَخْلَفْنَا مَوْعِدَكَ بِمَلْكِنَا وَلَٰكِنَّا حُمِّلْنَا أَوْزَارًا
مِّن زِينَةِ الْقَوْمِ فَقَذَفْنَاهَا فَكَذَٰلِكَ أَلْقَى
السَّامِرِيُّ ﴿٨٧﴾ فَأَخْرَجَ لَهُمْ عِجْلًا جَسَدًا لَّهُ خُوَارٌ
فَقَالُوا هَٰذَا إِلَٰهُكُمْ وَإِلَٰهُ مُوسَىٰ فَنَسِيَ ﴿٨٨﴾
أَفَلَا يَرَوْنَ أَلَّا يَرْجِعُ إِلَيْهِمْ قَوْلًا وَلَا يَمْلِكُ
لَهُمْ ضَرًّا وَلَا نَفْعًا ﴿٨٩﴾ وَلَقَدْ قَالَ لَهُمْ هَارُونُ مِن
قَبْلُ يَا قَوْمِ إِنَّمَا فُتِنتُم بِهِ ۖ وَإِنَّ رَبَّكُمُ الرَّحْمَٰنُ
فَاتَّبِعُونِي وَأَطِيعُوا أَمْرِي ﴿٩٠﴾ قَالُوا لَن نَّبْرَحَ عَلَيْهِ
عَاكِفِينَ حَتَّىٰ يَرْجِعَ إِلَيْنَا مُوسَىٰ ﴿٩١﴾ قَالَ يَا هَارُونُ مَا
مَنَعَكَ إِذْ رَأَيْتَهُمْ ضَلُّوا ﴿٩٢﴾ أَلَّا تَتَّبِعَنِ ۖ أَفَعَصَيْتَ
أَمْرِي ﴿٩٣﴾ قَالَ يَا ابْنَ أُمَّ لَا تَأْخُذْ بِلِحْيَتِي وَلَا بِرَأْسِي ۖ
إِنِّي خَشِيتُ أَن تَقُولَ فَرَّقْتَ بَيْنَ بَنِي إِسْرَائِيلَ
وَلَمْ تَرْقُبْ قَوْلِي ﴿٩٤﴾ قَالَ فَمَا خَطْبُكَ يَا سَامِرِيُّ ﴿٩٥﴾
قَالَ بَصُرْتُ بِمَا لَمْ يَبْصُرُوا بِهِ فَقَبَضْتُ قَبْضَةً
مِّنْ أَثَرِ الرَّسُولِ فَنَبَذْتُهَا وَكَذَٰلِكَ سَوَّلَتْ لِي
نَفْسِي ﴿٩٦﴾ قَالَ فَاذْهَبْ فَإِنَّ لَكَ فِي الْحَيَاةِ أَن
تَقُولَ لَا مِسَاسَ ۖ وَإِنَّ لَكَ مَوْعِدًا لَّن تُخْلَفَهُ ۖ
وَانظُرْ إِلَىٰ إِلَٰهِكَ الَّذِي ظَلْتَ عَلَيْهِ عَاكِفًا ۖ
لَّنُحَرِّقَنَّهُ ثُمَّ لَنَنسِفَنَّهُ فِي الْيَمِّ نَسْفًا ﴿٩٧﴾ إِنَّمَا إِلَٰهُكُمُ
اللَّهُ الَّذِي لَا إِلَٰهَ إِلَّا هُوَ ۚ وَسِعَ كُلَّ شَيْءٍ عِلْمًا ﴿٩٨﴾

96. నేను వారు చూడని దానిని చూసాను. అప్పుడు నేను సందేశహరుని అడుగు జాడల నుండి ఒక పిడికెడు మట్టిని తీసుకున్నాను. దాన్ని పోసాను. నామనసుకు అదే సూచించింది. 97. అప్పుడు మూసా ''సరే వెళ్ళిపో, జీవితాంతం నీవు ''నన్ను తాకకండి'' అని అరుస్తూ ఉంటావు. నీ కొరకు ఒక సమయం నిర్ణయించ బడి ఉంది అది నీవిషయంలో ఎంత మాత్రం తప్పదు. చూడు! నీవు శ్రద్ధాభక్తులతో ఆరాధించే నీ ఈ దైవాన్ని మేము కాల్చి వేస్తాము. భూడిదగా చేసి సముద్రంలో పారవేస్తాము. 98. ప్రజలారా! మీ ఆరాధ్యుడు కేవలం అల్లాహ్ మాత్రమే. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేనేలేడు ఆయన జ్ఞానం ప్రతి విషయాన్ని ఆవరించి ఉన్నది.

**వాక్యాల సంబంధం :**

వెనుకటి వాక్యాల్లో మూసా (అ) తన నత్తివ్యాధిని నయం చేయమని, నా సొదరున్ని కూడా ప్రవక్తగా చేయమని అల్లాహ్‌ను ప్రార్థించారు వారి ప్రార్థనను అల్లాహ్ స్వీకరించాడు. ఇప్పుడు ఈ వాక్యాల్లో మూసా (అ) ఫిర్ ఔన్ వద్దకు వెళ్ళారని, వినయంగా, మృదువుగా అతడికి సందేశాన్ని అందజేసారని, బనీ ఇస్రాయీల్‌పై అత్యా చారాలు చేయవద్దని వారించారనీ, వారికి స్వాతంత్రం ప్రసాదించమని కోరారని, కాని ఫిర్ఔన్ వారిని తిరస్కరించాడు. మూసా (అ) తన వద్ద ఉన్న మహిమలను ప్రదర్శించాడు. ఫిర్ఔన్ వాటిని మంత్ర తంత్రాలుగా భావించాడు. ఒకరోజు మాంత్రికులకు, మూసాకు పోటీ జరిగింది మాంత్రికులు ఓడిపోయారు వెంటనే సజ్దాలో పడి పోయారు మేము అల్లాహ్‌ను విశ్వసిస్తున్నామని ప్రకటించారు అది చూచి ఫిర్ఔన్ మండి పడి శిక్షిస్తానని మాంత్రికులను హెచ్చరించాడు. చివరిగా ఎవరు అవిశ్వాసిగా వస్తేవాడిని నరకంలో వేయడం జరుగుతుందని, మరెవరు విశ్వసించి సత్కార్యాలు చేస్తారో వారికి స్వర్గ ప్రవేశం లభిస్తుందని అల్లాహ్ (త) స్పష్టపరిచాడు.

**77-98 వాక్యాల వ్యాఖ్యానం :-**

ఫిర్ ఔన్ మూసా (అ) యొక్క ''ఇస్రాయీలుకు స్వాతంత్రం ఇవ్వటం'' అనే ప్రస్తావనను కూడా తిరస్కరించాడు చివరికి అల్లాహ్ (త) రాత్రికి రాత్రే ఇస్రాయీలు ప్రజలను తీసుకొని వెళ్ళి ఫిర్ ఔన్ నుండి వారిని కాపాడు కోమని మూసాను ఆదేశించాడు. ఆదేశించిన విధంగానే మూసా రాత్రికి రాత్రే బయలుదేరారు. తెల్లవారగానే ఫిర్ఔన్ అనుచరులు భవనాలు సేవకులు లేకుండా ఖాళీగా ఉండటం చూచి ఆగ్రహించి సైన్యం సిద్ధం చేసి మూసాను వెంబడించాడు. మూసా ప్రజలు తమ వెనుక వస్తున్న సైన్యాన్ని చూచి నిస్సందే హంగా మనం పట్టు బడ్డాము. అని నిరాశ వ్యక్త పరిచారు. దానికి మూసా (అ) అలా ఎంత మాత్రం జరుగదు. నా ప్రభువు నాతో ఉన్నాడని తప్పకుండా మార్గం చూపిస్తాడని వారిని ఓదార్చాడు. (తఫ్ సీర్. ఇబ్నె. కసీర్)

ఆతరువాత మూసా (అ) సముద్రాన్ని చేతికర్రతో కొట్టారు వెంటనే సముద్రంలో మార్గం ఏర్పడింది. మూసా మరియు అనుచరులు ముందుకు సాగారు అది చూచిన ఫిర్ ఔన్ వాడి సైన్యం వారిని అనుసరించారు. అల్లాహ్ ఆదేశించగా సముద్రం తన మొదటి స్థితికి వచ్చేసింది అంతే ఫిర్ ఔన్, వాడి అనుచరులు మునిగి పోయారు. (అహ్సనుల్ బయాన్)

అల్లాహ్ (త) ఇస్రాయీలు ప్రజలకు నేను మిమ్మల్ని శత్రువులనుండి రక్షించి, మీకు కంటి చలువ ప్రసాదించానని తెల్లవారుతూనే మీరు వారిని సముద్రంలో మునుగుతుండగా చూస్తూ ఉన్నారు. అని తన అనుగ్రహాలను గుర్తు చేసాడు. ఫిర్ ఔన్ మరణించిన తరువాత మూసా (అ) ముందుకు శుసాగారు ఇస్రాయీలు ప్రజలను తీసుకొని తూర్ కొండ వద్దకు రమ్మని అక్కడ నలభై రోజులు ఉపవాసం పాటించామని తద్వారా వారికి తౌరాతు గ్రంధం ఇవ్వ బడుతుందని అల్లాహ్ (త) ఆదేశించాడు మూసా (అ) తన ప్రభువుతో మాట్లాడే

కుతూహలం కారణంగా తొందరపడి ఒంటరిగా ముందుకు సాగారు, ఇస్రాయీలు ప్రజలను తీసుకొని నిశ్చింతగా రమ్మని తన తమ్ముణ్ణి ఆదేశించారు. మూసా (అ) వెళ్ళిన తర్వాత సామిరీ బనీ ఇస్రాయీల్‌ని గోపూజకు గురిచేసాడు ఫిర్‌ఔన్ ప్రజల ఆభరణాలను ఒక ఆవు దూడగా మార్చాడు. దాని నుండి వింత శబ్దం వచ్చేది. ఇస్రాయీలు ప్రజలు ప్రభావితులై దాన్ని పూజించసాగారు మూసా (అ) వద్దకు వెళ్ళకుండా ఉండిపోయారు. నలభై రోజులు గడిచిన తరువాత అల్లాహ్ (త) మూసాకు బనీ ఇస్రాయీల్ మార్గభ్రష్టత్వాన్ని గురించి దైవవాణి ద్వారా తెలియజేసాడు.

బనీ ఇస్రాయీల్‌ని వెంట తీసుకొని రమ్మని మీకు ఆదేశించబడింది. మరి నీవెందుకు ఒంటరిగా వచ్చేసావని మూసా (అ) కు చీవాట్లు పెట్టటం జరిగింది. అప్పుడు మూసా (అ) వారు వెనుక వస్తున్నారని నేను నీతో మాట్లాడే కుతూహలంతో వారికంటే ముందు వచ్చేసానని కారణం తెలిపారు. మీరు ఇక్కడికి వచ్చిన తర్వాత మీజాతిని పరీక్షకు గురి చేయటం జరిగిందని తెలుపబడింది సామిరీ వారిని మార్గ భ్రష్టత్వానికి గురి చేసాడని తెలిసిన మూసా చాలా అయిష్టం వ్యక్తం చేసారు. తిరిగి వచ్చి వారిని చాలా చీవాట్లు పెట్టారు. వారికి అల్లాహ్ వాగ్దానం గుర్తు చేసారు నాతో చేసిన వాగ్దానం భంగం చేసి దైవ శిక్షను ఆహ్వానించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. సామిరీ ఆవుదూడతయారు చేసి ఇదే మనందరి దైవం అనీ, అనవసరంగా మూసా దైవ అన్వేషణలో వెళ్ళారని అసత్యం పలికాడు. హారూన్ బనీ ఇస్రాయీల్‌ను మీరు ఆవుదూడను ఆరాధ్య దైవంగా చేసుకున్నారనీ, మీప్రభువు కేవలం రహ్మాన్ అనీ ఆయన్నే ఆరాధించమని హెచ్చరించాడు. కాని మూసా తిరిగి వచ్చేవరకు మేము దీన్నే ఆరాధిస్తామని వారు స్పష్టంచేసారు.

హారూన్ తన జాతివారు విగ్రహారాధన విడువక పోవటం చూచి విగ్రహారాధనకు పాల్పడని 12000 మందిని వెంట బెట్టు కొని వేరై పోయాడు మూసా (అ) తన జాతి వద్దకు వచ్చి ఆవుదూడ చుట్టు ప్రజలు నృత్యగా నాలు చేయటం చూచి తన సొదరునితో ''వారిలా పాల్పడినప్పుడు నీవు వచ్చి నాకు ఎందుకు తెలియజేయలేదు'' అని ఆగ్రహం వ్యక్తం చేసారు నీవు నా మాటను ఎందుకు వ్యతిరేకించావు అని అతని గడ్డం పట్టుకొని లాగసాగారు. అప్పుడు హారూన్ (అ) ఒక వేళ నేను మిగతా వారిని తీసుకొని మీవద్దకు వస్తే, అప్పుడు మీరే'' నీవు బనీ ఇస్రాయీల్‌ని రెండుగా చీల్చి వెసావు అని, నేను లేనప్పుడు వారి పట్ల కొంతైనాశ్రద్ధ లేకుండా ప్రవర్తించావు'' అని అంటారు. అని విన్నవించుకున్నాడు.

అసలు వాస్తవం ఏమిటంటే సామిరీ ఒక కపటాకారి ఇస్లామ్ స్వీకరించడానికి ముందు అతడు గోవారాధన చేసేవాడు. అందు వల్లే అవకాశం దొరికిన వెంటనే భ్రష్టత్వానికి పాల్పడ్డాడు. ప్రజలను గోవారధన వైపు ఆహ్వానించాడు. మూసా (అ) ప్రజలను గోవారాధాన వైపు ఎందుకు ఆహ్వానించావు అని సామిరీని ప్రశ్నించారు సమాధానంగా సామిరీ ''మీరు చూడని దానిని నేను చూసాను అందువల్లే అలా చేసానని'' అన్నాడు.

వ్యాఖ్యాన కరలు ఇలా పేర్కొన్నారు'' అల్లాహ్ (త) సామిరీని పరీక్షకు గురిచేసాడు. అతడు జిబ్రయీల్‌ని గుర్రం పై వెళ్ళటం, గుర్రం కాలు ఎక్కడ పడితే అక్కడ మొక్కలు మొలవటం చూసాడు. ఒక వేళ జిబ్రయీల్ గుర్రం కాలుపడిన ప్రదేశం నుండి మట్టిని తెచ్చి విగ్రహంలో వేస్తే దానికి ప్రాణం వచ్చేస్తుందని భావించి మట్టిని తెచ్చి, ఆవుదూడ విగ్రహం తయారు చేసి అందులో ఆ మట్టిని వేసాడు. దాని ప్రభావం వల్ల దానిలో నుండి శబ్దం వచ్చేది. మూసా (అ) సామిరీ ద్వారా వివరాలు తెలుసు కున్న తర్వాత అల్లాహ్ ఆదేశం వల్ల వాడిని ఆపట్టణం నుండి బహిష్కరించారు. వాడితో ఎవరూ మాట్లాడరాదని, వాడితో ఎటువంటి సంబంధాలూ ఉండరాదని

ఆదేశించారు. మరో అర్థం ఏమిటంటే మూసా (అ) వాడికి అల్లాహ్ తీర్పువినిపించారు. వాడికి అంటరానితనం అంటుకుంది. జీవితమంతా ఇలాగే ఉంటాడు. ఎవరినీ దగ్గరకు రానివ్వడు ఎవరూ వారిని దగ్గరకు రానిచ్చేవారుకారు వాడు పట్టణం నుండి పోయి అడవుల్లోకి వెళ్ళి పోయాడు. జంతువుల్లా జీవితం గడిపాడు. ఆ స్థితిలోనే మరణించాడు. వాడు చేసిన పాపానికి అల్లాహ్ (త) వాడికి సరైన శిక్ష విధించాడు ఈ శిక్ష మాత్రమే కాక తీర్పు దినం నాడు కూడా వాడికి శిక్ష పడుతుంది ఎంత మాత్రం ఆ శిక్ష తప్పదు. (తైసీరు రహ్మాన్)

అనువాదం 99 - 135

99. ఓ ప్రవక్తా! ఈవిధంగా మేము గతంలో జరిగిన సంఘటనలను నీకు వినిపిస్తున్నాము. అంతే కాక ప్రత్యేకంగా మేము మావద్ద నుండి నీకు ఒక ''జ్ఞాపిక''ను ప్రసాదించాము. 100. దానికి విముఖత చూపేవాడు తీర్పుదినం నాడు పెద్దపాపభారాన్ని మోయనున్నాడు. 101. ఇటువంటి వారందరూ కలకాలం అందులో ఉంటారు, తీర్పు దినంనాడు ఏంతో బరువైన బాధకు గురవుతారు. 102. శంఖం ఊదబడే రోజున మేము ఈ అపరాధులను ఒక చోట చేరుస్తాము. అప్పుడు వారికళ్ళు తెల్లబడి ఉంటాయి. 103. అప్పుడు వారు ''ప్రపంచంలో మీరు మహా అయితే పది రోజులు గడిపి ఉంటారేమో ''అని పరస్పరం చర్చించుకుంటూ ఉంటారు. 104. వారు మాట్లాడుతున్నదంతా మాకు బాగా తెలుసు. అప్పుడు వారిలో ఒక ప్రత్యేకవ్యక్తి'' మీరు ప్రపంచంలో కేవలం ఒకే ఒక్క రోజు గడిపారని'' అంటాడు. 105. వారు నిన్ను పర్వతాలను గురించి అడుగుతున్నారు. ఇలాపలుకు ''నాప్రభువు వాటిని ధూళిగా చేసి ఎగురవేస్తాడు. 106. భూమిని చదునైన మైదానంగా చేసివేస్తాడు. 107. అందులో మీరు వంకరలుగాని, మెట్టపల్లాలు గానీ చూడరు. 108. ఆరోజు ప్రజలందరూ పిలిచేవాని పిలుపువిని నేరుగా వచ్చేస్తారు. ఎవ్వరూ మొండిగా ప్రవర్తించరు. శబ్దాలన్నీ కరుణామయుని ముందు అణిగి ఉంటాయి. ఒక్క తేలికపాటి శబ్దం తప్ప మీరు ఏమీ వినలేరు. 109. ఆరోజున సిఫారసు కరుణామయుడు అనుమతించిన వానికి మాట్లాడితే ఆలకించటానికి ఇష్టపడే వానికి తప్ప ఇతరు లేవ్వరికీ లాభం చేకూర్చదు. 110. ఆయన ప్రజల భూత భవిష్యత్‌లను అన్నింటినీ ఎరుగును ఇతరులకు వాటి గురించి ఏ మాత్రం తెలియదు. 111. నిత్య సజీవి అయిన ఆయనముందు తలలు వంగి ఉంటాయి. అన్యాయానికి పాల్పడిన వాడు నష్టపోతాడు.

كَذٰلِكَ نَقُصُّ عَلَيْكَ مِنْ اَنْۢبَآءِ مَا قَدْ سَبَقَ ۚ وَقَدْ
اٰتَيْنٰكَ مِنْ لَّدُنَّا ذِكْرًا ۖ (99) مَنْ اَعْرَضَ عَنْهُ فَاِنَّهٗ
يَحْمِلُ يَوْمَ الْقِيٰمَةِ وِزْرًا ۙ (100) خٰلِدِيْنَ فِيْهِ ؕ وَسَآءَ لَهُمْ
يَوْمَ الْقِيٰمَةِ حِمْلًا ۙ (101) يَّوْمَ يُنْفَخُ فِى الصُّوْرِ وَنَحْشُرُ
الْمُجْرِمِيْنَ يَوْمَئِذٍ زُرْقًا ۖ (102) يَّتَخَافَتُوْنَ بَيْنَهُمْ اِنْ
لَّبِثْتُمْ اِلَّا عَشْرًا (103) نَحْنُ اَعْلَمُ بِمَا يَقُوْلُوْنَ اِذْ يَقُوْلُ
اَمْثَلُهُمْ طَرِيْقَةً اِنْ لَّبِثْتُمْ اِلَّا يَوْمًا (104) وَيَسْـَٔلُوْنَكَ
عَنِ الْجِبَالِ فَقُلْ يَنْسِفُهَا رَبِّىْ نَسْفًا ۙ (105) فَيَذَرُهَا
قَاعًا صَفْصَفًا ۙ (106) لَّا تَرٰى فِيْهَا عِوَجًا وَّلَآ اَمْتًا (107)
يَوْمَئِذٍ يَّتَّبِعُوْنَ الدَّاعِىَ لَا عِوَجَ لَهٗ ۚ وَخَشَعَتِ
الْاَصْوَاتُ لِلرَّحْمٰنِ فَلَا تَسْمَعُ اِلَّا هَمْسًا (108)
يَوْمَئِذٍ لَّا تَنْفَعُ الشَّفَاعَةُ اِلَّا مَنْ اَذِنَ لَهُ الرَّحْمٰنُ
وَرَضِىَ لَهٗ قَوْلًا (109) يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا
خَلْفَهُمْ وَلَا يُحِيْطُوْنَ بِهٖ عِلْمًا (110) وَعَنَتِ الْوُجُوْهُ
لِلْحَىِّ الْقَيُّوْمِ ؕ وَقَدْ خَابَ مَنْ حَمَلَ ظُلْمًا (111) وَمَنْ
يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا يَخٰفُ
ظُلْمًا وَّلَا هَضْمًا (112) وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ قُرْاٰنًا عَرَبِيًّا
وَّصَرَّفْنَا فِيْهِ مِنَ الْوَعِيْدِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ
اَوْ يُحْدِثُ لَهُمْ ذِكْرًا (113) فَتَعٰلَى اللّٰهُ الْمَلِكُ الْحَقُّ ۚ
وَلَا تَعْجَلْ بِالْقُرْاٰنِ مِنْ قَبْلِ اَنْ يُّقْضٰٓى اِلَيْكَ
وَحْيُهٗ ۫ وَقُلْ رَّبِّ زِدْنِىْ عِلْمًا (114) وَلَقَدْ عَهِدْنَآ اِلٰٓى

112. విశ్వాసస్థితిలో సత్కార్యాలు చేసిన వారికి ఎటువంటి అన్యాయమూ జరుగదు. తమ హక్కులను కోల్పోవటమూ ఉండదు. 113. ఓ ప్రవక్తా! ఈ విధంగా మేము దీనిని అరబీ ఖుర్‌ఆన్ గా అవతరింపజేసాము. ఇందులో అనేక హెచ్చరికలు పేర్కొన్నాము. వారు మొండి వైఖరి వదులుతారని, లేదా వారిలో సన్మార్గ సూచనలు జనిస్తాయని. 114. అందరికంటే గొప్పవాడైన అల్లాహ్‌యే నిజమైన చక్రవర్తి. దాన్ని నీ వద్దకు చేర్చబడడానికి మునీవు పఠించటానికి తొందరపడకు. అయితే ఇలా ప్రార్థించు, ''ఓ ప్రభూ! నాకు జ్ఞానంలో వృద్ధిని ప్రసాదించు. 115. ఇంతకు ముందు మేము ఆదమ్‌కు ఒక ఆదేశం జారీ చేసాము. కాని అతను దాన్ని మరచిపోయాడు. మేము అతనిలో స్థిరత్వాన్ని చూడలేదు. 116. అప్పుడు మేము దైవదూతలతో ఆదమ్‌కు సాష్టాంగ ప్రణామం చేయండి. అని ఆదేశించాము. తిరస్కరించిన ఒక్క ఇబ్లీసు తప్ప వారందరూ సాష్టాంగ ప్రణామం చేసారు. 117. అప్పుడు మేము ఇలా అన్నాము, ''ఓ ఆదమ్! ఇతడు నీకూ, మీ భార్యకూ శత్రువు వాడు మిమ్మల్ని స్వర్గం నుండి బయటికి ఎంత మాత్రం తీసుకుపోకూడదు. అలా జరిగితే మీరు ఆపదలకు గురవుతారు. 118. ఇందులో నీవు ఆకలినీ చూడవు, నగ్నత్వాన్నీ ఎరుగవు. 119. ఇంకానీవు దాహం, ఎండలవ్యథకు గురికావు. 120. అయితే, షైతాన్ అతన్ని ఉసికొలిపాడు, ఇలా అన్నాడు, ''ఓ ఆదమ్! శాశ్వత జీవితాన్ని, అంతంకాని రాజ్యాన్నీ ప్రసాదించే చెట్టును నీకు చూపనా?'' 121. వెంటనే వారిద్దరూ ఆవృక్షఫలాన్ని తినేసారు. ఫలితంగా వారిమర్మాంగాలు ఒకొరివి ఇంకోకరి ముందు ప్రత్యక్షమయ్యాయి. వారిద్దరూ తమను స్వర్గపు ఆకులతో కప్పుకోసాగారు. ఆదమ్ తనప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించాడు. సన్మార్గం తప్పాడు. 122. ఆ తరువాత అతని ప్రభువు అతన్ని ఎన్ను కొని, అతని పశ్చాత్తాపాన్ని అంగీకరించి, అతనికి రుజుమార్గం ప్రసాదించాడు. 123. ఇలా సెలవిచ్చాడు, మీరిద్దరూ ఇక్కడి నుండి దిగిపోండి. మీరు పరస్పరం శత్రువులు. ఇక నావద్ద నుండి ఏదైనా ఆజ్ఞ మీ వద్దకు వస్తే, ఎవరు నా ఆజ్ఞను పాటిస్తాడో, అతడు మార్గము తప్పడు. దురదృష్టానికీ గురి కాడు. 124. నా జ్ఞాపికకు విముఖత చూపిన వానికి ప్రాపంచిక జీవితం దుర్భరమవుతుంది. తీర్పుదినంనాడు అతన్నిమేము

ادَمَ مِنْ قَبْلُ فَنَسِيَ وَلَمْ نَجِدْ لَهٗ عَزْمًا ﴿١١٥﴾ وَ
اِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ
اِبْلِيْسَ ؕ اَبٰى ﴿١١٦﴾ فَقُلْنَا يٰٓاٰدَمُ اِنَّ هٰذَا عَدُوٌّ لَّكَ
وَلِزَوْجِكَ فَلَا يُخْرِجَنَّكُمَا مِنَ الْجَنَّةِ فَتَشْقٰى ﴿١١٧﴾
اِنَّ لَكَ اَلَّا تَجُوْعَ فِيْهَا وَلَا تَعْرٰى ﴿١١٨﴾ وَاَنَّكَ
لَا تَظْمَؤُا فِيْهَا وَلَا تَضْحٰى ﴿١١٩﴾ فَوَسْوَسَ اِلَيْهِ
الشَّيْطٰنُ قَالَ يٰٓاٰدَمُ هَلْ اَدُلُّكَ عَلٰى شَجَرَةِ
الْخُلْدِ وَمُلْكٍ لَّا يَبْلٰى ﴿١٢٠﴾ فَاَكَلَا مِنْهَا فَبَدَتْ
لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ
وَّرَقِ الْجَنَّةِ ۫ وَعَصٰٓى اٰدَمُ رَبَّهٗ فَغَوٰى ﴿١٢١﴾ ثُمَّ
اجْتَبٰهُ رَبُّهٗ فَتَابَ عَلَيْهِ وَهَدٰى ﴿١٢٢﴾ قَالَ اهْبِطَا
مِنْهَا جَمِيْعًا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ فَاِمَّا يَاْتِيَنَّكُمْ
مِّنِّيْ هُدًى ۙ فَمَنِ اتَّبَعَ هُدَايَ فَلَا يَضِلُّ وَلَا يَشْقٰى ﴿١٢٣﴾
وَمَنْ اَعْرَضَ عَنْ ذِكْرِيْ فَاِنَّ لَهٗ مَعِيْشَةً
ضَنْكًا وَّنَحْشُرُهٗ يَوْمَ الْقِيٰمَةِ اَعْمٰى ﴿١٢٤﴾ قَالَ رَبِّ لِمَ
حَشَرْتَنِيْٓ اَعْمٰى وَقَدْ كُنْتُ بَصِيْرًا ﴿١٢٥﴾ قَالَ كَذٰلِكَ
اَتَتْكَ اٰيٰتُنَا فَنَسِيْتَهَا ۚ وَكَذٰلِكَ الْيَوْمَ تُنْسٰى ﴿١٢٦﴾
وَكَذٰلِكَ نَجْزِيْ مَنْ اَسْرَفَ وَلَمْ يُؤْمِنْ بِاٰيٰتِ رَبِّهٖ ؕ
وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَدُّ وَاَبْقٰى ﴿١٢٧﴾ اَفَلَمْ يَهْدِ لَهُمْ
كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ الْقُرُوْنِ يَمْشُوْنَ فِيْ
مَسٰكِنِهِمْ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِي النُّهٰى ﴿١٢٨﴾
وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَكَانَ لِزَامًا وَّ
اَجَلٌ مُّسَمًّى ﴿١٢٩﴾ فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَسَبِّحْ
بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا ۚ
وَمِنْ اٰنَآئِ الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ لَعَلَّكَ
تَرْضٰى ﴿١٣٠﴾ وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖٓ

اَزْوَاجًا مِّنْهُمْ زَهْرَةَ الْحَيٰوةِ الدُّنْيَا ۙ۬ لِنَفْتِنَهُمْ
فِيْهِ ؕ وَرِزْقُ رَبِّكَ خَيْرٌ وَّ اَبْقٰى ﴿۱۳۱﴾ وَاْمُرْ اَهْلَكَ
بِالصَّلٰوةِ وَاصْطَبِرْ عَلَيْهَا ؕ لَا نَسْـَٔلُكَ رِزْقًا ؕ نَحْنُ
نَرْزُقُكَ ؕ وَالْعَاقِبَةُ لِلتَّقْوٰى ﴿۱۳۲﴾ وَ قَالُوْا لَوْ لَا
يَاْتِيْنَا بِاٰيَةٍ مِّنْ رَّبِّهٖ ؕ اَوَلَمْ تَاْتِهِمْ بَيِّنَةُ مَا فِى
الصُّحُفِ الْاُوْلٰى ﴿۱۳۳﴾ وَلَوْ اَنَّاۤ اَهْلَكْنٰهُمْ بِعَذَابٍ مِّنْ
قَبْلِهٖ لَقَالُوْا رَبَّنَا لَوْ لَاۤ اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا
فَنَتَّبِعَ اٰيٰتِكَ مِنْ قَبْلِ اَنْ نَّذِلَّ وَ نَخْزٰى ﴿۱۳۴﴾
قُلْ كُلٌّ مُّتَرَبِّصٌ فَتَرَبَّصُوْا ۚ فَسَتَعْلَمُوْنَ مَنْ
اَصْحٰبُ الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدٰى ﴿۱۳۵﴾

అంధునిగా లేపుతాము. 125. అప్పుడు అతడు ''నా ప్రభూ! నన్నెందుకు అంధునిగా లేపావు ఇంతకు ముందు నేను దృష్టికలిగి ఉండే వాడ్ని''. అని అంటాడు. 126. అల్లాహ్ ఇలా సెలవిస్తాడు, ''అదేవిధంగా మా ఆదేశాలు నీవద్దకు వచ్చాయి, నీవు వాటిని విస్మరించావు. ఆ విధంగానే నీవు కూడా విస్మరించబడుతున్నావు. 127. ఈ విధంగానే మేము హద్దులు దాటే వాడికి, తన ప్రభువు వాక్యాలను విశ్వసించనివాడికి ప్రతిఫలం ఇస్తాము. అయితే పరలోక శిక్ష దీని కంటే కఠినమయినదీను, దీర్ఘకాలం ఉండే దీనూ. 128. వీరి కంటే ముందు మేము ఎన్నో జాతులను నాశనం చేసి వేసాము. వారిని నివాసస్థలాలలో ఇప్పుడు వీరు సంచరిస్తున్నారు. అయినా వీరికి గుణపాఠం నేర్ప లేదా? నిస్సందేహంగా వివేక వంతులకు ఇందులో ఎన్నోసూచనలు ఉన్నాయి. 129. నీ ప్రభువు తరఫు నుండి ఒక విషయం నిర్ణయమై ఉండక పోతే, ఒక సమయం నిశ్చయమై ఉండక పోతే, వీరి తీర్పు జరిగి ఉండేది. 130. కనుక ఓ ప్రవక్తా! వీరి మాటల పట్ల సహనం వహించు, నీ ప్రభువు గొప్ప తనంతో పాటు, ఆయన పవిత్రతను కొనియాడు సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికి ముందు, రాత్రి వేళల్లో, పగటి వైపులలో కూడా ఆయన్ని స్తుతించు వీటి వల్ల నీకు సంతోష ప్రాప్తి కలుగుతుంది. 131. వీరిలోని అనేక మందికి మేము ఇచ్చిన ప్రాపంచిక సుఖ భోగాలవైపు కన్నెత్తి కూడా చూడకు. వాటి ద్వారా మేము వారిని పరీక్షించేందుకు నీ ప్రభువు ప్రసాదించే ఉపాధియే ఉత్తమమైనది. కలకాలం ఉండేదీను. 132. నీ కుటుంబ సభ్యులను నమాజు గురించి ఆదేశించు. నీవు కూడా దాన్ని పాటించు మేము నిన్ను ఉపాధిని కోరడం లేదు. మేము నీకు ఉపాధిని ప్రసాదిస్తున్నాము. చివరికి మేలు జరిగేది భయభీతులకే. 133. ''ఈ వ్యక్తి తన ప్రభువు వద్ద నుండి ఏ సూచన అయినా ఎందుకు తీసుకురాడు?'' అని అడుగుతున్నారు. సమస్త బోధనలుగల స్పష్టమైన నిదర్శనాలు పూర్వ గ్రంథాలలో వారి వద్దకు రాలేదా? 134. ఒక వేళ మేము దానికి ముందే వారిని శిక్షద్వారా నాశనం చేసి ఉంటే, వారే స్వయంగా ''ఓ ప్రభూ! నీవు మావద్దకు ప్రవక్తను ఎందుకు పంపలేదు? అ గౌరవానికి, అవమానానికీ గురి కాక ముందే మేము నీ వాక్యాలను అను సరించి ఉండే వాళ్ళము కదా! అని అనే వారు. 135. వారితో ఇలా అను, ''ప్రతి ఒక్కరూ అంతిమ ప్రతిఫలం కోసం నిరీక్షిస్తున్నారు. కనుక మీరు కూడా నీరీక్షించండి. మీరు త్వరలోనే ''రుజు మార్గగాములు ఎవరో, సన్మార్గం పొందిన వారెవరో ''తెలుసు కుంటారు.

---

<u>వాక్యాల సంబంధం</u> :- వెనుకటి వాక్యాల్లో మూసా గురించి, అతని జాతి గురించి, ఫిర్ ఔన్ గురించి వాడి మరణం గురించి, బనీ ఇస్రాయీల్ నమ్మక ద్రోహం గురించి గోవారాధన గురంచి ప్రస్తావించటం జరిగింది.

**<u>99-135 వాక్యాల వ్యాఖ్యానం :-</u>**

తీర్పుదినం నాడు ఈ కొండలు, గుట్టలు ఉంటా యా లేదా అని ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వాటిని పిండి పిండి చేసి వేసాడని, గాలిలో ఎగురవేస్తాడని మరియు భుమిచదునుగా తయారవుతుందని అందులో ఎలాంటి ఎత్తు పల్లాలు ఉండవని పలకండని ఆదేశించబడింది. ప్రజలు ఆ భయంకర పరిస్థితిని చూచి ఎవరు పిలిస్తే వారి వెంట పడతారు. వారిని అనుసరిస్తారు. వారు ఇహలోకంలో విశ్వసించి సత్కార్యాలు చేస్తే ఎంత బాగుండు

ఈనాడు వారికి లాభం చేకూరేది కాని ఈనాడు విధేయతవల్ల ఏంలాభం? అల్లాహ్ ఆదేశం, ''వారు మాముందుకు వచ్చిననాడు శ్రద్ధాభక్తులతో వింటూ చూస్తూ ఉంటారు. కాని ఈనాడు వారు భ్రష్టత్వంలో పడి ఉన్నారు. (మర్యమ్ - 19) తీర్పు దినం నాడు అల్లాహ్ ఆదేశిం చిన మరియు అల్లాహ్ ఇష్టపడిన వాడి సిఫారసు మాత్రమే లాభం చేకూరుస్తుంది. అల్లాహ్ ఆదేశం ''అతని అనుమతి లేకుండా సిఫారసు చేయగల వాడెవ్వడు?

(అల్ బఖరహ్ - 255)

ప్రవక్త (స) ఇలా అన్నారు ''నేను అల్లాహ్ సింహాసనం ముందుకు వచ్చి సజ్దాలో నిమగ్నమయిపోతాను. అప్పుడు అల్లాహ్ (త) నాపై ఎనలేని అనుగ్రహాలను కురిపిస్తాడు అల్లాహ్ కోరినంత వరకు నన్ను సజ్దాలోనే ఉండనిస్తాడు. ఆతరువాత నన్ను ఇలా ఆదేశిస్తాడు. ''ముహమ్మద్ నీ తల ఎత్తు నీ విన్నపాన్ని వినటం జరుగుతుంది.

నేను వారిని స్వర్గంలో ప్రవేశింపజేసి వళ్ళీ వస్తాను ప్రవక్త (స) నాలుగు సార్లు రావటం గురించి పేర్కొన్నారు. ప్రవక్తలందరి పై అల్లాహ్ శాంతి కురియుగాక. ఒక హదీసులో ఇలా ఉంది ''మనసులో రవ్వంత విశ్వాసం ఉన్న వారినీ నరకం నుండి తీసివేయండి అని అల్లాహ్ ఆదేశిస్తాడు. అప్పుడు అప్పుడు నరకం నుండి చాలా మంది తీయబడతారు. అతరువాత మళ్ళీ ''ఏ మాత్రం విశ్వాసం ఉన్నా తీసివేయండని ఆదేశిస్తాడు.

(తఫ్ సీర్ ఇబ్నెకసీర్)

ఇహలోకంలో విగ్రహారాధనకు పాల్పడుతూ మరణించిన వాడు తీర్పు దినంనాడు చాలా నష్టపోతాడు. విశ్వసించి సత్కార్యాలు చేసి మరణించిన వాడి పాపాలూ అధికం చేయ బడవు. పుణ్యాలూ తగ్గించ బడవు. తీర్పుదినం రావటం పాప్ప పుణ్యాల విచారణ జరగటం తప్పనిసరి. అందువల్లే అల్లాహ్ (త) ఖుర్ఆన్‌ని సరళమైన అరబీ భాషలో అవతరింపజేసాడు. దీని ద్వారా ప్రజలు శుభ వార్తలు పొందాలని, హెచ్చరికలను దృష్టిలో ఉంచుకో వాలని, ఇందులో అనేక హెచ్చరికలు ఉన్నాయి. ప్రజలు వాటిని దృష్టిలో పెట్టుకొని అవిశ్వాసానికి, పాపాలకు దూరంగా ఉంటారు.

ఇందులో అనేక జాతుల వినాశనసం ఘటనలు ఉన్నాయి. వాటిని విని గుణపాఠం నేర్చుకోవాలని. జిబ్రయీల్ (అ) ప్రవక్త (స) ను ఖుర్ఆన్ నేర్పిస్తుపుడు ప్రవక్తా (స) అధికశ్రద్ధవల్ల ఒక్కొక్క పదం, ఒక్కొక్క అక్షరం జిబ్రయీల్ తోపాటు కలసి చదివేవారు. అల్లాహ్ (త) అలా చేయవద్దని, వేచి ఉండమని వారించాడు ''ముందు శ్రద్ధగా విని అర్థంచేసుకొని ఆ తరువాత వాటిని కరస్థం చేయండి. అని ఆదేశించాడు. అల్లాహ్ ఆదేశం ''ఓ ప్రవక్తా ! ఈవహీని త్వర త్వరగా జ్ఞాపకం చేసుకోవటానికి నీ నాలుకను ఆడించకు దీనిని జ్ఞాపకం చేయించటం, చదివించటం మా బాధ్యత.'' (అల్ ఖియామహ్ - 16,17). ఈ వాక్యాల చివర ''తన ప్రభువును అధిక జ్ఞానం కొరకు, ప్రార్థిస్తూ ఉండ మని అల్లాహ్ (త) తన ప్రవక్తకు హితోపదేశం చేసాడు.

ఫత్‌హుల్ బారీ రచయిత ఇలా పేర్కొన్నారు. ''అల్లాహ్ (త) తన ప్రవక్తను జ్ఞానం తప్ప మరే విషయాన్నీ అధికంగా కోరే అనుమతి ఇవ్వలేదు. అల్లాహ్ (త) ఆదమ్, హవ్వాలను స్వర్గంలో ప్రవేశింపజేసినపుడు ఒకే ఒక్క ప్రత్యేక వృక్షం నుండి

తనము అని షైతాన్ ప్రేరణలకు గురి కామని వాగ్దానం తీసుకున్నాడు. కాని వారు తమ వాగ్దానాన్ని నెరవేర్చు కోలేకపోయారు. షైతాన్ మాటలు విని నిషిద్ధ వృక్ష ఫలాలను తిన్నారు. ఆదమ్ తర్వాత వారి సంతాన పరిస్థితి

కూడా ఇలాగే ఉండేది. వారు కూడా తమ తల్లి దండ్రుల వలే వాగ్దాన భంగానికి పాల్పడ్డారు. తమ బద్ధ శత్రువైన షైతాన్‌ను అనుసరించారు. వీరు మిమ్మల్ని విశ్వసించక పోతే నిరాశ చెందవలసిన, విచారపడవలసిన పని లేదు ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టు బడి ఉంటానని వాగ్దానం చేసిన ఆదమ్ (అ) షైతాన్‌ని అనుసరించి వాగ్దాన పట్టుదల కోల్పోయారు.

ప్రజలకు ఈ సంఘటన తెలియజేయమని అల్లాహ్ ప్రవక్త (స) ను ఆదేశించాడు. ''మేము దైవదూతలను గౌరవార్థం ఆదమ్‌కు సజ్దా చేయమని ఆదేశించాము. దైవదూతలందరూ ఆదేశాన్ని పాలించారు. కాని ఇబ్లీసు సజ్దా చేయనని నిరాకరించాడు అప్పుడు మేము ఆదమ్‌కు ఈ షైతాన్ మీబద్ధశత్రువు అని తెలియపరిచాము. మీరుద్దరూ వీడి మాటల్లోకి రాకూడదు. వస్తే మీరు స్వర్గం నుండి బయటికి పోవలసి వస్తుంది. భూలోకానికి పోయి ఆహార నిమిత్తం కష్టపడవలసి వస్తుంది.

అల్లాహ్ (త) ఇలా కూడా అన్నాడు, '' ఓ ఆదమ్! మేము నీకు చాలా గొప్ప అనుగ్రహాన్ని ప్రసాదించాము. దాన్ని సంరక్షించాలి దీన్ని పోగొట్టుకునే పనిని చేయరాదు. అదే స్వర్గం. అందులో మీకు ఆకలి దప్పికలు వేయవు దుస్తుల అవసరం ఉండదు. ఎటువంటి కష్టము కలుగదు. కాని పొంచి ఉన్న షైతాన్ ఆదమ్ (అ) మనసులో దుష్టబావాలు రేకెత్తించాడు. మీకొక విచిత్రమైన చెట్టు చూపిస్తాను. దా ని ఫలాలను తింటే మీరెప్పుడూ స్వర్గం నుండి బయటికి పోరు కలకాలం ఇక్కడే ఉంటారు. అని అన్నాడు ఇద్దరూ వాడి కుట్రకు గురయ్యారు. ఆనిషిద్ధ వృక్షఫలాలను ఆరగించారు. ఫలితంగా ఇద్దరూ నగ్నంగా తయారయ్యారు. చెట్టు ఆకుల ద్వారా తమ మర్మాంగాలను కప్పుకోసాగారు. ఎందుకంటే అల్లాహ్ మానవులను నగ్న త్వాన్ని భరించని వారుగా సృష్టించాడు.

ఆదమ్ (అ) తన ప్రభువుకు విధేయత చూపాడు షైతాన్ మాటలు విని నిషిద్ధ ఫలాలు ఆరగించాడు. మార్గ భ్రష్టత్వానికి గురయ్యాడు. దైవ దౌత్య ప్రారంభానికి ముందు ఆదమ్ ఈ పాపానికి పాల్పడ్డాడు. వెంట నే తన ప్రభువును క్షమాపణ కోరాడు అల్లాహ్ అతన్ని క్షమించివేసాడు. తన దైవ దౌత్యానికి అతన్ని ఎన్నుకున్నాడు, ''మీరిద్దరూ స్వర్గం నుండి బయటకు పోండి అని అల్లాహ్ (త) ఆదమ్ హవ్వాలను ఆదేశిస్తూ భూమిపైకి వెళ్ళండని, అక్కడ ఇబ్లీసు మానవుల శత్రువవుతాడని మానవులు పరస్పరం శత్రువులౌతారని, మీవద్దకు నాప్రవక్తలు వచ్చి నాసందేశం విని పిస్తే, నేను పంపిన ధర్మాన్ని అనుసరించిన వాడికి ఉభయలో కాల్లోనూ విచారముగానీ దుఃఖముగాని ఉండదు. దైవ ధర్మాన్ని తిరస్కరించిన వాడు, దాని ఆచరణను త్యజించిన వాడి దుష్కార్యాలకు ప్రతిఫలంగా అన్నివైపులనుండి వారిని హింసిస్తాము. వాడివద్ద ఆహారసామగ్రి ఉన్నప్పటికీ వాడి జీవితం దుర్భరం అవుతుంది. మరణానంతరం వాడి సమాధికూడా వాడిపట్ల ఇరుకుగా తయారౌతుంది. పైగా తీర్పు దినంనాడు వాడిని అంధునిగా లేపటంజరుగుతుంది.

ఆశ్చర్యంగా వాడు అల్లాహ్‌ను ఓ అల్లాహ్! నన్ను అంధునిగా ఎందుకు లేపావు. నాకు ఇహలోకంలో కళ్ళు ఉండేవి అని విన్నవించుకుంటాడు. అప్పుడు అల్లాహ్ వాడితో ఇహలోకంలో కళ్ళు ఉన్నప్పటికీ అంధునిగా ప్రవర్తించావు చెవులు ఉండి కూడా చెవిటి వాడిగా ప్రవర్తించావు నోరు ఉండి కూడా మూగవాడిగా ప్రవర్తించావు. మా వాక్యాలను తిరస్కరించావు అందువల్ల ఈనాడు నరకమే నీ నివాసం.

ఈ అవిశ్వాసులు మిమ్మల్ని మాంత్రికుడని, కవి అని, జ్యోతిష్యుడు అని, అసత్య వాది అని ఆరోపిస్తున్నారు. వీరి మాటలను పట్టించుకోకండి. వీరి శిక్షా సమయం నిర్ణయించబడి ఉంది. అప్పుడు వారికి

ఎవరూ రక్షించ లేరు. మీరు నిశ్చింతగా దైవధ్యానంలో ఉండి, సూర్యోదయం, సూర్యాస్తమయానికి ముందు తమ ప్రభువును పొగడండి. సుతించండి అంటే ఫజ్ర్, అస్ర్‌లను పట్టుదలతో ఆచరించండి అంటే మగ్‌రిబ్, ఇషాలను కూడా ఆచరించండి. అని అల్లాహ్ (త) ప్రవక్త (స) ను ఓదార్చాడు.

నీ కుటుంబం వారిని నమాజ్ పట్ల హెచ్చరించమని అల్లాహ్ (త) తన ప్రవక్తను ఆదేశించాడు. అంటే ఇక్కడ ముస్లిం సమాజమంతా వస్తుంది ప్రతి ఒక్క ముస్లిం తన కుటుంబం వారిని నమాజు పట్ల ఆదేశించాలి 'ఈ ఆదేశంలో అందరి కంటే ముందు మీరున్నారు. అంటే మీరు నమాజు స్థాపించండి ప్రాపంచిక వ్యవహారాల్లో పడి నమాజును మరువకండి.

ఇంకా ఇలా ఆదేశించాడు. మేము మిమ్మల్ని భార్యా బిడ్డల ఆహారసంపాదనలో పడి నమాజును మరచి పొమ్మని అనటంలేదు. మీకూ మీకుటుంబానికీ ఆహారం మేమిస్తాము. మంచి పర్యవసానం భయభీతులు కలవారికే. ''దైవభీతి ఒక్కటే సత్కార్యాలన్నిటికీ మూలం అని అల్లామాషౌకానీ పేర్కొన్నారు. ముహమ్మద్ (స) ఒక వేళ దైవప్రవక్త అయితే వెనుకటి ప్రవక్తల్లా అతను సత్యవంతుడని నిదర్శనం ఏదైనా ఎందుకు తీసుకురాడు. లేదా మేము కోరిన నిదర్శనాల్లోని ఏదైనా ఎందుకు తీసుకురాడు? అని, మక్కా అవిశ్వాసులుహేళనచేసేవారు.

మక్కా అవిశ్వాసులు వెనుకటి గ్రంధాలను విశ్వసిస్తారు వాటిలో ప్రవక్త (స) గురించి పేర్కొన్న శుభవార్తలు, సూచనలు ఉన్నాయి. మరైతే విశ్వసించరు ఎందుకు? ఇంకో విధంగా చూస్తే తమ ప్రవక్తలను నిదర్శనాలను చూపమని పట్టు పట్టిన జాతులుని దర్శనాలు చూపెట్టిన తర్వాత కూడా విశ్వసించని కారణంగా నాశనమయ్యారు. వీరూ విశ్వసించక పోతే మాశిక్ష నుండి వీరిని ఎవరు రక్షించగలరు? అల్లాహ్ (త) ప్రవక్త (స) ను, ఖుర్ఆన్‌ను అవతరించపజేసి ఏ అవిశ్వాసికీ సాకులు వెదికే అవకాశం లేకుండా చేసాడు.

